
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-5-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 110, పేజీలు : 12 వెల : 8.00

సజావుగా సాగిన ఎపి లాసెట్ పరీక్ష 3లో

ఒబామా సహా 500 మంది అమెరికన్లపై రష్యా నిషేధం 5లో


శనివారం హిరోషిమాలో క్వాడ్ దేశాధినేతలతో ప్రధాని మోదీ

# చైనా దూకుడు తగ్గాలి

## డ్రాగన్ సైనికీకరణను వ్యతిరేకించిన జి-7 దేశాలు

## ఉక్రెయిన్ యుద్ధాన్ని వెంటనే ఆపాలి

## జి-7 శిఖరాగ్ర సమావేశాల్లో తొలిరోజు తీర్మానం

**హిరోషిమా, మే 20:** చైనాతో స్థిరమైన, పటిష్టమైన సంబంధాలు కోరుకుంటున్నామని, అయితే దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు జి7 దేశాల కూటమి హెచ్చరిం చింది. చైనా, ఆర్థిక, మిలిటరీ కార్యకలాపాలపై జి7 దేశాల సదస్సు తొలిరోజు ఆందోళన వ్యక్తంచేసింది. అలాగే ఆసియా పసిఫిక్ ప్రాంతంలో సైనిక కార్యకలాపాలపై తీవ్ర హెచ్చరికలు కూడాచేసాయి. జి7 కూటమి చైనాతో నిర్మాణాత్మక, సుస్థిర సంబంధాలను కోరుతోందని బీజింగ్ ఆదిశగా కృషిచేయాలని కూడాసూచించింది. తదుపరి ఉద్రిక్తతలకు తావులేకుండా చర్యలుచేపట్టాలని, ప్రపంచంలోని రెండో అతిపెద్ద వ్యవస్థ ఉన్న చైనా ఇపుడు దూకుడు, చొరబాటు తత్వాన్ని నియంత్రించుకోవాలనిసూచించింది. చైనాకు హాని తలపెట్టాలన్నది మా దేశాల కూటమి భావనకాదని, చైనా ఆర్థికప్రగతి, అభివృద్ధిని కట్టడి చేయాలన్న లక్ష్యంకూడాకాదని ఈదేశాలు వెల్లడించాయి. అలాగే తిరుగుబాటు, లేదా సైనిక ప్రతిఘటనలు కూడా కాదన్నారు. కీలకమైన సరఫరాచెయిన్‌లు అంటే తైవాన్ జలసంధి అంతర్జాతీయ జలరవాణాలపై చైనా పర్యవేక్షణ, ఆధిపత్యం నియంత్రించేందుకే ఈ ప్రకటన జారీచేసినట్లు తెలుస్తోంది. జి7 కూటమి దేశాలకు సరఫరాచెయిన్‌లలో అత్యధికంగా ఇతరులపై ఆధారపడటం తగ్గించుకోవాలని కూడా నిర్ణయించినట్లు ప్రకటించారు. దక్షిణ చైనా సముద్రజలాలపై చైనా అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా విమర్శించాయి. తైవాన్ జలసంధి స్వేచ్ఛా వాణిజ్యం ఎంతో అవసరమని, చైనా చర్యలు అంతర్జాతీయ భద్రతకు సైతం ముప్పు తెస్తాయన్నారు. తైవాన్‌పై సైనిక కవాతులు విరమించాలని,అలాగే తన మిత్రదేశంగా భావిస్తున్న రష్యాపై చైనా ఒత్తిడిని పెంచి ఉక్రెయిన్‌పై సైనిక దాడులను,దండయాత్రను విరమింపచేయాలని ఏకగ్రీవంగా తీర్మానించాయి.

## కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌పై మళ్లీ 'సుప్రీం'కు ఆప్ 5లో

# కర్ణాటకలో కొలువుదీరిన కాంగ్రెస్ సర్కార్ 5లో

## సిఎంగా సిద్దరామయ్య, డిప్యూటిగా శివకుమార్ ప్రమాణం


శనివారం బెంగళూరులో ఖర్గే, రాహుల్, ప్రియాంక, ఇతర జాతీయ నేతలతో కొత్త సిఎం సిద్దరామయ్య, డిప్యూటి శివకుమార్

# కీలక రహదార్లకు మహర్దశ

## రాష్ట్రంలో రూ. 15,592 కోట్ల రహదారి ప్రాజెక్టులు

## విజయవాడలో కృష్ణానదిపై మరో వంతెన

## రాజమండ్రి - రంపచోడవరం - కొయ్యూరు- అరకు - విజయనగరం రహదారుల అనుసంధానం: సిఎం జగన్



**విజయవాడ.మే20,పభాతవార్తప్రతినిధి:**,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో రవాణా వ్యవస్థను పటిష్ట పరిచే దిశలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ది పనులను ముమ్మరం చేసింది. ఆయా రహదారుల నిర్మాణ పనులను అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకుంటుంది. పలు కీలక రోడ్లును జాతీయరహదారులతో అనుసంధానం చేస్తున్నారు.

ఈ క్రమంలో విజయవాడలో ఎన్‌హెచ్-5. ఎన్‌హెచ్-16 కలుపుతూ కృష్ణానదిపై వంతెన నిర్మాణ పనులు ముందుకు తీసుకుని వెళ్తున్నారు. నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్ట గోదావరిపై వంతెన నిర్మాణం చేపడుతున్నారు. రహదారులన్నింటిని మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తుంది, ఇందుకు అనుగుణంగా ఎప్పటికప్పుడు పనులు వేగవంతంగా అమలు చేసే దిశలో ఏపీ ప్రభుత్వం చర్యలను చేపట్టింది. ఆయా రహదారులను నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేసేందుకు సన్నద్ధమవుతుంది. పోర్టులు, రైల్వే స్టేషన్లుకు అనుసంధానంగా రోడ్లను విస్తరిస్తుంది.పలు రహదారాలను ఎగుమతి, దిగుమతి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయడంతో పాటుగా జాతీయరహదారులకు లింక్ చేస్తోంది. ఇందుకు అనుగుణంగా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరిస్తోంది. అధికారులు రోడ్ల నిర్మాణానికి వీలుగా అన్ని పరిస్దితులను చక్కదిద్దుతున్నారు. సమాచార శాఖద్వారా లభించిన వివరాలను అనుసరించి. ప్రాతిపాదిక జాతీయ రహదారులకు సంబంధించి నిధుల సమీకరణ, కేంద్రం నుంచి అనుమతులు, కార్యచరణ విషయంలో అధికారులు చరుగ్గా వ్యవహరించాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు..ఇందుకు సంబంధించి కేంద్రం అధికారులతో సమన్వయంతో వ్యవహరించాలి. రాష్ట్రంలో కీలకమైన 25 రహదారుల అనుసంధానికి సంబంధించి మొత్తంగా ఎనిమిది ప్రతిపాదనలను రాష్ట్రం నుంచి పంపారు..వీటికి కేంద్రం అనుమతి లభిస్తే రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాలకు నడుమ కనెక్టివిటి పెరుగుతుంది.దీని వలన రవాణా వ్యవస్ద మెరుగుపడటంతో పాటుగా రాష్ట్రం ఆర్దికంగా బలిష్టమగుతుంది.విజయవాడలో శరవేగంగా పెరుగుతున్న ట్రాఫిక్ కోసం బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగవలసివుంది. విజయవాడలో 78కిలో మీటర్లుకు రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి వుంది. అందులో భాగంగానే ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెనను తొలిదశలో నిర్మించాల్సి వుంది. వెనుకబడిన రాయల సీమ జిల్లాలలోని ప్రాంతాలకు కనెక్టవిటీని ఏర్పాటు చేసి బెంగుళూరు- విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌ను భారతీయమాల తొలిదశలో చేపట్టాల్సి వుంది.కొడికొండ చెక్‌పోస్టు, పులివెందుల, ముద్ద నూరు మీదుగా రహదారి నిర్మాణం జరుగుతుంది..రహదారుల అభివృద్ది విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. కేంద్ర సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందన్నారు.కేంద్రానికి జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి స్దానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారంతో పాటుగా, భూసేకరణలో రాష్ట్ర ప్రభుత్వం ≫2

# పాలిసెట్‌లో బాలికల హవా

## 86.35%తో విద్యార్థినుల ఉత్తీర్ణత

## 120కి 120 మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులు

## శ్రీరామ శశాంక్ (కాకినాడ జిల్లా)కు తొలి ర్యాంక్

## 29న వెబ్ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం


ఫలితాలను విడుదల చేస్తున్న సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి పాలిటెక్నిక్ ఎంట్రెన్స్-2023 (పాలిసెట్ 2023) ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, రాష్ట్ర సాంకేతిక విద్య,శిక్షణా మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి విడుదల చేశారు.శనివారం విజయవాడ బందర్ రోడ్డులోని ఒక హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉదయం 10.45 గంటలకు నాగరాణి పాలిసెట్-2023 ఫలితాలను విడుదల చేశారు. అనంతరం నాగరాణి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాలిటెక్నిక్ ప్రవేశాల కోసం ఈ నెల 10వ తేదిన పరీక్షలు నిర్వహించామన్నారు.

మొత్తం 1,60,332 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకున్నారన్నారు.వారిలో 1,43,625 మంది అంటే 89.56శాతం హాజరయ్యారన్నారు. అందులో 1,24,021 మంది విద్యార్థులు అంటే 86.35 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని వివరించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో 49,388 మంది అమ్మాయిలు ఉత్తీర్ణత సాధించారన్నారు,.అంటే బాలికల ఉత్తీర్ణత 89.90శాతం ఉందన్నారు.బాలురు 74,633మంది అంటే 84.74శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.120 మార్కులకుగాను 30 మార్కులు (25శాతం) సాధించిన విద్యార్థులందరిని అర్హులుగా పరిగణించామన్నారు. కాకినాడ, తూర్పు,పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన 15 మంది విద్యార్థులకు 120కి 12ఏ మార్కులు సాధించారని వెల్లడించారు. ఎస్సీ,ఎస్టీ అభ్యర్థుల ఉత్తీర్ణతకు ఎలాంటి అర్హత మార్కులు లేకపోవడం వలన పరీక్షకు హాజరైన ప్రతి ఒక్క ఎస్సీ,ఎస్టీ అభ్యర్ది ఉత్తీర్ణత సాధించినట్లేనని స్పష్టం చేసారు. పాలిసెట్ పరీక్షల్లో ఒకే రకమైన మార్కులు పొందిన విద్యార్థులకు గణితం మార్కులను పరిగణనలోకి తీసుకుని ర్యాంకుల వరుస క్రమాలను నిర్ణయించామన్నారు.గణితంలోను ఒకే రకమైన మార్కులు వచ్చినప్పుడు భౌతిక శాస్త్రం మార్కులను, భౌతిక శాస్త్రంలో కుడా ఒకే రకమైన మార్కులు వస్తే పదో తరగతి మార్కులను,పదో తరగతిలో కుడా ఒకే రకమైన మార్కులు వచ్చినప్పుడు పుట్టిన తేది ఆధారంగా ప్రాధాన్యతను నిర్ణయించి ర్యాంకులు ప్రకటించామన్నారు.ఈ విధానంలో గణితంలో అధిక మార్కులు సాధించిన కాకినాడ జిల్లాకు చెందిన గోనెల్ల శ్రీరామ శశాంక్‌కు తొలి ర్యాంకు సాధించారన్నారు. విద్యార్థులు తమ ఫలితాల కోసం పాలిసెట్ ≫2



## హైకోర్టు తాత్కాలిక సిజెగా జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి(ఎసిజె)గా జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి నియమితులయ్యారు. హైకోర్టులోనే న్యాయ మూర్తిగా పనిచేస్తున్న శేషసాయిని ఎసిజెగా నియమించాలనే ప్రతిపాదనపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. దాంతో ఎవి శేషసాయిని హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తి (తాత్కాలికం)గా నియమిస్తూ కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఎపి హైకోర్టుకు ఇప్పటి వరకు ప్రధాన న్యాయ మూర్తిగా బాధ్యతలు నిర్వహించిన జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా పదో ≫2

# పారిశ్రామిక అవసరాలపై చర్చించేందుకు కమిటీ

## రెండు నెలలకు ఒకసారి సమావేశం

## 15 రోజుల్లో అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు పనులు ప్రారంభం

## సిఐఐ ప్రాంతీయ సదస్సులో రాష్ట్ర పరిశ్రమల మంత్రి అమర్నాథ్



శనివారం విశాఖలో సిఐఐ ప్రాంతీయ సదస్సులో మాట్లాడుతున్న పరిశ్రమల మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పారిశ్రామిక అవసరాలపై చర్చించేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటుచేసి రెండు నెలలకు ఒకసారి విశాఖపట్నం విజయవాడ, తిరుపతి ప్రాంతా లలో సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్నట్టు రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి సిఐఐ ఆధ్వర్యంలో స్థానిక మ్యారియట్ హోటల్ శనివారం నిర్వహించిన సమావేశంలో మంత్రి అమర్నాథ్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పరిశ్రమకు చెందిన ప్రతినిధులు వారి వారి సమస్యలను తెలియజేస్తూనే పారిశ్రామిక ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు సంబంధించిన వివిధ అంశాలను లేవనెత్తారు. షీలానగర్ నుంచి గాజువాక మీదుగా అనకాపల్లికి విస్తృతమైన రహదారిని నిర్మించాలని షీలానగర్ నుంచి లంకెలపాలెం ఫార్మాసిటీకి మరొక ప్రత్యేక రోడ్డు ఏర్పాటు చేయాలని వారు కోరారు. అలాగే అనకాపల్లి నుంచి అచ్యుతాపురం రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిని చేపట్టా ≫2


శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకల దృశ్యం

# ఎన్టీఆర్ ఒక శక్తి.. మహోన్నత వ్యక్తి

## శతజయంతి వేడుకలో కొనియాడిన వక్తలు

## ఆయనకు భారతరత్న ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్

**హైదరాబాద్ (మూసాపేట), మే20ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేసిన సేవల్ని గుర్తించి భారత రత్న ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం కూకట్‌పల్లి ఖైత్లాపూర్‌లోని గ్రౌండ్‌లో జరిగిన ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఒక శక్తి, మహోన్నత వ్యక్తి అని, ఆయన బడుగు, బలహీన వర్గాలకు చేసిన కృషి మరువలేనిదన్నారు. సినీరంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు విశేష సేవల్ని అందించి ఎన్టీఆర్ ప్రజల ఆధారాభిమానాలను చూరగొన్నారన్నారు. తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్ గొప్పతనాన్ని, కీర్తిని భావి తరాలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వంద ప్రదేశాల్లో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు జరుగుతున్నాయంటే ఆయన ఖ్యాతి ఎలాంటిదో ప్రతి ≫2

# పలువురు ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐఎఎస్ అధికారులు బదిలి చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి పేరిట జారీ చేసిన ఈ ఉత్తర్వులను అనుసరించి పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టరుగా ఆర్,గోవిందరావు నియమితులయ్యారు.అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టరుగా పర్మాన్ అహ్మద్‌ఖాన్‌ను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వెనుకబడిన తరగతుల ఆర్దిక కార్పోరేషన్ వీసీ.ఎండీగా క్రైస్ట్ కిశోర్‌ను నియమించారు. ఎపి భవనం అదనపు రెసిడెంట్ కమీషనర్‌గా హిమాన్షు కౌశిక్ నియమితులయ్యారు. కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్‌గా భర్వత్ తేజ నియమితులయ్యారు. ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డిపార్టుమెంట్ డైరెక్టర్ వి.ఆంజనేయులు నియమితులయ్యారు. స్వామిత్వ స్పెషల్ కమీషనర్ ఎ.సిరి నియమితులయ్యారు.ఆయుష్ కమిషనర్ ఎస్‌బిఆర్ కుమార్‌లకు బాధ్యతలు అప్పగించింది. ప్రభుత్వం జారీ చేసిన ఈ బదిలీ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెఎస్ జవహర్‌రెడ్డి స్పష్టం చేసారు. పరిపాలనా సౌలభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆయా శాఖలనుంచి జాయింట్ కలెక్టర్లును బదిలీ చేసినట్లు వివరించారు.రాష్ట్రంలో ఇటీవల వరుసగా పలువురు ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తూ వచ్చింది.ఈ క్రమంలో తాజాగా పై ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్రంలో మరి కొంత మంది ఐఎఎస్ అధికారులను బదిలీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.



శనివారం హిరోషిమా పట్టణంలో గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

## హిరోషిమా అంటే ఇప్పటికీ ప్రపంచానికి వణుకే

### మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ తర్వాత ప్రధాని మోడీ

**హిరోషిమా, మే 20:** హిరోషిమా అంటే ఇప్పటికీ ప్రపంచం వణికిపోతుందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ప్రస్తుతం జీ7 సదస్సులో భాగంగా జపాన్‌లో పర్యటిస్తున్న ఆయన శనివారం హిరోషిమా పట్టణంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళి అర్పించారు. హిరోషిమా చేరిన మోడీకి ఘనస్వాగతం లభించింది. పొరుగుదేశాలపై సంబంధాలపై మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

హిరోషిమానగరంలోని మొటొయాసు నది సమీపంలోని మహాత్ముడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అణుబాంబు దాడికారణంగా మృత్యువాతపడ్డ వేలమంది జ్ఞాపకార్థం నిర్మించిన శాంతివనానికి దగ్గర్లోనే ఏర్పాటుచేసారు. అనంతరం మోడీ మాట్లాడుతూ హిరోషిమా పేరు వింటే ఇప్పటికీ ప్రపంచం వణికిపోతుందని అన్నారు. ప్రస్తుత ప్రపంచం వాతావరణ మార్పులు, ఉగ్రవాదం వంటి సమస్యలను ఎదుర్కొంటోందని, వాటిపై విజయం సాధించేందుకు గాంధీ సిద్ధాంతాలను అనుసరించడమే సరైన మార్గమన్నారు. ఇక్కడ ఈ విగ్రహం ఏర్పాటు మహాత్ముడి సిద్ధాంతమైన అహింసను ముందుకు తీసుకెళుతుందన్నారు. నేను జపాన్ ప్రధానికి బహుమతిగా ఇచ్చిన బోధివృక్షాన్ని ఇక్కడ నాటారనితెలిసింది, అదితనకు ఎంతో అనుభూతి నిచ్చిందన్నారు. ఇక్కడకువచ్చిన ప్రజలు వీటన్నింటి ద్వారా శాంతి ఆవశ్యకతను అర్థంచేసు కుంటారని గాంధీకి నివాళులర్పించారు. ఈ విగ్రహాన్ని పద్మ భూషణ్‌గ్రహీత రామ్‌వాంజీసుతర్ రూపొందించారు. ఈ కార్యక్రమం తర్వాత హిరోషిమా ప్రవాస భారతీయులతో మోడీ సమావేశం అయ్యారు.

## కీలక రహదార్లకు మహర్దశ

>>పూర్తి సహకారాన్నిస్తుందని తెలిపారు.వీలైనంత త్వరగా ఆయా ప్రాజెక్టులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి జగన్ వివరించారు.రహదారుల అభివృద్ధి గత ప్రభుత్వ హయాంలో మందకొండిగా సాగింది.2013–14లో రోజుకు 12కిలో మీటర్లు మాత్రమే రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. ప్రతి రోజూ 30కిలోమీటర్ల రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రాజెక్టుల కోసం భిన్న మార్గాల్లో నిధులు సేకరించడంతో పాటూ, టీఓటీ(టోల్–నిర్వాహణ–బదిలీ) పద్ధతిలో ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు.టీఓటీ ప్రక్రియలో తొలుత 682కిలో మీటర్లకు సంబంధించి 30ఏళ్లకుగాను రూ.10కోట్లు ఆదాయం లభించడం జరిగిందన్నారు.వీటిల్లో మన ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో 442 కిలో మీటర్ల రహదారుల్లో 375కిలో మీటర్ల పొడవైన ఆరు రహదారులు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు.దేశవ్యాప్తంగా నిర్మాణం చేపట్టిన 7600ల కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను రూ.3.3లక్షల కోట్లతో చేపట్టారన్నారు. అందులో మన రా ష్ట్రంలో రోడ్లు ఉన్నాయన్నారు. రహదారుల కనెక్టివిటీ వల్ల ఆర్థికరంగం శరవేగంగా అభివృద్ధి చేందుతుందన్నారు. ఆయుడు ప్రధాన పోర్టులకు నేషనల్ హైవేలను అనుసంధానించే విధంగా 400కిలోమీటర్ల మేరకు 25 రహదారులను నిర్మించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదనలను రూపొందించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.

మైదుకూరు–బద్వేలు–నెల్లూరు, మదనపల్లె–పీలేరు–తిరుపతి, అనంతపురం–గుంటూరు, కర్నూలు–దోర్నాల, అనంతపురం–మైదుకూరు రహదారులకు రాష్ట్రం పంపిన ప్రతిపాదనలపై కేంద్రం సుముఖతను వ్యక్తం చేసింది. ఈ దారుల నిర్మాణానికి మంజూరు సిద్ధిందన్నారు. అనంతపురంలో రహదారి విస్తరణ, ఎన్‌హెచ్–42కు అనుసంధానం,పట్టణంలో ఆర్వోబీతో సహా నాలుగు వరుసల రహదారి కోసం ఇప్పటికే కేంద్రం రూ.90కోట్లు కేటాయించిందన్నారు.అయితే రూ.220కోట్లు మంజూరు చేయాలన్న రాష్ట్రప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు వివరించారు.గిరిజన ప్రాంతాల్లో నాలుగులైన్ల రహదారి కనెక్టివిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ఆమోదం లభించిన క్రమంలో పనుల ప్రారంభానికి అవసరమైన నిధులు,పరిపాలన అనుమతులు తదితరాంశాలపై అధికారులు పూర్తి స్థాయిలో శ్రద్ధపెట్టాల్సి ఉంది.

రాజమండ్రి – రంపచోడవరం– కొయ్యూరు,–అరకు–బౌదారా–విజయనగరం రహదారులు అనుసంధానం చేస్తూ నిర్మించేందుకు కేంద్రం అనుమతించింది. తూర్పుగోదావరి, విశాఖపట్టణం, విజయనగరం జిల్లాల్లోని గిరిజన ప్రాంతాలను కలిపే సుమారు 380కిలో రెండు లైనుల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది.

## ఎన్టీఆర్ ఒక శక్తి.. మహోన్నత వ్యక్తి

>>ఒక్కరికి తెలుసన్నారు. ఎన్టీఆర్ ఒక యుగపురుషుడు అని ఆయన నటించిన రాముడు, కృష్ణుడు వంటి పాత్రలు ప్రపంచంలో ఎవరూ చేయలేరని నిరూపించారన్నారు. గతంలో తెలుగు వారిని మదరాసీలు అని పిలిచే వారని, దేశంలో తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సినీనటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ తనకు ఒక గురువు కూడా అన్నారు. వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు, స్త్రీలకు ఆస్తిలో సమాన వాటాతోపాటు 2 రూపాయలకు కిలో బియ్యం వంటి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ కొడుకుగా పుట్టడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు. కమిటీ ఛైర్మన్ టీడీ జనార్దన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను తెలుగు రాష్ట్రాలతోపాటు విదేశాల్లో కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రసంగాలు, పాలన తీరుపై 546 పేజీలతో పుస్తకాన్ని రూపొందించామని, అందరికి అందుబాటులోకి తీసుకు వస్తామని తెలిపారు. సదరు పుస్తకాన్ని ఆన్‌లైన్, ప్రత్యే యాప్ ద్వారా చదువుకునే వెసులుబాటు కల్పిస్తామన్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, సి.పి.ఎం సీనియర్ నాయకుడు సీతారాం ఏచూరి, సిపిఐ నాయకుడు డి.రాజా, టీఎస్ టిడిపిఅధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌తోపాటు దగ్గుబాటి పురందేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అవినాష్ రెడ్డికి మళ్లీ సిబిఐ నోటీసులు

### రేపు విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి సిబిఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయానికి విచారణకు రావాలని అందులో ఆదేశించింది. ఈ నెల 15వ తేదీన విచారణకు రావాలని 14వ తేదీన సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డికి నోటీసులు జారీ చేయగా ఒక్కరోజు వ్యవధిలో విచారణకు రమ్మంటే ఎలా...? అని ప్రశ్నించిన అవినాష్ రెడ్డి దీనికి గైర్హాజర్ అవడం తెలిసిందే. దీంతో సిబిఐ అధికారులు 15వ తేదీన మరోసారి నోటీసులు ఇస్తూ 19వ తేదీన విచారణకు రావాలని ఆదేశించారు. కాగా 19వ తేదీన విచార ణకు వచ్చే సమయంలో పులివెందులలో వున్న తన తల్లి లక్ష్మమ్మ ఆకస్మికంగా అనారోగ్యానికి గురవడంతో ఆయన మరోసారి గైర్హాజర్ అయ్యారు. ఇదే విషయాన్ని అవి నాష్ రెడ్డి తరపు న్యాయవాదులు సిబిఐ అధికారులకు సమాచారం అందించారు. కాగా అనారోగ్యానికి గురైన తనతల్లి లక్ష్మమ్మను అవినాష్ రెడ్డి శుక్రవారం నాడు కరూ ్నలులోని విశ్వభారతి ఆసుపత్రిలో చేర్పించారు. ఆమెకు అక్కడ వైద్యం జరుగుతోంది. కాగా సిబిఐ అధికారులు శనివారం నాడు అవినాష్ రెడ్డికి మళ్లీ నోటీసులు ఇచ్చా రు. సోమవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ లోని సిబిఐ కార్యాలయానికి విచారణకు రావాలని అందులో ఆదేశించారు.


శనివారం హిరోషిమాలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని మోడీ

## యుద్ధం మానవత్వ సమస్య

### పరిష్కారానికి కృషిచేస్తాం

### జెలెన్‌స్కీతో ప్రధానిమోడీ

**హిరోషిమా, మే 20:** జపాన్‌లో జరుగుతున్న జీ7 సదస్సు క్రమంలో భారత ప్రధాని నరేంద్రమోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని కలిసారు. ఉక్రెయిన్‌పై రష్యా సైనికచర్య తర్వాత ఈ ఇద్దరు నేతలు ప్రత్యక్షంగా భేటీ కావడం ఇదే మొదటిసారి. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ రష్యా వివాదాన్ని మానవ త్వానికి సంబంధించిన సమస్యగా అభివర్ణించిన ప్రధాని ఇందుకుపరిష్కారం కనుగొనేందుకు భారత్ సాధ్యమైనంతమేర కృషిచేస్తుందని జెలెన్‌స్కీకి హామీ ఇచ్చారు. ఉక్రెయిన్‌యుద్ధం మొత్తం ప్రపంచానికే పెద్ద సమస్య అన్నిదేశాలను అనేకవిధాలుగా ప్రభావితంచేసిందని, కానీ దీన్నినేను రాజకీయ ఆర్థికసమస్యగా చూడటంలేదని, ఇది మానవత్వం మానవ విలువలకు సంబంధించిన సమస్యగా చూస్తున్నట్లు చెప్పారు. యుద్ధబాధలు మా అంద రికంటే మీకు బాగా తెలుసు. ఉక్రెయిన్‌నుంచి తిరిగొచ్చిన భారత విద్యార్థులు అక్కడిపరిస్థితు లను వివరించినపుడు మీ పౌరుల వేదనను బాగా అర్థం చేసుకోగలిగానని మోడీ చెప్పారు. ఈసమస్యను పరిష్కరించేందుకు భారత్‌తో పాటుగా వ్యక్తిగతం గాను సాధ్యమైనంతవరకూ కృషిచేస్తానని హామీ ఇస్తున్నానని మోడీ చెప్పారు. ఉక్రెయిన్ రష్యా వివాదంపై మోడీ జెలెన్‌స్కీలు ఇప్పటికే పలు మార్లు ఫోన్‌లోను, వర్చువల్‌గా మాట్లాడిన సంగతి తెలిసిందే. చర్చలు, దౌత్య మార్గాలద్వారా ఇరుదేశాలమధ్య నెలకొన్న ప్రతిష్టంభనను పరిష్కరించుకోవాల్సి న అవసరం ఉందని భారత్ పలుమార్లు స్పష్టంచేసింది. శాంతి ప్రయత్నాలకు సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఉద్ఘాటించింది. మరో వైపు జీ7 సదస్సులోభాగంగా ప్రధానిమోడీ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, జర్మనీ అధ్యక్షుడు ఒలాఫ్‌షోల్జ్,బ్రిటన్ ప్రధాని రిషిసునాక్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తదితరులను కలిసారు.

## జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి

>> న్నతిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సంబంధిత బాధ్యతలను ఆయన స్వీకరించారు.దీంతో ఆయన స్థానంలో శేషసాయిని ఎసిజెగా నియమిస్తూ రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఉమ్మడి ఎపిలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్‌గా, బార్ కౌన్సిల్ న్యాయవాదిగా పనిచేసారు.పోలవరం ప్రాజెక్టు విషయంలో ఒడిశా ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదిగా వ్యవహరించారు. కీలకవాదనలు చేసారు.ఉమ్మడి ఎపి హైకోర్టుకు అదనపు న్యాయమూర్తిగా 2013 ఏ ప్రిల్ 12న ప్రమాణం చేసారు. తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా 2014 సెప్టెంబర్ 8న నియమితులయ్యారు. తరువాత ఎపి హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు.అప్పటి నుంచి సీనియర్ న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు. హైకోర్టు పరిపాలనా సంబంధ వ్యవహారాలు, న్యాయసేవాధికార సంస్థలో కీలక భూమికను ఆయన నిర్వహిస్తున్నారు.ఆకుల శేషసాయి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం శివారు గునుపూడి గ్రామానికి చెందిన వారు.ఆయన 1962లో జన్మించారు.ప్రాథమిక విద్యను భీమవరం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో చదివారు.లూథరన్ హైస్కూల్లో ఉన్నత విద్యను పూర్తి చేసారు. కేజీఆర్ఎల్ కళాశాలలో ఇంటర్మీడియెట్, డిఎన్ఆర్ కళాశాల నుంచి డిగ్రీ పూర్తి చేసారు.ఏలూరు సీఆర్‌రెడ్డి లా కాలేజీ నుంచి బీఎల్ పూర్తి చేసారు.1987 జూలై3న న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు.ప్రఖ్యాత న్యాయవాదులు పి.రాజగోపాలరావు,పి.రాజారావుల కార్యాలయాల్లో ఆయన పనిచేసారు. సివిల్,క్రిమినల్, సర్వీసు, రాజ్యాంగ సంబంధ చట్టాలకు సంబంధించిన కేసుల్లో ప్రాక్టిస్ చేసి పేరు ప్రఖ్యాతలు గడించారు. సంస్కృతి,విద్యా, సంగీతం,తాత్వికత తదితర అంశాలపై శేషసాయికి ఆసక్తి ఉంది,తెలుగు సాహిత్యంపై ఆయనకు మంచిపట్టు ఉంది.

### వారం - వర్జ్యం

**21-5-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం

జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె కృత్తిక

విదియ రా.08-53; రోహిణి ఉ.08-20

వర్జ్యం మ.02-15 ల 03-56

రా.కా.సా.4-30 - 6-00 వ

యమగండం మ.12-00 ల 1-30 వ

దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## పాలిసెట్‌లో బాలికల హవా

>> వెబ్‌సైటన్‌ను సందర్శించి ర్యాంకు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు.ఈ నెల 25వ తేదిన వెబ్ కౌన్సిలింగ్ తేదిల వివరాలు తెలుపుతూ పత్రికల్లో నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. ఈ నెల29 నుండి పాలిటెక్నిక్ కాలేజీల్లో అడ్మిషన్లుకు సంబంధించిన కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థులు ముందుగా వెబ్ అప్లికేషన్‌ల్లో రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రభుతం అదనంగా ఏర్పాటు చేసిన నాలుగు హెల్ప్‌లైన్ సెంటర్లతో కలిపి మొత్తం 39 హెల్ప్‌లైన్ సెంటర్లులో సర్టిఫికేషన్ వెరిఫికేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు.1 జూలై 2023 నుండి తరగతులు ప్రారంభించే యోచనలో ఉన్నామన్నారు.2023-24 విద్యా సంవత్సరం నుంచి నూతనంగా ప్రారంభిస్తున్న నంద్యాల జిల్లా బేతంచెర్ల, వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరు, అనంతపురం జిల్లా గుంతకల్లులో ప్రభుత్వ పాలిటెక్నికల్‌లలో అదనంగా చేర్చిన 840 సీట్లతో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 87 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో 17,934 సీట్లు, ఒక ఎయిడెడ్ కాలేజీలో 125 సీట్లు, 177 ప్రైవేటు కాలేజీల్లో 59,058 సీట్లు మొత్తంగా తొలి ఏడాది పాలిటెక్నిక్ చదివే విద్యార్థులకు 77,177 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.ఆయా పాలిటెక్నికల్ కాలేజీల్లో 31 బ్రాంచుల్లో రెండేళ్లు, మూడేళ్లు, మూడున్నరేళ్లు వ్యవధితో కూడిన డిప్లమో కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నికల్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ఇటీవల 4000 మంది ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలల విద్యార్దులకు పలు ప్రధాన ఉపాధి సంస్థల్లో ప్లేస్‌మెంట్ లభించిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంకేతి విద్య,శిక్షణ బోర్డు కార్యదర్శి కెవి రమణబాబు, జాయింట్ డైరెక్టర్ వి.పద్మారావు, సంబంధిత శాఖాధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చర్చించేందుకు కమిటీ

>>లని కోరారు. అదేవిధంగా పారిశ్రామిక అవసరాలు కోసం భూమిని తీసుకున్న సమయంలో వేకెంట్ ల్యాండ్ టాక్స్ చెల్లించడం భారమవుతోందని పారిశ్రామికవేత్తలు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమయంలో మంత్రి అమర్నాద్ జోక్యం చేసుకొని దీనిపై క్షుణంగా చర్చించి పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ప్రతి ఇండస్ట్రీయల్ ఏరియాలో పిహెచ్‌సి ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలపై స్పందించిన మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్ర ప్రభుత్వం నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఇటీవల జరిగిన పారిశ్రామిక సదస్సులో ప్రముఖ పారిశ్రామికవేత్తలు హాజరై రాష్ట్ర పారిశ్రామిక విధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానం రాష్ట్రంలోని పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చనుందని ఇందుకు పారిశ్రామికవేత్తల సహకారం కూడా ఎంతైనా అవసరమని అన్నారు. పారిశ్రామిక ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేసి విశాఖలో విజయవాడ, తిరుపతి ప్రాంతాలలో రెండు నెలలకు ఒకసారి సమావేశమై పారిశ్రామిక వేత్తల అవసరాలు పారిశ్రామిక ప్రగతి, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించనున్నామని చెప్పారు. పారిశ్రామిక ప్రాంతాలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఇక విశాఖ ప్రాంతంలో రోడ్ల విస్తరణకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని చిన్న చిన్న సాంకేతిక సమస్యలను అధగమించి నిర్మాణ పనులు త్వరలోనే చేపడుతామని చెప్పారు. ముఖ్యంగా అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు విస్తరణ పనులు 15రోజుల్లో మొదలుపెట్టే అవకాశం ఉందని అమర్నాథ్ వెల్లడించారు. ఈ సమావేశంలో సిఐఐ ప్రతినిధులు పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

### వార్తాఫలం

**మేషం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ప్రతికూలతలు. శత్రువులపై విజయం.

**వృషభం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**మిథునం:** సామాన్య ధన లాభం. మానసికంగా అలసిపోతారు.

**కర్కాటకం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉన్నతాధికారం లభిస్తుంది.

**సింహం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. సహనంతో వ్యవహరించండి.

**కన్య:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు బాగుంటుంది.

**తుల:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. ఉద్యోగులకు ఉన్నతాధికారం లభిస్తుంది.

**వృశ్చికం:** డ్రైవింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండండి. ఓర్పుతో వ్యవహరించండి.

**ధనుస్సు:** అనుకోని వార్తలు వింటారు. సామాన్య ధన లాభాలుంటాయి.

**మకరం:** రుణాలు లభిస్తాయి. వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు.

**కుంభం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. ఆరోగ్యం బాగుంటుంది.

**మీనం:** రుణాలు లభిస్తాయి. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:20/05/23

**DAY - SINGAM SERIES Dr No:187**
1st Prize Rs.100000/- 443647
2nd Prize Rs.7000/- 35125
3rd Prize Rs.3500/-
30406 35038 41583 56347 63574
64390 72997 84836 86122 94254
4th Prize Rs.200/-
2916 4048 4159 4600 7170 8630 8663
8864 9421 9489
5th Prize Rs.100/-
0453 1033 2336 2607 4008 5975 6240
7565 7593 8723
6th Prize Rs.50/-
0076 1607 2803 3796 5376 6949 8553
0194 1642 2834 3889 5421 7071 8847
0218 1799 2934 4051 5633 7147 8938
0544 1939 2940 4099 5679 7200 9053
0552 1983 2950 4176 5940 7238 9422
0599 2011 2956 4227 5959 7381 9629
0639 2028 2973 4249 6022 7548 9867
0683 2260 2977 4402 6075 7560 9873
0731 2309 2992 4569 6101 7831 9894
0825 2495 3007 4637 6505 7894 9945
0885 2502 3051 4677 6592 8018
0980 2529 3116 4722 6693 8077
1402 2595 3248 4785 6708 8109
1586 2660 3526 4862 6790 8342
1591 2757 3777 5214 6815 8455

**DAY - KUIL SERIES Dr No:187**
1st Prize Rs.100000/- 571829
2nd Prize Rs.7000/- 19236
3rd Prize Rs.3500/-
01604 22392 27684 28933 42841
43398 47138 64152 68750 97598
4th Prize Rs.200/-
0554 0652 0833 1047 1482 2522 4763
5972 7080 7279
5th Prize Rs.100/-
1612 2515 2576 2737 3470 4388 5464
6351 6567 9554
6th Prize Rs.50/-
0138 1674 3425 4718 6624 8111 9130
0189 1731 3451 4878 6776 8225 9218
0418 1847 3613 5186 6787 8308 9291
0433 1922 3626 5278 6807 8325 9295
0437 1978 4101 5376 6852 8346 9321
0474 1984 4250 5500 6859 8388 9432
0512 2266 4268 5611 7151 8475 9453
0696 2288 4336 5637 7173 8525 9659
1060 2413 4357 5686 7264 8570 9839
1219 2566 4408 5879 7361 8684 9879
1316 2818 4418 6287 7463 8711
1400 2855 4508 6288 7602 8760
1442 3038 4605 6292 7609 8787
1520 3072 4614 6358 7868 8914
1526 3100 4716 6601 8105 8941

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:20/05/23

**DAY - ROSA SERIES Dr No:187**
1st Prize Rs.100000/- 925134
2nd Prize Rs.7000/- 30189
3rd Prize Rs.3500/-
03287 07214 17817 31859 41608
41920 59580 66176 70217 89004
4th Prize Rs.200/-
0386 1989 2831 3586 3912 4636 5171
5969 7382 8963
5th Prize Rs.100/-
1482 2073 2370 2802 3957 5448 6380
8819 9069 9799
6th Prize Rs.50/-
0178 1245 2739 4045 6196 7385 9204
0294 1364 2864 4215 6338 7432 9258
0363 1501 2888 4271 6412 7507 9446
0383 1509 2970 4301 6455 7781 9470
0591 1673 3142 4374 6548 7864 9660
0615 1696 3301 4540 6717 7885 9662
0670 1788 3333 4808 6729 7910 9667
0671 1930 3464 4941 6837 8030 9716
0730 2034 3544 5100 6841 8174 9872
0766 2111 3610 5177 6849 8184 9972
0819 2181 3614 5234 6954 8477
0858 2319 3674 5236 7048 8655
0944 2349 3725 5499 7055 8657
1131 2454 3743 5523 7230 8780
1165 2669 3945 5747 7341 8789

**DAY - DEAR SERIES Dr No:187**
1st Prize Rs.100000/- 367688
2nd Prize Rs.7000/- 08669
3rd Prize Rs.3500/-
12536 19340 33403 36645 36883
49703 60712 70264 82406 94036
4th Prize Rs.200/-
0359 1258 1724 2703 2740 3112 3632
5043 6701 7897
5th Prize Rs.100/-
1186 1457 2120 2600 3719 3934 4451
7005 7873 8419
6th Prize Rs.50/-
0036 1590 3218 5100 6729 7884 9389
0040 1648 3390 5153 6821 7916 9435
0155 1819 3482 5166 6903 8178 9532
0170 1853 3521 5256 7077 8194 9591
0422 2071 3553 5377 7122 8255 9723
0575 2296 3630 5425 7126 8370 9737
0611 2650 3711 5819 7167 8384 9777
0747 2698 3827 5946 7238 8447 9831
0884 2724 3852 6083 7350 8467 9935
0918 2896 3867 6119 7513 8489 9971
1067 2915 4139 6313 7534 8562
1135 2936 4260 6337 7585 8563
1180 2943 4584 6417 7668 8840
1487 3064 4639 6570 7669 9065
1568 3148 4733 6692 7740 9172

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:20/05/23

**DAY - THANGAM SERIES Dr No:187**
1st Prize Rs.100000/- 813850
2nd Prize Rs.7000/- 19440
3rd Prize Rs.3500/-
03591 21371 24223 26746 30120
47988 50364 72462 79087 88922
4th Prize Rs.200/-
0750 1181 2005 3104 3414 5378 7243
7907 8268 8892
5th Prize Rs.100/-
0318 1784 1981 2233 2308 3853 4602
5393 7511 8659
6th Prize Rs.50/-
0014 1352 3189 5030 6739 8078 9059
0341 1369 3387 5300 6756 8122 9101
0371 1473 3472 5312 6811 8134 9306
0395 1547 3611 5488 6820 8179 9329
0448 1675 3642 5492 6873 8479 9337
0474 1688 3783 5552 6887 8515 9402
0488 1796 3982 5740 7105 8529 9648
0505 2302 4122 5848 7202 8637 9877
0559 2501 4264 5922 7229 8779 9950
0570 2674 4438 5973 7289 8830 9952
0792 2834 4816 6014 7390 8860
0991 2913 4949 6149 7883 8875
1175 2970 4954 6163 7998 8876
1187 3019 4967 6238 8041 8887
1299 3042 5011 6687 8073 9050

**DAY - VAIRAM SERIES Dr No:46**
1st Prize Rs.50000/- 259443
2nd Prize Rs.7000/- 32370
3rd Prize Rs.3500/-
00051 08530 09696 26061 29012
41476 53704 57078 89694 99606
4th Prize Rs.200/-
0548 2113 2191 3185 6487 6543 7032
7178 8410 9305
5th Prize Rs.100/-
2028 2064 3519 6175 6370 8140 8197
9285 9628 9690
6th Prize Rs.50/-
0182 1283 3218 4526 6300 7940 9039
0367 1370 3296 4588 6514 7946 9125
0521 1475 3356 4688 6722 8002 9212
0600 1543 3652 4761 7211 8052 9250
0635 2030 3709 5002 7243 8056 9270
0689 2243 3750 5107 7411 8280 9597
0764 2365 3783 5340 7466 8405 9678
0984 2387 3892 5522 7556 8485 9712
1057 2582 3926 5594 7595 8486 9816
1100 2601 3946 5631 7628 8508 9939
1150 2789 3978 5773 7732 8597
1185 2790 3984 5798 7776 8701
1186 2904 4133 5890 7825 8956
1200 2931 4173 5936 7828 8988
1234 3116 4431 6076 7889 8990

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:20/05/23

**DAY - NALLANERAM SERIES Dr No:187**
1st Prize Rs.50000/- 979127
2nd Prize Rs.7000/- 13370
3rd Prize Rs.3500/-
18050 21863 49340 50543 56479
80234 85830 89629 94040 94904
4th Prize Rs.200/-
1824 2091 2310 2942 4863 6534 6576
7087 7382 9624
5th Prize Rs.100/-
0284 0312 0510 1072 1993 2434 2849
5917 7420 7599
6th Prize Rs.50/-
0057 1207 2807 4131 5687 7139 9168
0063 1368 3042 4358 5847 7220 9205
0094 1379 3237 4439 6067 7304 9256
0111 1483 3255 4533 6289 7346 9384
0120 1562 3266 4536 6452 7395 9515
0126 1619 3393 4809 6453 7410 9537
0217 1652 3566 4866 6515 7705 9549
0278 1667 3591 4867 6533 7830 9596
0313 1707 3744 5056 6566 7976 9683
0318 1740 3764 5409 6650 8060 9763
0380 1765 3812 5515 6695 8105
0715 1989 3831 5516 6770 8217
0982 2000 3922 5551 6798 8463
0992 2045 3934 5577 6900 8560
1030 2254 4063 5641 7052 8926

**DAY - MANI SERIES Dr No:46**
1st Prize Rs.50000/- 178528
2nd Prize Rs.7000/- 97898
3rd Prize Rs.3500/-
09079 30853 48233 50860 70534
82451 84937 85001 87269 94331
4th Prize Rs.200/-
1237 1743 2345 3668 3753 4262 4886
6915 7599 9178
5th Prize Rs.100/-
0630 0765 0796 1290 1672 4127 5227
6805 6999 8953
6th Prize Rs.50/-
0081 1478 3725 5124 6188 7683 8835
0186 1536 3767 5271 6491 7797 9004
0331 1570 3950 5416 6519 7815 9243
0546 1734 4029 5520 6532 7835 9319
0608 1818 4188 5708 6577 7899 9435
0700 2140 4270 5712 6660 7978 9446
0724 2574 4288 5844 6663 7979 9476
0814 3028 4421 5920 6672 8148 9486
0833 3066 4757 5968 6694 8212 9618
0895 3088 4821 6015 6742 8322 9997
0949 3344 4875 6028 6815 8401
1038 3480 4932 6075 7393 8420
1062 3523 5019 6111 7586 8477
1241 3546 5037 6155 7639 8606
1456 3662 5048 6186 7662 8694

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:20/05/23

**DAY - KUMARAN SERIES Dr No:187**
1st Prize Rs.50000/- 939240
2nd Prize Rs.7000/- 62406
3rd Prize Rs.3500/-
11105 11862 28618 56012 65446
70780 74196 80755 89103 95229
4th Prize Rs.200/-
0636 1213 2228 3078 3702 4123 4472
5968 7366 9837
5th Prize Rs.100/-
0001 1529 1575 2429 5632 6385 6490
6781 6855 9939
6th Prize Rs.50/-
0102 1743 3024 4322 5929 7093 9038
0103 1763 3107 4394 5962 7102 9185
0131 1767 3357 4400 6419 7108 9259
0340 1889 3404 4566 6428 7444 9339
0385 2029 3712 4574 6452 7539 9458
0549 2094 3746 4581 6528 7672 9525
0664 2399 3890 4958 6599 7699 9679
0694 2480 3916 5025 6651 8148 9693
0751 2535 3961 5066 6687 8237 9704
1192 2626 3978 5234 6741 8393 9973
1253 2634 4007 5336 6861 8481
1411 2650 4092 5439 6965 8493
1424 2715 4178 5611 6990 8496
1549 2890 4276 5628 7004 8763
1679 2991 4307 5686 7077 8794

**DAY - VISHNU SERIES Dr No:187**
1st Prize Rs.50000/- 938904
2nd Prize Rs.7000/- 74307
3rd Prize Rs.3500/-
01642 04867 05741 32595 47810
49204 64107 72308 80614 99701
4th Prize Rs.200/-
2171 2454 2555 3920 4252 7037 8136
9103 9393 9567
5th Prize Rs.100/-
0730 2148 2255 2774 3493 4882 5019
7549 8650 8739
6th Prize Rs.50/-
0208 1911 3276 5128 6271 7621 8682
0258 2232 3297 5206 6361 7817 8706
0389 2236 3546 5254 6400 7980 8764
0393 2295 3701 5308 6452 8004 8858
0415 2509 3979 5474 6509 8024 9136
0598 2605 4150 5512 6518 8094 9154
1009 2678 4204 5567 6600 8320 9280
1013 2705 4290 5652 6674 8351 9338
1029 2736 4437 5724 6743 8366 9510
1098 2919 4446 5812 6749 8368 9577
1209 2928 4586 5842 6795 8468
1272 3045 4649 6028 6906 8501
1625 3129 4682 6034 6939 8539
1754 3194 4809 6116 6960 8643
1892 3224 4862 6266 7421 8657

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:20/05/23

**SWARNALAXMI SERIES Dr No:187**
1st Prize Rs.50000/- 598703
2nd Prize Rs.7000/- 65241
3rd Prize Rs.3500/-
19829 21443 32651 43615 54242
54803 65976 76541 87459 98509
4th Prize Rs.200/-
0551 0709 1775 2726 3703 4511 5119
5646 6280 9279
5th Prize Rs.100/-
0609 1320 3052 3532 3741 6924 7330
8160 9566 9715
6th Prize Rs.50/-
0109 1153 2561 4127 5357 8098 9262
0239 1158 2607 4278 5480 8126 9506
0429 1246 2669 4348 5489 8212 9626
0441 1338 2746 4361 5552 8340 9641
0670 1535 3089 4407 5672 8500 9656
0712 1541 3140 4438 5743 8573 9684
0751 1581 3229 4510 5758 8607 9695
0774 1707 3261 4652 6074 8641 9746
0791 1874 3321 4714 6448 8687 9767
0846 2173 3366 4730 6490 8842 9780
0851 2180 3491 4741 6591 8913
0884 2264 3730 4788 6900 8986
0992 2265 3820 4802 7006 8995
1028 2369 3829 4804 7086 9029
1103 2474 4030 5174 8041 9255

**DAY - LION SERIES Dr No:46**
1st Prize Rs.50000/- 153763
2nd Prize Rs.7000/- 64748
3rd Prize Rs.3500/-
18696 29613 29938 31567 42582
53133 64265 75529 86882 97289
4th Prize Rs.200/-
1549 1928 2710 3371 5925 6450 8895
9131 9132 9891
5th Prize Rs.100/-
1502 2132 2579 2981 3370 3399 5935
6206 7297 9591
6th Prize Rs.50/-
0101 1426 3221 4772 6679 8067 9259
0193 1554 3238 5127 6871 8095 9620
0249 1600 3388 5204 6890 8111 9633
0304 1919 3791 5299 6910 8227 9648
0372 2075 3817 5532 6922 8371 9714
0389 2077 3845 5623 7510 8393 9716
0561 2205 3896 5651 7556 8614 9780
0614 2298 3986 5843 7629 8705 9841
0682 2517 4027 5901 7655 8745 9859
0940 2611 4282 5909 7801 8841 9975
1032 2639 4349 5911 7809 8854
1156 2730 4452 6200 7863 8920
1219 2756 4491 6216 7887 9002
1279 2778 4569 6553 7959 9134
1364 2906 4646 6586 8010 9185

## లడ్డూ ట్రేల పక్కదారిపై విచారణ ముమ్మరం

### అసలు నిందితుల కోసం దర్యాప్తు



**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు... కలియుగ ప్రత్యక్ష దైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత లక్షలాదిమంది భక్తులు అంతటి పవిత్రంగా, ప్రియంగా భావించే గోవిందుని లడ్డూ ప్రసాదాలను పోటునుంచి వితరణశాలకు తరలించే సమయంలో కొన్ని ట్రేలను పక్కదారిపట్టించిన ఉదంతంపై విచారణ ముమ్మరం చేశారు. రెండు రోజుల క్రిందట లడ్డూట్రేలను మాయంచేయడంపై విజిలెన్స్ అధికారులు ఆరా తీస్తున్నారు. రోజువారీగా 3.50లక్షల లడ్డూల వరకు తయారై వితరణశాలకు చేర్చుతారు. ఈప్రక్రియలో కీలకంగా లడ్డూమోత దారులు పాత్ర ఉంది. అయితే ట్రేలను పక్కదారి పట్టించి 50 రూపాయలను లడ్డూలను బ్లాక్‌లో విక్రయించేశారు. ఇప్పటికే తిరుమలలో భక్తులకు సకాలంలో సత్వరం లడ్డూప్రసాదాలను విక్రయించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కసరత్తుచేస్తున్నారు. లడ్డూ వితరణశాలలోని లడ్డూకౌంటర్ల నిర్వహణను బ్యాంకర్లకు అప్పగించేందుకు టిటిడి సుముఖత చూపుతోంది. ఈ నేపథ్యంలో లడ్డూట్రేలను మాయంచేయడం సంచలనంగా మారింది.



## 24న రూ.300 ఎస్ఇడి టికెట్ల కోటా విడుదల

**తిరుమల,మే20 ప్రభాతవార్తప్రతినిధి:** జూన్, జులై, ఆగస్టునెలలకు సంధించి ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను ఆన్‌లైన్‌లో 24న ఉదయం 10 గంటలకు టిటిడీ విడుదల చేయనుంది.



అంబాజీపేట శివారు చప్పిడివారిపాలెంలో పిడుగుపాటుకు గురై దగ్ధమవుతున్న కొబ్బరిచెట్లు

## పిడుగులు పడి నాలుగు కొబ్బరి చెట్లు దగ్ధం

**అంబాజీపేట,మే 20, ప్రభాతవార్త:** వాతావరణంలో సంభవించిన అకాల మార్పులతో ఆకాశం మేఘావృతమై, మెరుపులు,పిడుగుల శబ్దాలతో ఒక మోస్తరు వర్షం కురిసింది.పిడుగులు పడడంతో నాలుగు కొబ్బరిచెట్లు దగ్ధమయ్యియి.డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం పంచాయతీ పరిధిలోని చప్పిడివారి పాలెంలో శనివారం సాయంత్రం ఒక్కసారిగా పిడుగులు పడడంతో నాలుగు కొబ్బరి చెట్లు దగ్ధమయ్యి భయానక వాతావరణం నెలకొంది. చప్పిడివారి పాలెంలో గుబ్బల వెంకటేశ్వరరావుకు చెందిన కొబ్బరితోటలో పిడుగులు పడి,కొబ్బరి చెట్లు నుండి నిప్పురవ్వలు క్రిందకుపడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అమలాపురం అగ్నిమాపక అధికారి కె.వి.ఎం.కొండబాబు తన సిబ్బందితో మంటలను అదుపు చేసారు.దీంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

## సజావుగా సాగిన ఎపి లాసెట్ 2023 పరీక్ష

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే 20, ప్రభాతవార్త :** ఎపి లా సెట్ 2023ప్రవేశ పరీక్ష 84కేంద్రాల్లో సజావుగా నిర్వహించినట్లు లా సెట్ చైర్మన్,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య పి.రాజశేఖర్,కన్వీనర్ ఆచార్య సత్యనారాయణ తెలిపారు.ఈ పరీక్షకు 19014 మంది ధరఖాస్తు చేసుకోగా 16203మంది మంది అభ్యర్థులు హాజరైనారు.అన్ని కేంద్రాల్లో సజావుగా విజయవంతంగా పరీక్ష జరగటానికి సహకరించిన చీఫ్ సూపరింటెం డెంట్‌లకు, ప్రత్యేక పరిశీలకులకు, పరిశీలకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.లా సెట్ 2023కి అన్ని విధాల సహకారాన్ని అందించిన ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రా రెడ్డి, ఆచార్య రామ్మోహనరావు, ఆచార్య సుధీర్‌రెడ్డి అచార్య నజీర్ అహ్మద్, ఆచార్య మాధవి, కార్య నిర్వాహక సిబ్బందికి, సాంకేతిక సహకారాన్ని అందించిన టిసిఎస్ సిబ్బందికి లా సెట్ కన్వీనర్ ఆచార్య సత్యనారాయణ ధన్యవాదాలుతెలిపారు. ఎఎన్‌యులోని కేంద్రాన్ని ఆచార్య పి.రాజశేఖర్,కన్వీనర్ సత్యనారాయణ కో-కన్వీనర్ ఆచార్య నాగరాజు, రిజిస్ట్రార్‌కరుణ,ఎఎన్‌యు లోని పరీక్షా కేంద్రాన్ని, రెక్టార్ ఆచార్య వరప్రసాద్ మూర్తి గుంటూరులోని పరీక్షాకేంద్రాలను సందర్శించారు.

# ఆదాయాలు పెరిగాయి, ఖర్చులు తగ్గాయి

## శ్రీకాళహస్తి ఇఒ సాగర్‌బాబు



**శ్రీకాళహస్తి,మే 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ఆదాయాలు ఈఏడాది రూ.50 కోట్లు పెరిగిందని ఇక పిఆర్‌సి అందించినా నిర్వహణ ఖర్చులు బాగా తగ్గాయని ఆలయ ఇఒ కెవి సాగర్‌బాబు శనివారం వివరించారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలను వివరించారు. ఆలయ భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.పవిత్రను కాపాడాల్సిన జవాబుదారి తనంను గుర్తించాలన్నారు. ఏడాది కాలంలో చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాష్ట్రంలోని పెద్ద దేవాలయాల్లో శ్రీకాళహస్తి ఒకటిగా ఉందన్నారు. ఆలయానికి ఈ ఏడాది భక్తుల సంఖ్య గతంకన్నా 30శాతం పెరిగారన్నారు. దాంతో సేవల ద్వారా వచ్చే ఆదాయాలతో పాటు హుండీల ఆదాయాలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. గతంలో రూ.కోటి లోపల వచ్చే ఆదాయాలు నేడు కొటిన్నరకు పెరిగిందని వివరించారు.కాగా సేవల ద్వారా వచ్చే ఆదాయాలు భారీగా పెరిగిందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేసే ఉద్యోగులకు పిఆర్‌సి ఈ ఏడాదికి సంబంధించి చెల్లించామన్నారు. ఒక్కొక్కరికి కనీసం రూ.40వేల నుంచి 70వేల వరకు లబ్ది చేకూరిందన్నారు. అంతేకాక ఆరియర్స్ కూడా వచ్చిందన్నారు. గతంలో ఆలయ నిర్వహణ ఖర్చులు 28శాతం ఉండేదని ప్రస్తుతం 17శాతం మాత్రమే ఉందన్నారు. ఈ ఏడాది పిఆర్‌సి ఇచ్చాము కాబట్టి 17శాతం లేకుంటే ఇంకా తక్కువగా ఉండేదన్నారు.

**మాస్టర్ ప్లాన్‌కు ఒకే ఇల్లు అడ్డం:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ అమలుకు సన్నిధివీధిలోని ఒకే ఒక భవనం అడ్డంకిగా ఉందన్నారు.ఆ గృహ యజమాని శుక్రవారంకూడా వచ్చిచర్చించారన్నారు. ఆతను ప్రస్తుత రేట్ల ప్రకారం నష్టపరిహారం కోరుతున్నారని వివరించారు. ఆతనిని ఒప్పించుటకు ప్రయత్నిస్తున్నామని ఇఒ సాగర్‌బాబు వివరించారు.ఒక వేళ ఆతను సహకరించకుంటే ఫైలును రెవెన్యూశాఖకు పంపి తప్పని సరి భూసేకరణకు నిర్ణయం తీసుకుంటామని వివరించారు. ఇక ఈపథకం సత్వర చేపట్టుటకు గతంలో చిత్తూరుజిల్లా కమిటిగా ఉండేదని దానిని తిరుపతి జిల్లా కమిటిగా అధికారులను నియమించాల్సి ఉందని వారు సమావేశం కావాల్సి ఉందని ఇఒ సాగర్‌బాబు వివరించారు.అంతేకాక ముంబైకు చెందిన ద్రోణాకంపెని రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల మాస్టర్ ప్లాన్‌ల రూపకల్పనలో నిమగ్నమై ఉన్నారన్నారు. ఈ ఏజెన్సి మంత్రితో చర్చిస్తున్నారని ఇఒ సాగర్‌బాబు వివరించారు.

**భక్తుల సదుపాయాలకు పెద్ద పీట:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులకు పెద్ద పీట వేస్తున్నామని ఇఒ సాగర్‌బాబు శనివారం వివరించారు. ముఖ్యంగా లోబావిలో నిర్మించిన సత్రాల వద్దకు భక్తులను పంపుటకు సంబంధించి పరిశీలిస్తున్నామని ఇఒ తెలిపారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాలలో రాజీ లేకుండా ముందుకు వెళుతున్నాయని ఇఒ ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# ఆ మూడురోజులు విఐపి బ్రేక్ దర్శన సిఫార్సులు రద్దు

## సుప్రభాతసేవ విచక్షణకోటా రద్దు

## గురువారం తిరుప్పావడ ఏకాంతం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం రోజురోజుకూ విపరీతంగా పెరుగుతున్న సామాన్యభక్తుల సంఖ్య రద్దీకి అనుగుణంగా కొన్ని ఆర్జితసేవలు, వారాంతం శుక్ర, శని, ఆదివారాల్లో విఐపి బ్రేక్ సిఫార్సులు, వేకువజామున సుప్రభాతసేవ తదితరాలన్నీ తిరుమల తిరుపతి దేవస్థానం రద్దుచేసింది. ఇప్పటికే ఆ దిశగా అడుగులేస్తున్నట్లు గత వారం 'వార్త' ప్రముఖంగా ప్రచురించింది. రానున్న సోమవారం నుంచి ఈ స్వల్పమార్పులు అమలుకు సిద్ధమైంది. తిరుమలకు రోజువారీగా లక్షమంది వరకు భక్తులు వస్తుండటం, అసలే వేసవిసెలవులు రద్దీతో మరింత రెట్టింపయ్యింది. ఏకంగా సర్వదర్శనానికి 30నుంచి 40గంటలు సమయం పడుతోంది. ఈ నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీకి అనుగుణంగా మరింతమందికి ఉదయంవేళ సర్వదర్శనం కల్పించేలా ప్రణాళికలు అమలుకు సిద్ధమైంది. ఇకపై రానున్న వారంనుంచి జులై 15వరకు శుక్ర,శని,ఆదివారాల్లో భక్తులు వేచివుండే సమయంమరింత ఎక్కువగా ఉంటుంది. సామాన్యభక్తుల కోసం జూన్ 30వతేదీ వరకు స్వామివారి సేవలు, విఐపి బ్రేక్ దర్శనాల్లో స్వల్ప మార్పులు చేసింది. శుక్ర,శని,ఆదివారాల్లో సుప్రభాతసేవ విచక్షణకోటాను రద్దుచేశారు. దీనివల్ల 20నిమిషాల సమయం ఆదా అవుతుంది. గురువారం తిరుప్పావడ సేవ ఏకాంతంగా నిర్వహించడం జరుగుతుంది. తద్వారా 30 నిమిషాలు సమయం ఆదా అవుతుంది. శుక్ర, శని, ఆది వారాల్లో విఐపి దర్శనాలకు సిఫార్సులేఖలు స్వీకరించరు. స్వయంగా వచ్చే విఐపిలకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తారు. దీనివల్ల ప్రతిరోజూ మూడుగంటలు సమయం ఆదా అవుతుంది. క్యూలైన్లలో గంటల తరబడి కిలోమీటర్ల మేర వేలాదిమంది సామాన్యభక్తులకు ఈ నిర్ణయాల వద్ద త్వరితగతిన స్వామివారి దర్శనం చేయించే అవకాశం కలుగుతుంది.

# పాలిసెట్ ఫలితాల్లో 'తిరుమల' సువర్ణాధ్యాయం

## రాష్ట్రస్థాయిలో 11మందికి స్టేట్ ఫస్ట్ ర్యాంకులు

## 14 మందికి టాప్ ఫిఫ్టీలో 25 ర్యాంకులు

## టాప్ హాండ్రడ్‌లో 32 ర్యాంకులు

## వెల్లడించిన విద్యా సంస్థల చైర్మన్ తిరుమలరావు

**రాజమహేంద్రవరం బ్యూరో, మే20, ప్రభాతవార్త:** ఎపి ప్రభుత్వం నిర్వహించిన పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఫరీక్షా ఫలితాల్లో రాజమహేంద్రవరంలోని తమ తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 11మందికి 120/120 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో స్టేట్ ఫస్ట్ ర్యాంకులను, 14మంది 119/120 మార్కులు సాధించి టాప్ ఫిఫ్టీలో 25 ర్యాంకులను, టాప్ హండ్రడ్‌లో 32 ర్యాంకులను సాధించి అత్యుత్తమ ఫలితాలను సాధించారని తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలియజేశారు. పి.గేయ శ్రీసాయి హర్షిత్, ఎ.కృష్ణ సాహిత్, యు. జితు కౌముది, కె.వెంకట రామ వినీష్, డి.రూపిక, ఎస్.గౌతమ్, కె.యశ్వంత్ సాత్విక్, డి.ఆసిష్ సాయి శ్రీకర్, జి.గీతిక, వి.తేజశ్రీ, కె.శంకర్ మానిక్‌లు స్టేట్ ఫస్ట్ ర్యాంకును, కె.అభినవ్, పి.శరత్ సంతోష్, కెవిఆర్ ఎం. ఫణీంద్ర, కెఎస్‌పాల్ రెడ్డిలు స్టేట్ 16వ ర్యాంకును, కె.సాయి శృజన, ఎల్.దర్శన్, సిహెచ్ సాయి కేశవ్ రామ్, టిబి రుత్విక్ రాజు, ఎల్.అభిషేక్, కె.యశ్వంత్ రాజులు స్టేట్ 25వ ర్యాంకును, టి.సాహిత్, ఎన్ఎస్ఎస్ చంద్ర హనుమాన్, కె.ప్రణీత్, డికె రామ్ కిరీటీ స్టేట్ 37వ ర్యాంకును సాధించారని ఆయన తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ సరోజిని దేవి, అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

# పాలిసెట్లో ఆదిత్య విజయకేతనం

## స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఆదిత్య విద్యార్థి శశాంక్

**కాకినాడ సిటీ, మే20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన పోలిసెట్ ఫలితాల్లో కాకినాడ ఆదిత్య స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. సుమారు 15 మంది విద్యార్థులు ప్రథమ స్థానాల్లో ముందు నిలిచారు. ఆదిత్య పాఠశాలకు చెందిన విద్యార్థి గోనెల్ల శ్రీరామ శశాంక్ 120 మార్కులకు గానూ 120 మార్కులను సాధించి రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంకును సాధించారు. దీనికి సంబంధించిన వివరాలను ఆదిత్య కళాశాలలో సంస్థ చైర్మన్ ఎన్.శేషారెడ్డి వివరించారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడారు. గత కాలం నుండి ఇప్పటి వరకు పోలిసెట్లో ఏడు సార్లు ప్రథమ ర్యాంకు రాష్ట్ర స్థాయిలో సాధించడం ఆదిత్య విద్య సంస్థలకే గర్వకారణమన్నారు. ఇంకా తమ విద్యార్థులు పాలిసెట్లో ఎర్ర లక్ష్మీ కీర్తనకు 119, అందే శివ కార్తిక్‌కు 119, కంచెర్ల సాయి శ్రీహిత్కు 119, కొవ్వూరు ప్రసన్నకుమార్కు 119, గొల్లపల్లి లోషినికి 119, కాకి అనన్యకు 119, తంగెళ్ల సాత్విక్కి 119 మార్కులు సాధించి వరుసగా 16, 25, 37 ర్యాంకులను సాధించారన్నారు. అలాగే ఇంకా తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 118, 117, మార్కులను సాధించి ఆదిత్యకు తిరుగులేని ఆదరణ ఉదని నిరూపించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు. ఈ సమావేశంలో ఆదిత్య విద్యా సంస్థల కార్యదర్శి ఎన్‌కె దీపక్‌రెడ్డి , డైరెక్టర్ శృతిరెడ్డి, శ్రీనగర్ స్కూల్ ప్రిన్సిపల్ టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భోళాశంకరుని దర్శనానికి కదలి వచ్చిన భక్త జనం

## హరనామస్మరణతో మార్మోగిన శైవాలయం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ

**శ్రీకాళహస్తి,మే 20 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం శివభక్తులతో కిట కిట లాడింది. ఆలయ పరిసరాలు పుణ్యక్షేత్రం హరనామస్మరణతో మార్మోగింది. ఇక ఇక్కడకు వచ్చిన భక్తులకు తిప్పలే. సరైన సమాచారం లేదు. దళారులు సుదర్శనం, సత్వర దర్శనం అంటూ మభ్యపెట్టి తమ వ్యాపారాలను సజావుగా సాగిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్ణాటకల నుంచి విశేష సంఖ్యలో భక్తులు కదలివస్తున్నారు.దాంతో ఆలయంతో పాటు పట్టణం కిటకిట లాడుతుంది. ఇక్కడి ఆలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలు మహిమాన్వితమైనవికావటంతో భక్తులు కడలి తరంగాల్లా కదలి వస్తున్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. వారంలో ఒక్క బుధ,గురువారం తప్ప మిగిలిన రోజుల్లో కనీసం 30వేల మంది దర్శించుకుంటున్నారు. వారికి సమాచారం అందించటంలో దేవస్థానం అధికారులు విఫలమౌతున్నారు. పాలకులు శివరాత్రి సందర్భంగా చూపుతున్న శ్రద్ధ తరువాత చూపటంలేదు. దాంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నత్తనడకనుమరిపిస్తున్నాయి. ఇక ఆలయంలో దళారులవ్యవస్థ రాజ్యమేలుతుంది. ఇక్కడ భక్తులకు సదుపాయాలు దైవాధీనం అన్నట్లు మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులు అత్యధిక భాగం 4వ గేటు ద్వారా వస్తున్నారు. సన్నిధివీది నుంచి టూరిస్టు బస్టాండుకు వెళ్లే బస్సులు భక్తులను 4వ గేటుద్వారా దింపి పంపిస్తున్నారు. దాంతో ఈ మార్గం రద్దీగా మారింది. ఇక గత వారం రోజులుగా ఎండలు దడపుట్టిస్తున్నాయి..దేవస్థానం ఎసిలు పెడుతున్నా సరిపోవటం లేదు.శనివారం భక్తులు పరిపాలనా భవనాల ఎదురుగా ఉన్న షెడ్డుల్లో సెదతీరటం కనబడింది.

**మాస్టర్ ప్లాన్‌తోనే సమస్యలు పరిష్కారం:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన దళారుల వ్యవస్త రూపుమాపాలంటే మాస్టర్‌ప్లాన్ అమలు జరగాలి. కొత్తక్యూలైన్లు వస్తే ఒక సారి భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశిస్తే ఇక దర్శనం తరువాతనే బయటకు వచ్చే అవకాశం.కానీ మాస్టర్ ప్లాన్ అమలు ప్రశ్నార్థకంగా మారింది. భక్తులు సమర్పించిన కానుకలు సుమారు వంద కోట్లు వెచ్చించారు కానీ అతీగతి లేదు. ఇది అమలు జరిగితే కొంత వరకు భక్తులకు దళారుల బాధ తప్పుతుంది.



## ఆధునిక జీవన విధానంలో వేదవిజ్ఞానం ఉపయోగానికే

# 'వేదిక్ హెరిటేజ్ కారిడార్'

## అందరికీ అనుకూలంగా చిత్రప్రదర్శన: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల, మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధునిక జీవన విధానంలో వేదవిజ్ఞానం ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియజేయడానికి వేదిక్ హెరిటేజ్ కారిడార్ ఏర్పాటుచేయడం ముఖ్య ఉద్దేశ్యమని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. పూర్వ కాలంలో సమాజానికి కావల్సిన అన్ని రకాల అవసరాలు తీర్చడానికి వేదాలు, శాస్త్రాలు ఎంతగానో ఉపయోగపడినట్లు తెలిపారు.
వేదాల్లోని విజ్ఞానాన్ని భావితరాలకు తెలియజేయడం కోసం శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వేదిక్ హెరిటేజ్ కారిడార్ ప్రారంభించడం అభినందనీయమని ఇఒ ధర్మారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన హెరిటేజ్ కారిడార్‌ను టిటిడి జెఇఒ సదాభార్గవి, సనాతన జీవన ట్రస్ట్ అధ్యక్షులు శశిధర్, ఉపకులపతి ఆచార్య రాణి సదాశివ మూర్తి ,మ్యాన్ స్క్రిప్ట్స్ ప్రాజెక్టు డిప్యూటీ ఇవో విజయలక్ష్మి, రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్‌తో కలసి ఇఒ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని వేల సంవత్సరాల క్రితమే అంతరిక్ష విజ్ఞానం, యాజమాన్య నిర్వహణ,గణితం, ఆరోగ్య సంరక్షణ, యోగా, ఆహారం తదితర విషయాలతో పాటు దాదాపు 190 అంశాలను సమగ్రంగా వేదాలలో పొందుపరిచారని గుర్తుచేశారు. వీటన్నింటిని గురించి నేటి తరానికి తెలియజేసే ప్రయత్నం చేయడం సంతోషకరమన్నారు. వేదవిశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి రచించిన సంఫాక్ట్ ఆఫ్ ఇండియన్ నాలెడ్జ సిస్టమ్స్, ఎస్పేస్ ఆన్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ అనే రెండు పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. పూర్వ కాలంలో సమాజానికి కావల్సిన అన్ని రకాల అవసరాలు తీర్చడానికి వేదాలు, శాస్త్రాలు ఎంతగానో ఉపయోగపడినట్లు ఉపకులపతి ఆచార్య రాణి సదాశివ మూర్తి వివరించారు.ఆధునిక జీవన విధానంలో వేదవిజ్ఞానం ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియజేయడానికి వేదిక్ హెరిటేజ్ కారిడార్ ఏర్పాటుచేశామని వివరించారు. అనంతరం ఇఒ మ్యాన్ స్క్రిప్ట్స్ ప్రాజెక్టుమాస ప్రగతిపై సమీక్ష నిర్వహించారు.మ్యాన్‌స్క్రిప్ట్స్‌ను డిజిటైజ్ చేయాడానికి తిరుపతి, దాని సమీప ప్రాంతాల్లోని సంస్థలు, వ్యక్తులతో అవగాహన ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు.

## వేదవిశ్వవిద్యాలయంలో వేసవి యోగ శిక్షణ



**తిరుమల, మే 20 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంలో ఈ నెల 29 నుంచి జూన్ 17 వరకు 20 రోజులపాటు వేసవి యోగభ్యాస శిక్షణ శిబిరం నిర్వహించనున్నారు. ఆసక్తి ఉన్న 12 సంవత్సరాలపైబడిన వారు 200 రూపాయల ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకుని శిక్షణ పొందవచ్చు.ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు విశ్వవిద్యాలయం ప్రాంగణం అన్న పూర్ణసదనంలో శిక్షణ ఉంటుంది. మరిన్ని వివరాలకోసం 9247210327, 9110503203 లను సంప్రదించవచ్చు.

## ఇస్రో యువికాలో విద్యార్థుల ఉత్సాహం

### షార్‌తో పాటు పలు ప్రాంతాల పర్యటన



యువికా కార్యక్రమంలో భాగంగా ఇసుజు కంపెనీ వద్ద విద్యార్థులు

**శ్రీహరికోట (తడ), మే 20 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ యువ శాస్త్రవేత్తలను తయారు చేయడానికి ప్రారంభించిన యువికా కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. శ్రీహరి కోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలోనూ 56 మంది విద్యార్థులు యువికాలో పాల్గొంటున్నారు. షార్‌లోని వివిధ అంతరిక్ష ప్రయోగ, పరిశోధనా కేంద్రాలను వీరు ఇప్పటికే సందర్శించారు. అంతరిక్షంలోకి రాకెట్ల ప్రయోగం, ఉపగ్రహాల ఉపయోగాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పలు కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. విజ్ఞానంతో పాటు వినోద విహార కార్యక్రమాలకు కూడా ఈ పిల్లలను ఇస్రో శాస్త్రవేత్తలు పలు ప్రదేశాలకు తీసుకెళ్లారు. ఇందులో భాగంగా భారీ పారిశ్రామికవాడ శ్రీసిటీలోని ఇసుజు కార్ల కంపెనీని యువికా బృందం సందర్శించింది. అక్కడ పారిశ్రామిక అభివృద్ధి, కార్ల తయారీ గురించి కూడా ఈ పిల్లలకు అవగాహన కల్పించారు. ఆ తర్వాత తిరుపతిలోని రీజనల్ సైన్స్ సెంటర్‌ను శనివారం యువికా బృందం సందర్శించింది. కొందరు షార్ శాస్త్రవేత్తలు, ఉద్యోగులు కూడా వీరితో సహాయకులుగా వెళ్లి అక్కడి సిబ్బందితో మాట్లాడించారు. యువికా కార్యక్రమం గత ఏడాది కూడా శ్రీహరికోటతో పాటు వివిధ ప్రాంతాల్లో నిర్వహించారు. చిన్నతనం నుంచే అంతరిక్ష కార్యక్రమాల వైపు దృష్టిమరల్చే విధంగా ఈ కార్యక్రమాలను రూపొందించారు. దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల్లో కార్యక్రమం అమలు చేస్తున్నారు.

# విరిగిన రైలు పట్టా వెల్డింగ్

## లోకో పైలట్ సమయస్ఫూర్తితో టాటానగర్ ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన ప్రమాదం



గుంతకల్లు రైల్వే డివిజన్‌లోని మొలగవల్లి రైల్వే స్టేషన్‌లో విరిగిన రైలు కమ్మీ వెల్డింగ్

**గుంతకల్లు రైల్వే, మే 20 ప్రభాతవార్త :** రైల్వే లోకో పైలట్ సమయస్ఫూర్తితో.. చాకచక్యంగా వ్యవహరించడంతో టాటానగర్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్తున్న వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలుకు శనివారం ఘోర ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెలితే.. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో, వాడి-గుత్తి సెక్షన్‌లోని ఆస్పరి-మొలగవల్లి రైల్వే స్టేషన్ల మధ్య టాటా నగర్ నుంచి యశ్వంతపూర్ వెళ్తున్న నెంబర్ 18111 వారాంతపు ఎక్స్‌ప్రెస్‌లు మొలగవల్లి రైల్వే స్టేషన్ సమీపంలో వస్తున్న సమయంలో శనివారం తెల్లవారు జామున 05:40/45 ప్రాంతంలో, కిలోమీటరు నెంబర్ 465/21:23 మధ్య తీవ్ర స్థాయిలో రైలు కుదుపు (జర్క్)నకు గురైందని ఆ సమయంలో అక్కడ రైలు మార్గం పర్యవేక్షించే ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది ఎవరూ లేరని పేర్కొంటూ సదరు రైలు లోకో పైలెట్ జి.జగదీశ్వర్ మొలగవల్లి రైల్వే స్టేషన్ డిప్యూటీ స్టేషన్ మేనేజర్‌కు వ్రాత పూర్వకంగా సమాచారం అందించారు.
దీంతో అప్రమత్తమైన డిప్యూటీ స్టేషన్ మేనేజర్ ఇంజినీరింగ్ సిబ్బందిని వాకబు చేసి, రైలు కుదుపుకు గురైన సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా రైలు మార్గం వెల్డింగ్ విరిగిపోయి, రైలు మార్గం రెండుగా విడిపోయి ఉంది. సకాలంలో లోకో పైలెట్ అప్రమత్తంగా కాకపోయి ఉంటే టాటానగర్-యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ ఘోర ప్రమాదానికి గురి అయి ఉండేది. ఈ సంఘటన కారణంగా ఈ మార్గం మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లవలసిన పలు రైళ్లు తీవ్ర ఆలస్యంతో వెళ్లాయని రైల్వే వర్గాలు తెలిపాయి.

ఆశ నిరాశల మధ్య వచ్చే నెలలో ఖరీఫ్ సీజను ప్రారంభం కాబోతోంది. నైరుతి రుతుపవనాల ఆగమనంతో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా ఖరీఫ్ సీజను ప్రారంభం కాబోతోంది. దేశంలోని మొత్తం వర్షపాతంలో రుతుపవనాల వాటా 80శాతం, ఖరీఫ్ పంటల విత్తనాలు మొదటి వర్షంపై ఎక్కువగా ఆధార పడి ఉంటాయి. అనూహ్యత కారణంగా రుతు పవనాల రాక ఆలస్యం, తక్కువ వర్షం లేదా వరదలు కూడా సంభవించవచ్చు. అలాగే ప్రాంతాలు, పంటవారీగా ఖరీఫ్ సీజను వ్యవధి మారుతుంటుంది. ఈ సీజను జూన్‌లో ప్రారంభమై అక్టోబరునెలతో ముగుస్తుండగా, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో రుతుపవనాల రాకను బట్టి పంటలను విత్తుతారు. మరోపక్క దేశానికిఅన్నం పెట్టే రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయి. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు రైతులను, వ్యవసాయాన్ని పావుగా ఉపయోగించుకుంటున్నాయి. ఒక చేత్తో రైతులకు ఇచ్చినట్లే ఇచ్చి మరోచేత్తో తిరిగి వాటి కంటే మించి లాగుకుంటున్నాయి. రైతుల సంక్షేమంకోసం ఎక్కడాలేని పథకాలు అమలు చేస్తున్నామని, తద్వారా వారి బతుకులు మెరుగుపడ్డాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పగా ప్రచారం చేసుకుంటున్నా వారిపరిస్థితి మాత్రంఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. అతివృష్టి, అనావృష్టి, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లు, పంటల బీమాను రాష్ట్రాలు అమలుచేయకపోవడం, కేంద్రం ప్రకటించే మద్దతు ధరలుగిట్టుబాటు కాకపోవడం, రాష్ట్రాల్లో పంటల కొనుగోళ్లలోఅక్రమాలు, దోపిడీ విధానాలు, రుణమాఫీని అమలు చేయకపోవడం, పెట్టుబడులకు తగినంత రుణాలను బ్యాంకులు మంజూరు చేయకపోవడంవంటి కారణాలతో రైతులు అప్పులఊబిలో కూరుకుపోతున్నారు. వాటిని తీర్చే పరిస్థితిలేకపోగా, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సైతం ఆదుకోకపోవడంతో గత్యంతరం లేక పలువురు రైతులు ముఖ్యంగా కౌలు రైతులు ఆత్మహత్యలను నమ్ముకుంటున్నారు.

# రైతుకు ఖరీఫ్ కలిసొచ్చేనా?

**సిహెచ్.వి.వి.రఘుబాబు**

ఇప్పటికే ఎన్నో కష్టాలు, మరెన్నో నష్టాలు ఎదుర్కొంటున్న అన్నదాతలకు వచ్చే ఖరీఫ్ సీజను ఎంత వరకూ కలిసొస్తుందనేది ప్రశ్నార్థకమవుతోంది. తెలంగాణలో వచ్చే వానాకాలం (ఖరీఫ్) సీజనులో 1.54 కోట్ల ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలను సాగు చేస్తారని అంచనా. ఇందులో 1.40 కోట్ల ఎకరాల్లో వరి, పత్తి తదితర పంటలు, మరో 14లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవనున్నాయి. ఇందుకు అనుగుణంగా 18లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటుంది. అయితే విత్తనాలకు రాయితీలను అమలు చేయకపోవడంతో రైతులకు పెద్ద భారం అవుతోంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 92 లక్షల ఎకరాల కాగా, ఈ సీజనులో దాదాపు 20 లక్షల టన్నుల ఎరువులు అవసరం అవుతాయని అంచనా. కాగా తెలుగు రాష్ట్రాల్లో సాగు వ్యయం ఏటికేడాది పెరుగుతోంది. పీఎం కిసాన్ యోజన, రైతుబంధు, వైఎస్సార్ రైతు నేస్తం వంటి వాటిని అమలు చేస్తూ పెట్టుబడి నిమిత్తం రైతులకు కేంద్రం, రెండు రాష్ట్రాలు ఆర్థిక సాయం చేస్తున్నాయి. అయినా ఇవన్నీ ఏమూలకీ సరిపోవడం లేదు. వానాకాలం సీజను వచ్చిందంటే ఏ ఖర్చు ఎంత పెరుగుతాయోననే దిగులే అన్నదాతలను వెంటాడుతోంది. సగటున మూడేళ్లలో 40 శాతం మేర సాగు వ్యయం పెరిగింది. మద్దతుధర మాత్రం 13.50 శాతంలోపే పెరిగాయి. ఈ నేపథ్యంలో వానాకాలం సీజనులోసాగు చేయడం అన్నదాతలకు తలకు మించిన భారం కానుంది. గత ఏడాదితో పోలిస్తే వ్యవసాయ పెట్టుబడులు రెట్టింపు అయ్యాయి. అలాగే వ్యవసాయ పరికరాల ధరలు 20 నుండి 100 శాతం పెరగడంతో సాగు చేయడం అన్నదాతలకు భారంగా పరిణమించింది. దీనికి తగినట్లుగా ప్రస్తుతం పంటల సాగులో కూలీల కొరత పెద్ద సమస్యగా తయారవుతోంది. సాగు విస్తీర్ణం పెరిగే కొద్దీ కూలీల లభ్యత బాగా తగ్గుతోంది. దీంతో ఈ సీజనులో పంటల సాగుకు సంబంధించి ట్రాక్టర్లు, నాట్లు వేసే మిషన్లు, కోసే యంత్రాల వంటి వినియోగం పెరిగి వాటికి డిమాండ్ ఏర్పడుతుండటంతో యంత్రాల యజమానులు కిరాయి రేట్లను భారీగా పెంచేస్తున్నారు. ప్రతీ ఏటా ప్రభుత్వాల వైఫల్యం, నిర్లక్ష్యం కారణంగా వ్యవసాయం కలసిరాక, చేసిన అప్పులు తీర్చే మార్గం కనిపించకపోగా, రుణాల వసూళ్లకు వత్తిళ్లు పెరగడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కోర్టుల జోక్యంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు రైతులు ఆత్మహత్యలు చేసుకునేందుకు కారణాలు, వాటికి పరిష్కారాలపై వివిధ వర్గాల అభిప్రాయాలను సేకరించినా అవి మూలపడ్డాయి. తెలంగాణ రాష్ట్రంలో బోర్ల మీద ఆధారపడి దాదాపు 26 లక్షల విద్యుత్ కనెక్షన్లు



ఉండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 18.50 లక్షల మోటారు పంప్‌సెట్లు ఉన్నాయి. అయితే భూగర్భజలాలు పడిపోవడంతో బోర్ల ద్వారా సాగునీరు పూర్తిస్థాయిలో అందే పరిస్థితి మెట్ట ప్రాంతంలో లేదు. సాగునీటిని 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం చెబుతున్నా, అనాధికారిక కోతలు పెడుతోంది. ఇక కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు వ్యవసాయ పంటల నిమిత్తం రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాని దుస్థితి నెలకొంది. ఏటా పెట్టుబడులు పెరుగుతున్నా, మద్దతు ధరలు మాత్రం ఆమేరకు పెరగడం లేదు. కేంద్ర ధరల నిర్ణయక కమిటీ ఆధ్వర్యంలో మొక్కుబడిగా పెంచి మద్దతు ధరలను ప్రకటిస్తున్నా తక్కువ పెట్టుబడి పెడుతున్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోవడం విచిత్రం. కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు రాష్ట్రంలో గిట్టుబాటుకాని నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు దానికి అదనంగా మరికొంత మొత్తాన్ని ప్రకటించడం సర్వసాధారణం. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం ప్రకటించే మద్దతు ధరలకు అదనంగా క్వింటాకు 300 రూపాయల నుండి 400 రూపాయల వరకూ భరిస్తూ రైతులకు నష్టం లేకుండా సహాయం చేస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం అటువంటి అదనపు ఆర్థిక సాయాన్ని మాత్రం చేయడం లేదు. ఇక పెట్టుబడులకు అయ్యే ఖర్చును బ్యాంకులు రుణాలుగా ఇవ్వడం లేదు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిబంధనను అడ్డం పెట్టుకుని అరకొరకగా రుణాలను అందిస్తున్నాయి. మిగిలిన రుణం కోసం రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. 20 నుండి 35 శాతం వడ్డీలకు ప్రైవేటు వ్యాపారులే రైతులకు దిక్కవుతున్నారు. అంతేకాకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కేవలం 50 శాతం మంది రైతులకే బ్యాంకులు అరకొరగా రుణ సౌకర్యాన్ని కల్పిస్తుండగా, మిగిలిన 50 శాతం మంది రైతులు ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు. దీంతో పంటలు దెబ్బతిన్న రైతులు అధిక వడ్డీలతో పెరిగిపోయిన ప్రైవేటు అప్పులను తీర్చలేకపోతున్నారు. పెట్టుబడులకు సరిపడా అప్పులను ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులపై వత్తిడి తేవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. దీనికి తగినట్లుగా తెలంగాణలో పంటల భీమా పథకం అమలు చేయకపోవడం రైతుల పాలిట శాపంగా పరిణమించింది. అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల్లో నష్టపోయిన పంటలకు బీమా పరిహారం రైతులకు అందడం లేదు. అలాగే వ్యవసాయ రంగంలో పాలనాపరమైన సంస్కరణలను అమలు చేయాల్సిన అవసరం రెండు ప్రభుత్వాలపై ఎంతైనా ఉంది. రైతుల ఆత్మహత్యలు గుర్తించే విధానాన్ని సులభతరం చేసేలా మార్గదర్శకాలను రూపొందించడంతోపాటు, బాధిత కుటుంబాలకు సహాయ చర్యల నిమిత్తం ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలో కచ్చితమైన కాలపరిమితి విధిస్తూ 421, 173 జివోలను సవరిస్తేనే రైతులకు ఆదాయ భద్రత, ఆత్మగౌరవంతో కూడిన జీవితాన్ని కల్పించినట్లవుతుంది. రైతులకు సకాలంలో తగినంత రుణ సౌకర్యం కల్పించి, కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను నివారించి లాభసాటి ధరకు ఉత్పత్తులను కొనుగోలు చేసినట్లయితే రైతులకు మేలు జరుగుతుంది. దీనికితోడు విస్తరణ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపరిహారం, బీమా సౌకర్యం విధిగా అందించాల్సి ఉంది. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడం తప్పనిసరి చేయాలి. వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు పెంచడం, వాటి ఖర్చులు పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండాల్సిన అవసరం ఉంది. ప్రతీ గ్రామంలోనూ విస్తరణ వ్యవస్థను పటిష్టం చేయడం, మెట్ట ప్రాంతాలకు అవసరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాల్సి ఉంది. ఆరుతడి పంటల దిగుబడులను పెంచడానికి విస్తృతమైన పరిశోధనలు జరగడం ద్వారా, ఉత్పత్తి ఖర్చులు తగ్గించేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. బ్యాంకు రుణాల నుంచి బీమా పథకాలను వేరుచేసి, బీమాను అన్ని పంటలకు విస్తరింప చేసేందుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. సన్న, చిన్నకారు, పేద రైతుల బీమా ప్రీమియంను ప్రభుత్వాలే చెల్లించేందుకు ముందుకు రావాలి. కౌలు రైతులతో సహా సాగుదారులందరికీ రుణ సౌకర్యాన్ని ఒక హక్కుగా కల్పించాలి. అలాగే రుణ మాఫీని ఒకే దఫా అమలు చేసి, కొత్త రుణాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో రుణ మాఫీ అమలు చేయకపోవడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వకపోగా, వడ్డీలు, అపరాధ వడ్డీలు, చక్రవడ్డీలు అన్నీ కలసి అసలు కంటే మించి అప్పుల్లో రైతులు కూరుకుపోయారు. విత్తన విధానాన్ని, నియంత్రణ వ్యవస్థను, సదుపాయాలను కల్పించే దిశగా చట్టాలు తేవాలి. వ్యవసాయ విధానాన్ని ప్రకటించడం ద్వారా మేలు జరిగేందుకు రెండు ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా కరవు మాన్యువల్‌లో సమగ్ర మార్పులు చేసే దిశగా ప్రభుత్వాలు సిద్ధం కావాలి. కరవు మండలాలను నిర్ధారించేందుకు ప్రక్రియను పునర్నిర్వహించి, వ్యవసాయేతర అవసరాలకు వ్యవసాయ భూములను మార్చకుండా ఆపాల్సి ఉంది. రెండు రాష్ట్రాల స్థాయిల్లో రైతుల కమిషన్లు, మిషన్ రైతు మిత్రులను సైతం రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలి, అప్పుడే రైతుల జీవితాల్లో వెలుగు నింపినట్లవుతుంది. ●

# రాజకీయ 'సిద్ధు'డు..

**ఎ.వి.వి ప్రసాద్**

కర్ణాటక

సిద్ధరామయ్య మొత్తానికి సిఎం పీఠం అధిష్టించారు. కన్నడనాట కాంగ్రెస్ సాధించిన విజయం సామాన్యమైన దేమీకాదు. 36 యేళ్ల తర్వాత మళ్లీ భారీ మెజరిటీ వచ్చింది. దానికి పైకి కనిపించే కారణం ప్రధానంగా ఇద్దరు నేతలు. ఒకరు సిద్దరామయ్య అయితే, మరొకరు డి.కె.శివకుమార్. ఇద్దరూ అగ్రనేతలే. ఈసారి కాంగ్రెస్‌ను ఏ విధంగానైనా గెలిపించాలనే ఏకైక లక్ష్యంతో తమ మధ్యగల విభేదాలను కూడా పక్కన పెట్టి ఒకేబాటలో నడిచారు. దాని ఫలితంగానే కాంగ్రెస్ అనూహ్య విజయం సాధించింది. అయితే వారిద్దరిలో సిఎం పదవికి ఎవరు ఎక్కువ అర్హులు? అనే అంశం మీద దాదాపు ఐదు రోజులు ప్రతిష్టంభన ఏర్పడింది. పార్టీ అధిష్టానానికి కూడా ఇదిపెద్ద తలనొప్పిగా మారింది. సిద్దరామయ్య గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నారు గనుక ఈసారి తనకే సిఎం పీఠం లభించవచ్చని శివకుమార్ ఆశించారు. అధిష్టానం నుంచి కూడా ఒక దశలో అటువంటి సంకేతాలే అందాయి. దానితో పార్టీని గట్టెక్కించడానికి తన సర్వశక్తులు ఒడ్డి శివకుమార్ కృషి చేశారు. కానీ ఫలితాలు వచ్చినతర్వాత అధిష్టానం సిద్దరామయ్య వైపు మొగ్గు చూపుతున్నదని తెలియడంతో 'నాకు ఇవ్వకపోయినా పర్వాలేదు, సిద్దరామయ్యకు మాత్రం ఇవ్వొద్దు'అంటూ అధిష్టానంతో తలపడ్డారు. అదే మరకొరు అయి ఉంటే సస్పెండయ్యేవారేమో! సిద్దరామయ్యను, శివకుమారును త్రాసులో ఉంచితే మొగ్గు అటే చూపడంతో, చివరికి సోనియాగాంధి రంగంలోకి దిగి బుజ్జగించడంతో డికె ఒక అడుగు వెనక్కి వేయడం, సిద్దరామయ్య సింహాసనం అధిష్టించడం జరిగిపోయాయి. ఈమొత్తం హైడ్రామాలో సిద్దరామయ్య తిప్పిన చక్రం కూడా తక్కువేమీకాదు. రెండున్నర దశాబ్దాలపాటు జనతా పరివార్‌లోనే ఉన్న సిద్దరామయ్య అనుకోని విధంగా కాంగ్రెస్‌లోకి వచ్చారు. కానీ శివకుమార్ మొదటి నుంచి కాంగ్రెస్‌లోనే ఉండి, అంచెలంచెలుగా పార్టీలో కీలకం అయ్యారు. ఒకప్పుడు కాంగ్రెస్ పొడ అంటేనే సిద్దరామయ్యకు గిట్టేదికాదు. కానీ పార్టీలోకి వచ్చిన తర్వాత ఎప్పుడూ వెనుదిరిగి చూడక్కరలేని విజయాలనే సాధించారు. కాకలు తీరిన యోధుడుగా గుర్తింపు పొందారు. అహింద (బలహీనవర్గాలు) సముదాయానికి ప్రతినిధిగా నిలబడిన సిద్దరామయ్యకు అభిమానగుణం చాలా ఎక్కువ. అదే ఆయన్ని సిఎం పీఠానికి దగ్గర చేసింది. ఆయన తొలిసారి 1983లో భారతీయ లోక్‌దళ్ తరఫున మైసూరులోని చాముండేశ్వరి క్షేత్రం నుంచి ఎన్నికయ్యారు. న్యాయశాస్త్రంలో పట్టభద్రుడైన సిద్దరామయ్య రామకృష్ణహెగ్డే, దేవెగౌడ మంత్రివర్గాల్లో ఇంతకుముందు పనిచేశారు. 2013లో కాంగ్రెస్‌కు అత్యధిక సీట్లు రావడానికి ఆయనే కారణమని చెబుతారు. దానికి ముందు జరిగిన ఒక పరిణామమే ఆయన కాంగ్రెస్‌లోకి వచ్చేట్లు చేసింది. ఆయన జెడి(ఎస్)లో ఉన్నప్పుడు దేవెగౌడ కుటుంబ రాజకీయాల పట్ల విసుగుచెంది, 'అహింద' (బడుగు)లతో ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేశారు. తనదైన రాజకీయ గ్రూపును ఆయన తయారు చేసుకొనడంతో దేవెగౌడ ఆగ్రహం చెంది 2006లో పార్టీ నుంచి ఆయన్ని బహిష్కరించారు. సమాంతర న్యాయకత్వాన్ని జీర్ణించుకోలేని దేవెగౌడ సిద్దరామయ్యను వదిలించుకోవడంతో అది ఆ తర్వాత ఆయన అభివృద్ధికి మరింతగా దోహదం చేసింది. అప్పట్లో బిజెపి కూడా ఆయన్ని ఆహ్వానించింది కానీ కాంగ్రెస్‌వైపే ఆయన మొగ్గు చూపడంతో అనతికాలంలోనే ముఖ్యమంత్రి కూడా అయ్యారు. 2008లో కాంగ్రెస్ పార్టీ తరఫున తొలిసారి గెలిచి, సిఎల్‌పి నేతగా కూడా ఎన్నికయ్యారు. ఇక అప్పటి నుంచి రాజకీయంగా శిఖరాగ్రానికి చేరుకున్నారు. 2013లో కాంగ్రెస్ 122 సీట్లతో ఘనవిజయం సాధించడం, ఆ విజయానికి పూర్తి బాధ్యత సిద్దరామయ్యది కావడంతో, చాలా తేలికగానే ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. అప్పట్లో ఆయనకు ఇటువంటి పోటీ ఎదురుకాలేదు. రాజకీయాల్లో ధనబలాన్ని ఎప్పుడూ వ్యతిరేకించే సిద్దరామయ్య ఒకానొక దశలో రాజకీయ సన్యాసం తీసుకోనున్నట్లు కూడా ప్రకటించారు. అయితే అది అంత తేలిక కాదని గ్రహించి, రాజకీయాల్లోనే కొనసాగడంతో ఇప్పటికి తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో మూడో పెద్ద సామాజిక వర్గమైన కురుబకు చెందిన సిద్దరామయ్య (75) మొదటి నుంచి ప్రాక్టీసు చేసి రైతుల సమస్యల మీద ఎక్కువగా దృష్టి కేంద్రీకరించారు. అప్పటి నుంచి రైతులు, బడుగుల వర్గాలలో ఆయనకు మద్దతుదారులు భారీ సంఖ్యలోనే తయారయ్యారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్, జెడి(ఎస్) సంకీర్ణ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా ఉన్న సిద్దరామయ్య అప్పట్లోనే సిఎం కావాలనే బలమైన ఆకాంక్షతో రాష్ట్రమంతా పర్యటించి వెనుకబడిన వర్గాల వారిని సమైక్యపరిచే కార్యక్రమం ప్రారంభించారు. ఆయన కార్యకలాపాలు రుచించని దేవెగౌడ తొలుత పదవి నుంచి, తర్వాత పార్టీ నుంచి తప్పించారు. తర్వాత కాంగ్రెస్‌లో చేరి అదే విధానం కొనసాగించిన సిద్దరామయ్య బడుగువర్గాల నేతగా ప్రాచుర్యంలోకి వచ్చారు. 2013లో సిఎం అయిన తర్వాత అయిదేళ్లూ పదవిలో కొనసాగింది కూడా దేవరాజ్ అర్స్ తర్వాత ఆయనే. బడుగువర్గాలలో ఆయనకు గల పట్టు పార్టీలో కీలక స్థానానికి చేర్చింది. అదే ఇప్పుడు మళ్లీ సిఎం పదవిని కట్టబెట్టింది. రాజకీయ 'సిద్ధు'డుగా పేరుతెచ్చుకొన్న సిద్దరామయ్య శివకుమార్‌ను డిప్యూటీగా ఉంచుకొని ఏ వ్యూహంతో ముందుకు వెళ్తారో చూడాలి. సిద్దరామయ్య రాజకీయం మిగిలినవారికంటె ఎంత విభిన్నమో ముందు ముందు తెలుస్తుంది. 30 నెలల తర్వాత తన సీటు శివకుమార్‌కు ఇస్తారో, లేక తానే కొనసాగుతారో వేచి చూడాలి. ●




సిద్దరామయ్య

# ఇమ్రాన్ ఇంట్లో ఉగ్రవాదులా?

**గన్ని మోహన్**

పాకిస్థాన్

మన పొరుగు దేశం మాజీ ప్రధాని ఇపుడు తీవ్రమైన చిక్కుల్లో ఇరుక్కున్నారు. ఒకప్పుడు ప్రాణభయం కలిగించిన ఈ నాయకుడు ఇపుడు తనే స్వయంగా ప్రాణభయంతో వణికిపోతున్నాడు. ఆయనే పిటిఐ అధినేత, మాజీ క్రికెటర్, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్. సుమారు 120కిపైగా కేసులు ఆయనపై నమోదుకావడంతోపాటు ప్రధాని హోదాలో తనకు వచ్చిన బహుమతులను తక్కువ రేటుకు సాధించి బయట మార్కెట్‌లో అధికరేట్లకు విక్రయించారన్న అభియోగాలు కూడా నమోదయ్యాయి. వీటితోపాటు ఇమ్రాన్ భార్యపేరిట ఉన్న ట్రస్టుకు భూకేటాయింపులు వంటి అభియోగాలతో ఆయనపై కేసులునమోదుచేసారు. పాకిస్థాన్ అవినీతి నిరోధక శాఖ నేషనల్ అకౌంటబిలిటీబ్యూరో ఇపుడు పాక్ ప్రధానిని బోనులో నిలబెట్టేందుకు గత అక్రమాలు, లోపాలు పాలనాపరమైన సాంకేతిక లోపాలను కూడా విడిచిపెట్టడంలేదు. అయితే మిలిటరీ పెత్తనం అత్యధికంగా ఉండే పాకిస్థాన్‌లో ఇవన్నీ సహజమే. గత పాలకులు, గత ప్రభుత్వాలుకూడా ఇదేవిధానాన్ని అనుసరించాయి. కొందరు ప్రతినిధులు అయితే జైళ్లపాలయ్యారు. మరికొందరు దేశం విడిచిపోయారు. ఇప్పటికీ కొందరునాయకులు సౌదీ అరేబియా, బ్రిటన్ వంటి దేశాల్లో ఆశ్రయం పొందుతున్నారు. ఇపుడు ఈ జాబితాలో మాజీ ప్రధాని ఇమ్రాన్ చేరారు. ఈనెల 9వతేదీ ఇమ్రాన్ అరెస్టుసందర్భంగా పిటిఐ మద్దతుదారులు, ఇమ్రాన్ అభిమానులు పెద్ద ఎత్తున అల్లర్లకు పాల్పడ్డారు. అనేక సైనిక స్థావరాలపైదాడులకు సైతం ఉపక్రమించారు. ఆ ఆస్తులపై దాడికి దిగిన ఆందోళనకారులందరూ ఇమ్రాన్ ఇంట్లోనే నక్కిఉన్నారని ప్రస్తుత షెహబాజ్‌షరీఫ్‌ప్రభుత్వం ఆరోపించింది. దీనికితోడు పంజాబ్ ఆపద్ధర్మ సమాచారమంత్రి అమీర్ మీర్‌మాట్లాడుతూ లాహోర్‌లోని ఇమ్రాన్ నివా సంలో 30నుంచి 40మందికిపైగా ఉగ్రవాదులు తలదాచుకుంటున్నారని ఆరోపించారు. 24 గంటల్లో తన ఇంట్లో ఉన్నవారందరినీ అప్పగించాలని ఇమ్రాన్‌కు అల్టిమేటమ్ జారీచేసారు. ఆనాటి అల్లర్లకు సంబంధించి పంజాబ్‌ప్రావిన్స్ ప్రభుత్వం సుమారు 2200 మంది వ్యక్తులపేర్లతో జాబితానుతయారుచేసి ఇమ్రాన్‌ఖాన్‌కు అందచేసింది. మహిళా పోలీస్ అధికారితోపాటు ఎస్‌పి హోదా కలిగిన ఒక కమాండెంట్‌బృందం ఇమ్రాన్ ఇంట్లో సోదాలునిర్వహించాల్సి ఉందని కూడా నోటీసులో వెల్లడించింది. లాహోర్ డివిజన్ కమిషనర్ కూడా ఈ బృందం వెంట ఉంటారని షరీఫ్‌ప్రభుత్వం నోటీసుల్లో వెల్లడించింది. ఈ బృందం మొత్తం ఇమ్రాన్ నివాసం లోని అణువణువూ శోదించింది. అనుమానం ఉన్న ప్రాంతాలన్నింటిపైనా నిఘా పెంచింది. ఇమ్రాన్ అదృష్టం కొద్దీ ఇక్కడ ఎవ్వరూ దొరకలేదు. అయితే అధికారపక్షంమాత్రం ముందుగానే దాడుల సమాచారం లీక్ కావడంవల్ల అందరినీ తప్పించారని ఆరోపణలు చేసింది. ఏది ఏమైనా ఇమ్రాన్ ఉగ్రవాదులక ఆశ్రయం ఇచ్చారన్న వార్త ఇపుడు భారత్ లాంటి దేశాలకు ప్రధాన విమర్శనాస్త్రంగా దొరికంది. ఇప్పటికే బెయిల్‌మీద ఉన్న ఇమ్రాన్ ఖాన్‌వచ్చేనెల 2వ తేదీ తర్వాత మరికొన్ని కేసుల్లో విచారణను ఎదుర్కొంటారని సమాచారం. ఇమ్రాన్ అరెస్టు సందర్భంగా పిటిఐ మద్దతుదారులు పాక్ చరిత్రలో మొట్టమొదటిసారి భారీ ఎత్తున అల్లర్లకు పాల్పడిన సంగతి తెలిసిందే. తమ నేత అరెస్టును నిరసిస్తూ ఏకంగా పాక్ సైనిక స్థావరాలపైనే దాడులకు దిగారు. రావల్పిండిలోని ఆర్మీ కేంద్ర కార్యాలయంపైనా దాడులుచేసారు. లాహోర్‌లోని ఒక సైనిక కమాండర్ ఇంటినిసైతం దగ్ధంచేసారు. ఈ ఘర్షణల్లో సుమారు పదిమందికిపైగ ఆమృతిచెందారు. అనేక వందలమంది గాయాలపాలయ్యారు. ఖాన్ పార్టీ నేతలు సుమారుగా 40 మంది తమ పార్టీ కార్యకర్తలు సెక్యూరిటీ సిబ్బందికాల్పుల్లో అమరులయ్యారని ఆరోపించింది. ఇపప్పటికే లాహోర్, రావల్పిండి, పంజాబ్‌ప్రావిన్స్ వంటి ప్రాంతాల్లో ఏడు వేలమందికిపైగా పిటిఐ కార్యకర్తలను అరెస్టులుచేసింది. వీరిలో నాలుగువేలమంది పంజాబ్‌ప్రాంతానికి చెందినవారే కావడం విశేషం. ఇమ్రాన్‌ఖాన్‌కు లాహోర్‌లోని జమన్‌పార్క్ నివాసంనుంచి 14 మంది ఉగ్రవాదులుతప్పించుకోవాలని చూస్తుంటే వారిని అరెస్టు చేసామని ఆర్మీసైతం ప్రకటించింది. అమెరికా ఇతర విదేశీ కుట్రలసాయంతోనే తనప్రభుత్వాన్ని కూల్చివేతకు దేశంలోని విద్రోహులు కుట్రలుచేసారని ఆరోపిస్తున్న ఇమ్రాన్ ఖాన్ ఇపుడు తన ఇంట్లోనే ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చారన్న పోలీసుల ఆరోపణలతో మరోసారి వార్తల్లోకి వచ్చారు. ఇప్పటికే ఒక్కొక్కటిగా కేసులు విచారణను ఎదుర్కొంటున్న ఇమ్రాన్‌పై నమోదయిన మొత్తం కేసులు విచారణ జరిగితే ఆయన జీవితకాలంకూడా సరిపోదన్నది నిర్వివాదాంశం. ఇమ్రాన్‌ప్రభుత్వ పతనానికి ప్రధానంగా రష్యా, చైనా, అఫ్ఘానిస్థాన్‌దేశాలపట్ల అనుసరించిన విదేశాంగ విధానాలేనని చెప్పక తప్పదు. ఆయన పదవీచ్యుతిని పక్కనపెడితే ఇపుడు ఆయనపై నమోదయిన కేసుల విచారణ ఇపుడు కీలకం కానున్నది. పాకిస్థాన్‌లో అత్యున్నతస్థాయి విచారణసంస్థ నేషనల్ అకౌంటబిలిటీబ్యూరో. ఇక్కడ కేసులునమోదయితే ఆ విచారణ ఏళ్లకొద్దీ కొనసాగుతుందన్నది నగ్నసత్యం. అవినీతి, అక్రమాలు, ఆశ్రితపక్షపాతం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ప్రధాని ఇపుడు ఇతర నేతల తరహాలోనే విదేశాల్లో తలదాచుకునేపరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న ఇమ్రాన్ దేశం విడిచి వెళ్లేందుకు ఆదేశ సుప్రీం కోర్టు ఎటూ ఆమోదించదు. కాబట్టి పాలకపక్షానికి ఇపుడు ఇమ్రాన్‌ను రాజకీయంగా పూర్తిగా అణిచివేసేందుకు ఇదే సరైన మార్గం అని ఎంచుకున్నట్లు స్పష్టంగా తెలుస్తున్నది. ఈ కేసుల పరంపరను ఇపుడు ఇమ్రాన్ ఎలా ఎదుర్కొంటారన్నది కాలమే నిర్ణయిస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



ఇమ్రాన్‌ఖాన్

# సాంకేతికతతోనే దేశాభివృద్ధి సాధ్యం!

**డా.శెట్టెం అంజనేయులు**

బండి చక్రం నుండి ఇంటర్నెట్ వరకు ప్రతి ఆవిష్కరణ మానవ చరిత్రలో ఒక విప్లవాన్ని సృష్టించి, అతని సుఖవంతమైన జీవనానికి సేవకుడిగా రూపాంతరం చెందింది. నూటనలభై రెండు కోట్ల పైచిలుకు జనావళికి ఆవాసమైన భారతావని ఆది నుంచి నవ ఆవిష్కరణల అమృత భాండాగారమే. చరిత్ర పూర్వం నుంచి ప్రపంచం నలుచెరుగుల జిజ్ఞాసకలిగిన ఎందరినో జ్ఞాన సముపార్జనకు సూదింటి రాయిలా ఆకర్షించి సమస్త శాస్త్ర పండితులుగా సృజన శీలురుగా తీర్చిదిద్దిన జ్ఞానదాత, విశ్వగురువు మన పుణ్యభూమి. నేటికీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎన్నో అద్భుతాలను సృష్టిస్తూ భారత్ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. నాలుగో పారిశ్రామిక విప్లవ వీచికాలైన కృత్రిమమేధా, ఇంటర్నెట్ ఆఫ్‌థింగ్స్, రోబోటిక్స్, నానోటెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, స్వయం చాలిత మోటార్ వాహనాలు, వినియోగంలో మన శాస్త్ర, సాంకేతిక నిపుణులు ప్రపంచం అబ్బురపడేలా తమ మేధస్సును చాటుకుంటున్నారు. పరిశోధనలతో ఆయారంగాల్లో తమదైన పరిష్కారాలు ఆవిష్కరిస్తూ అభివృద్ధి చెందిన దేశాలకు సైతం స్ఫూర్తిదాయకంగా భారత్ నిలుస్తున్నది. అయితే నేటికీ మనదేశంలో గ్రామీణ పేద, మధ్యతరగతి ప్రజలకు నవీన ఆవిష్కరణ ఫలాలు అందక మూఢనమ్మకాలు, సాంప్రదాయాల ముసుగులో మగ్గిపోతున్నారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ఎస్, స్వామినాథన్ చెప్పినట్లు చేరవలసిన వారికి చేరనప్పుడు శాస్త్ర పరిశోధనలు కొరకాకుండా పోతాయి. అందుకే దేశం నుండి పేదరికాన్ని పారదోలి ఆరోగ్యకరమైన జ్ఞానాధార భారతావని పునర్నిర్మాణానికి నవీన సాంకేతికత ఫలాలను సమాజంలో అట్టడుగు ప్రజానీకానికి అందేటట్లు చేయాలి. అందుకుగాను దేశంలోని వ్యవసాయం, వాహనవైద్యం, విద్యవంటి రంగాలను శీఘ్రగతిన సాంకేతీకరించాలి. ఏడున్నర దశాబ్దాల స్వతంత్ర భారత్‌లో వ్యవసాయం ఎంతో ప్రగతి సాధించింది. హరిత విప్లవంతో మిగులు ధాన్యాలను పండించగలుగుతున్నాం. అనుబంధ రంగాలైన పాడి, పౌల్ట్రీ, మత్స్య పరిశ్రమల లో స్వాలంబన సాధించాం. దీనికి కారణం ఎల్లలెరుగని సాంకేతికతను ఒడిసిపట్టినందువల్లే. అయినా సగటు రైతుల సంక్షోభం అలాగే ఉంటుంది. కరవులు, అకాల వర్షాలు, కుండపోత వానలు, ఎన్ని మందులకు లొంగని తెగుళ్లు, వంటివి మిరప, వరి, అరటి, మామిడి రైతులకు ప్రతియేడు కన్నీరే మిగులుస్తున్నాయి. దీనితో సాగుదారులు వ్యవసాయాన్ని వదిలి మరోరంగంలో స్థిరపడుతున్నారు. ఏళ్లతరబడి రసాయన ఎరువులు ముమ్మరంగా వాడడం వల్ల పొలాలు ఏటికేడు నిస్సారమవుతున్నాయి. నీటిలోని క్లోరైడ్ భూమిపైకి అధికంగా చేరడం మూలాన పంట భూములు, చౌడు భూములుగామారుతున్నాయి. భారత వ్యవసాయ పరిశోధనా మండలి లెక్కల ప్రకారం దేశంలో 1.73 కోట్ల ఎకరాల్లో చౌడు భూములు విస్తరిస్తే మన రాష్ట్రంలో పదిలక్షల ఎకరాల్లో విస్తరించాయి. ఇటువంటి భూములలో సాగు ఏమాత్రం గిట్టుబాటు కాదు. ఎంతటి జ్ఞాన సంపన్నుడైన మనిషి ఒక అంగుళంభూమిని కూడా సృష్టించలేడు. ఉన్న భూమిని పంటలు పండే నేలగా మార్చుకొని జీవించాలి. అందుకు తక్కువ నీటితో పండే వంగడా లను సృష్టించుకోవాలి. చీడపీడలకు తట్టుకొని అధిక దిగుబడినిచ్చే పర్యావరణహిత జన్యుమార్పిడి పంటలను ప్రోత్సహించాలి. అధిక ఉష్ణోగ్రతకు అధిక వర్షాలకు కూడా తట్టుకొని పండే వంగడాలను సృష్టించి త్వరితగతిన ప్రయోగశాల నుండి పొలానికిఅందించాలి. మనదేశానికిరైతు భద్రతే ఆహార భద్రత. తద్వారా దేశ ఆర్థిక భద్రత పరిపుష్టి అవుతుంది. 2015 నాటి పారిస్ వాతావరణ ఒప్పందం (కాప్–21) మొదలు 2022 షర్మ్–ఎల్–షేక్ (కాప్– 27)ఒప్పందంవరకు ప్రపంచ దేశాలు అనేక తీర్మానాలు చేశాయి. అందులో ముఖ్యమైనది భూ వాతావరణ ఉష్ణోగ్రత పెరుగుదలను పారిశ్రామిక విప్లవం ముందున్న దాని కన్నా1.5 డిగ్రీల సెంటీగ్రేడ్ మించకుండా నియంత్రించాలి. ఇందుకు 2070 నాటికి భారత్ కార్బన్ ఉద్గారాలను నికర శూన్యస్థాయికి చేర్చాలి. ఈ లక్ష్యాన్ని అందుకోవడానికి 2025 నాటికి ఎలక్ట్రికల్ వాహనాల మార్కెట్ వాటా ఐదు శాతం, 2030 నాటికి 30శాతం పెంచాలి. దీనికి దేశ రవాణారంగాన్ని క్రమేపి ఈ -మొబిలిటీకి మార్చాలి. సాంప్ర దాయ ఇంధనాలతో నడిచే వాహనాల స్థానే ఎలక్ట్రికల్ కార్లు, బస్సులు, ట్రక్కులు లారీలను



ప్రవేశపెట్టాలి. ఇది అంత సులభం కాదు. కారణం మామూలు డీజిల్, పెట్రోల్‌తో నడిచే వాహనాల ధరల కన్నా వీటిధర 80 శాతం అధికం. ఛార్జింగ్ సమస్యలు మైలేజీ పరమైన ఆందోళనలు సరేసరి. బ్యాటరీల దిగుమతి చేసుకోవడం కొనసాగినంత కాలం వాహనాల ధర అధికస్థాయి లోనే ఉంటాయి. బ్యాటరీలు దేశీయంగా తయారీకి అవసరమైన సాంకేతికతను అందిపుచ్చుకొని ప్రభావశీలంగా ఎదగకపోతే పెట్రో లియం దిగుమతులతో భవిష్యత్తులో ద్రవ్యోల్బణం పెరుగుదల ఊహించని రీతిగా ఉండవచ్చు. మనదేశం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆరోగ్యరంగంలో కోట్లపెట్టుబడులు పెట్టి సామాన్యులకు సైతం మంచి వైద్యం అందించడంలో ఎంతో విజయం సాధించింది. అభివృద్ధిచెందిన దేశాలతో పోల్చినప్పుడు మెడికల్ టెక్నాలజీ, వైద్యపరికరాలలో స్వాలంబన విషయంలో మనమెంతో వెనుకబడిపోయాం. సింగపూర్, జపాన్, జర్మనీ వంటి దేశాలలో కృత్రిమ మేధా, రోబోటిక్స్‌ను ఉపయోగించి సంక్లిష్ట శాస్త్రచికిత్సలు చేస్తుంటే దేశంలో గ్రామీణ, పేద, మధ్యతరగతి ప్రజలకు రోగనిర్ధారణ పరీక్షలకై వేలకు వేల రూపాయలు ఖర్చు పెట్టుకుని ప్రైవేట్ వైద్యశాలలను పోషిస్తున్నారు. దీనికి కారణంగా వ్యవస్థీకృత వైఫల్యమే. ఆధునిక సాంకేతికతతో ఈ వైఫల్యాలను అధిగమించవచ్చు. ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రతివైద్య పరికరానికి ఒక గుర్తింపు నెంబరుతోపాటు బార్కోడుతో ట్యాగ్ చేయాలి. ఆస్పత్రులలోని పరికరాలన్నింటిని క్రిటికల్, నాన్ క్రిటికల్‌గా రెండు విభాగాలుగా చేయాలి. క్రిటికల్ పరికరాలను 24 గంటల్లో నాన్ క్రిటికల్ పరికరాలను ఏడు రోజుల్లోగా మరమ్మతులు పూర్తి చేయాల్సిందిగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఖరారు చేయాలి. వైద్యపరికరాల నిర్వహణకు ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందించి డాష్‌బోర్డును ఏర్పాటు చేయాలి. యాప్‌లో ప్రతి ఆస్పత్రికి ఒక లాగిన్ కేటా యించాలి. దేశం ఎదుర్కొనే మరో సంక్షోభం అడవుల విస్తీర్ణం తరిగిపోవడం. భారత అటవీసర్వే నివేదిక 2021 ప్రకారం దేశం అడవుల విస్తీర్ణం 80.9 మిలియన్ హెక్టార్లు. ఇది దేశ భౌగోళిక విస్తీర్ణంలో 24.62శాతం మాత్రమే. అడవులు అంతరించిపోవడా నికి ప్రధానకారణం కార్చిచ్చులు. వాతావరణంలో మార్పుల మూలంగా అడవుల్లో కార్చిచ్చులు ఏర్పడి లక్షల ఎకరాల అడవిని ప్రపంచవ్యాప్తంగా దహించి వేస్తున్నాయి. మంటలు ఆర్పడం అంత సులభం కాకపోవచ్చు. అయినప్పటికీ ప్రాథమిక స్థాయిలో సాంకేతికత, కనెక్టివిటీతో మంటలను నియంత్రించవచ్చు. ఇలా ఎన్నిస్థానిక, జాతీయ సంక్షోభాలనైనా సాంకేతికత అనుసంధానంతో పరిష్కరించవచ్చు. అందుకు కావలసినది నిపుణులైన శ్రామికశక్తి నాణ్యమైన ఆధునిక సాంకేతికపరికరాలు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారతదేశంలో శ్రామిక శక్తివాటా 68 శాతం. అభివృద్ధి చెందిన దేశాలైన చైనా, అమెరికా, జపాన్, బ్రిటన్ వంటి దేశాలతోపోలిస్తే మనదేశ శ్రామిక శక్తి అగ్రస్థానంలో ఉంది. అయితే నిపుణులైన కార్మికులు మూడుశాతం మాత్రమే. ఒక యేడాదిలో వివిధ కోర్సుల్లో చదువు పూర్తి చేసుకుని కళాశాల ఉంచి బయటపడుతున్న వారి సంఖ్య సుమారు 2.5 కోట్లమంది. ఇందులో 70వేల మంది మాత్రమే ఉద్యోగాలు లభించి జీవితంలో స్థిరపడుతున్నారు. మిగిలిన 1.8 కోట్ల మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఇలా ప్రతి సంవత్సరం నిరుద్యోగలు సంఖ్య పెరుగుతూపోతే సహజ వనరులపై ఒత్తిడి పెరిగి జనాభా విపత్తుగా మారుతుంది. ఇటువంటి పరిస్థితి రాకుండా ప్రాథమిక పాఠశాల నుంచి ఆధునిక ఆర్థిక వ్యవస్థకు అవసరమైన నైపుణ్యాలు అందించగల పాఠ్య ప్రణాళికను రూపొందించాలి. మాధ్యమికస్థాయి నుంచి పాఠశాలలు పరిశ్రమల మధ్యసమన్వయం పెరిగి విద్యార్థులకు ఇంటర్నర్షిప్ ఇచ్చి పరిశ్రమలకు అవసరమైన శిక్షణను అందచేయాలి. ఉన్నత విద్యాసంస్థలలో ఇన్నోవేషన్ లాబ్స్‌సంఖ్య భారీగా పెరగాలి. 5జి టెక్నాలజీ సేవలు దేశ ప్రజలకు అందుబాటులోకివచ్చిన తర్వాత కూడా ప్రభుత్వపాఠశాలల్లో సుద్దముక్క, నల్లబల్ల విద్యాబోధన స్థానంలో ఇంటరాక్టివ్ స్మార్ట్ బోర్డర్స్ టీచింగ్ రావాలి. మార్కులు, ర్యాంకులు చట్రంలో ఇరుక్కుపోయిన మనవిద్యావ్యవస్థలో విద్యార్థులు నవతరం వైజ్ఞానం స్పృహను పెంపొందించే శిష్టగురువులను ప్రభుత్వం నియమించాలి. విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వాన్ని సృజనాత్మకతను పెంచి నైపుణ్యాలను నేర్పించే పాఠ్య ప్రణాళికలను రూపొందించుకోవాలి. దేశానికి మొత్తంజనాభాలో 20సంవత్సరాలు నిండిన వారు 42 శాతానికపైగా ఉన్నారు. వీరందరికీ అవసరమైన నైపుణ్యాలను నేర్పికార్మిక శక్తిగా తీర్చిదిద్దే బాధ్యత జాతీయనైపుణ్య అభివృద్ధిసంస్థ తీసుకోవాలి. అప్పుడే భారత యువత సాంకేతిక విజ్ఞాన రంగంలోనవీన విప్లవం సృష్టిస్తుంది. ●

# వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

ఆదాయం 14 లక్షల 69 వేల 195 రూపాయలు

7 లో..





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## పాలీసెట్ ఫలితాలలో ఆదిత్య విద్యార్థి

# 'స్టేట్ ఫస్ట్'



కాకినాడ బ్యూరో మే 20 (ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నికల్ ఎంట్రన్స్ పరీక్షా ఫలితాల్లో కాకినాడ జిల్లా ఆదిత్య స్కూల్ విద్యార్థి గోనెల్ల శ్రీరామ శశాంత్ 120/120 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ ను సాధించారని డైరెక్టర్ శృతి రెడ్డి తెలిపారు.యర్రా లక్ష్మీ కీర్తన 119 మార్కులతో 16వ ర్యాంకును, అందె శివ కార్తీక్ 119 మార్కులతో 16వ ర్యాంకును, కంచర్ల సాయి శ్రీహిత 119 మార్కులతో 25వ ర్యాంకును, కొవ్వూరి ప్రసన్న కుమార్ 119 మార్కులతో 25వ ర్యాంకును, గొల్లపల్లి లోషిని119 మార్కులతో 37వ ర్యాంకును, కాకి అనన్య 119 మార్కులతో 37వ ర్యాంకును, తంగెళ్ల సాత్విక్ 139 మార్కులతో 37వ ర్యాంకును, ఎస్ లోహిత కిరణ్ 118 మార్కులతో 51 వ ర్యాంకును, 100 లోపు 16 ర్యాంకులను, 500 లోపు 77 ర్యాంకులు, వెయ్యి లోపు 184 ర్యాంకులు

- మిగతా 6లో..



## సుస్థిర అభివృద్ధిలో సచివాలయ సిబ్బంది

# పాత్ర కీలకం

• కలెక్టర్ హిమాన్షు శుక్లా

**అమలాపురం కలెక్టరేట్, మే 20, ప్రభాతవార్త :** సుస్థిర అభివృద్ధి అమలులో క్షేత్రస్థాయి వివరాలు అవసరమని, దానికి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముమ్మిడివరం అర్బన్, రూరల్ మండలాల గ్రామ వార్డు సచివాలయ వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం

- తరువాయి 6లో..

## పాలీసెట్ ఫలితాలలో

# "తిరుమల" ప్రభంజనం

- ఫలితాల్లో ఓ సువర్ణాధ్యాయం
- రాష్ట్రస్థాయిలో 11 మందికి స్టేట్ ఫస్ట్ ర్యాంకులు
- 14 మందికి టాప్ ఫిఫ్టీలో 25 ర్యాంకులు
- టాప్ 100 లో 32 ర్యాంకులు
- వెల్లడించిన తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు



**రాజమహేంద్రవరం బ్యూరో, మే20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ( పాలిసెట్ ) పరీక్ష ఫలితాల్లో " తిరుమల కళాశాల" సువర్ణాధ్యాయాన్ని లిఖించుకుంది. ర్యాంకుల పంటను మారుమోగిస్తూ ప్రభంజనం సృష్టించింది. రాజమహేంద్రవరం లోని తమ తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో 11 మంది 120/120 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకును సాధించారని, 14 మంది 119/120 మార్కులు సాధించారని, టాప్ 50 లో 25 ర్యాంకులను, టాప్ 100 లో 32 ర్యాంకులతో అత్యుత్తమ ఫలితాలు సాధించారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. పి. గేయ శ్రీ సాయి హర్షిత్, ఏ. కృష్ణ సాహిత్, యు. జితు కౌముది, కె.వెంకట రామ వినీష్, డి. రూపిక, ఎస్. గౌతమ్, కె. యశ్వంత్ సాత్విక్, డి, ఆశిష్, సాయి శ్రీకర్, జి. గీతిక, వి. తేజశ్రీ, కె.శంకర్ మానిక్ లు స్టేట్ 1వ ర్యాంకును,

- మిగతా 6లో..




## ముఖ్యమంత్రి జిల్లా పర్యటన కార్యక్రమం అధికారులు

# నిబద్ధతతో నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ మాధవీలత

**రాజమహేంద్రవరం బ్యూరో మే 20, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మే 24 న జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అధికారులకు వారికి కేటాయించిన విధులు నిబద్ధత తో నిర్వహించాలని జిల్లా కలెక్టరు డా. కే. మాధవీలత పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి విఘాతాలకు తావులేకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటన పై ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టరు జాయింట్ కలెక్టరు తేజ్ భరత్ తో కలసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కొవ్వూరు పట్టణంలో నిర్వహించ నున్న "జగనన్న విద్యా దీవెన" రాష్ట్ర స్థాయి వేడుకల్లో పాల్గొంటారన్నారు. సీయం పర్యటనకు సంబందించి వివిధ అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో తమ కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి సంఘటనలు జరిగేందుకు తావులేకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో శాఖల మధ్య సమన్వయం చేసుకొవాలని అన్నారు. వేసవిని కారణంగా ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని అందుకు తగిన విధంగా త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ముందస్తుగా ఏర్పాటు చేసుకోవల్సి ఉంటుందని మాధవీలత అన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు, విద్యార్థులకు, ప్రతి ఒక్కరికీ తగిన విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. సమయం తక్కువుగా ఉన్నందున అధికారులు వారికి

- తరువాయి 6లో..

## పర్యావరణాన్ని కాపాడుకునేందుకు

## ఎలక్ట్రిక్ వాహనాలు

# వినియోగించాలి

జిల్లా కలెక్టరు డా.కృతికాశుక్లా



**కాకినాడ బ్యూరో మే 20, ప్రభాత వార్త :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాకినాడ పట్టణ ప్రజలు ఎక్కువమంది ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించడం ద్వారా కాలుష్య రహిత నగరంగా కాకినాడను తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టరు డా.కృతికాశుక్లా పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కాకినాడ కలెక్టరు కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ నూతన, పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (ఎన్ఆర్ఈడీసీఏపీ-నెడ్ క్యాప్) ఆధ్వర్యంలో గో ఎలక్ట్రిక్- గో గ్రీన్ నినాదాంతో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వాహనాల ప్రదర్శనను జిల్లా కలెక్టరు, జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ, జిల్లా నేడ్ క్యాప్ అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాల్స్ లో ఏర్పాటుచేసిన టూవీలర్, ఫోర్ వీలర్, సైకిల్ ఎలక్ట్రిక్ వాహనాలను కలెక్టరు పరిశీలించి, విద్యుత్ తో వాహనాల చార్జింగ్ విధానం, ధర, వాహనాల వినియోగం వంటి వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు శు క్లా మాట్లాడుతూ మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా కాకినాడ కలెక్టరు కార్యాలయ ఆవరణంలో ఎలక్ట్రిక్ వాహనాలు ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవడంతో పాటు విద్యుత్ ఆదా, కాలుష్యాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కాకినాడ పట్టణ

- తరువాయి 6లో..



## ఆపరేషన్


# గంజాయి

**అయినవిల్లి, మే 20 ( ప్రభాత వార్త ) :** సాగు, రవాణాపై నిషేధం ఉన్నా.. గుట్టుచప్పుడు కాకుండా గంజాయి తరలుతూనే ఉంది. నిఘాలోపం, నిర్లక్ష్యం కారణంగా అక్రమ రవాణా సాగుతూనే ఉంది. గంజాయి సాగు, రవాణా చట్టరీత్యా నేరం. ప్రభుత్వం నిషేధించినా%ాె% రవాణా గుట్టుచప్పుడు కాకుండా సాగుతూనే ఉంది. నిఘా, తనిఖీల లోపంతో దళారులకు రూ.లక్షల వ్యాపారం కలిసొచ్చేలా చేస్తోంది. ఇంటర్, డిగ్రీ చదువుతున్న యువతే లక్ష్యంగా ఎండు గంజాయి ప్యాకెట్లు విచ్చలవిడిగా సరఫరా చేస్తూ అమాయకులను మత్తు రొంపిలోకి దించుతున్నారు. బానిసలుగా చేసి వారితో

- తరువాయి 6లో..

# ఉపాధి పనుల్లో మాయాజాలం

- తనిఖీల్లో బయటపడుతున్న భాగోతాలు
- కూలీల నోటికి తాళాలు
- బహిర్గతం కాకుండా అధికారులు జాగ్రత్తలు



**అమలాపురం రూరల్, మే 20, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలంలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో ఆ పథకం అధికారులు మాయాజాలం ప్రదర్శించారు. గ్రామస్థాయిల్లో జరుగుతున్న సామాజిక తనిఖీల్లో ఈ భాగోతాలు ఒక్కొక్కటిగా బడిపడుతున్నాయి. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవ అన్న చందాన పని చేయకపోయినా సరే చేసినట్లుగా ఫోటోలు సృష్టిస్తున్నట్లు తనిఖీల్లో బహిర్గతమౌతున్నాయి. కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు ఇచ్చిన ఫోటోల ఆధారంగా సామాజిక తనిఖీ బృదం అధికారులు సంఘటన స్థలాలకు వెళుతుంటే ఆ ప్రాంతంలో పనిచేసినట్లుగా ఆధారాలు లభించడం లేదు. ఇదేమిటని తనిఖీ అధికారులు అడుగుతుంటే పనులు చేసాం...ఇవిగో ఫోటోలు.. ఈ ఫోటోలే

- తరువాయి 6లో..

## ఉపాధి కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించాలి

### ఎంపీపీ దొమ్మేటి

**అంబాజీపేట, మే 20, ప్రభాతవార్త :** వేసవికాలం దృశ్యా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అడిగిన కూలీలందరకి పనులు కల్పించాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని ఇసుకపూడిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీఓ ఎ.శ్రీ వెంకటకృష్ణ తో కలిసి శనివారం పరిశీలించారు.ప్రభుత్వం మంజూరు చేసిన గుర్తింపు కార్డులను ఉపాధి కూలీలకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వేసవిలో కూలీలు తగు జాగ్రత్తలు పాటిస్తూ పనులు చేసుకోవాలన్నారు. పనులు జరిగే ప్రాంతంలో నీడను కల్పించేందుకు టెంట్,త్రాగునీరు, ఫస్ట్ఎయిడ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. అడిగిన వారందరికీ పనులు కల్పించాలని ఏపీ ఓకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తరపట్ల మోహన్ సింగ్ బాబురావు, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ కె.ఎస్.గంగాధర్, మేట్లు పాల్గొన్నారు.

## పాలీసెట్ ఫలితాలలో ఆదిత్య విద్యార్థి 'స్టేట్ ఫస్ట్'

సాధించారని తెలిపారు. పాలీసెట్ పరీక్ష ఫలితాలలో ప్రతి ఏడాది రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం ఆదిత్యకు ఒక ఆనవాయితీ అని ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్ కె దీపక్ రెడ్డి తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను విజయానికి కారణం ఉపాధ్యాయులను ఆదిత్యవిద్యా సంస్థల చైర్మన్ ఎన్ శేషారెడ్డి, డైరెక్టర్ ఎస్ రాఘవరెడ్డి, ఆదిత్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ మొయినా, శ్రీనగర్ స్కూల్ ప్రిన్సిపాల్ టి రమేష్, ఆదిత్య స్కూల్స్ ప్రిన్సిపాల్స్ ను అభినందించారు.

## పాలీసెట్ ఫలితాలలో "తిరుమల" ప్రభంజనం

కె. అభినవ్, పి. శరత్ సంతోష్, కె.వి.ఆర్ ఎం. ఫణీంద్ర, కె ఎస్ పాల్ రెడ్డిలు స్టేట్ 16వ ర్యాంకును , కె. సాయి సృజన, ఎల్. దర్శన్, సిహెచ్ సాయి కేశవ్ రామ్, టీబి.రుత్విక్ రాజు, ఎల్. అభిషేక్, కె. యశ్వంత్ రాజలు స్టేట్ 25వ ర్యాంకును, టి. సాహిత్, ఎన్ ఎస్ ఎస్ చంద్ర హనుమాన్, కె. ప్రణీత్, డీకే రామ్. కిరీటి స్టేట్ 37వ ర్యాంకును సాధించారని ఆయన తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ సరోజినీ దేవి, అకడమిక్ డైరెక్టర్ జి. సతీష్ బాబు, ప్రిన్సిపల్ వి. శ్రీహరి లతో కలిసి ఆయన అభినందించారు.

## ముఖ్యమంత్రి జిల్లా పర్యటన కార్యక్రమం అధికారులు నిబద్ధతతో నిర్వహించాలి

కేటాయించిన విధులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అధికారులకు ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటనకు సంబందించి గత అనుభవం ఉందని అందుకు తగ్గట్టుగా భాద్యతతో విధులు నిర్వహిస్తు విజయవంతం చేయాలన్నారు. ఈ పర్యటనలో హెలీప్యాడ్ నుండి సభా వేధిక వరకు రోడ్ షో లోను, సభా వేధిక వద్ద గ్యాలరీల లో ప్రజలు, విద్యార్థులు, అధికారులకు, వాటర్ ప్యాకెట్స్, అల్పాహారం, మెడికల్ క్యాంపులు ద్వారా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సిద్ధం చేయాలన్నారు. బహిరంగ సభకు పెద్ద ఎత్తున యువత హాజరవుతారని అందుకు తగిన జాగ్రత్తలు అవసరం అన్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్ భరత్, డి ఆర్వో జీ. నరసింహులు, జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారిణి, జ్యోతి, బీసీ వెల్ఫేర్ అధికారి, రమేష్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సందీప్, పీడీ డ్వామా జివిఎస్. రామగోపాల్, ఇతర అధికారులు, కళాశాల ప్రిన్స్ పాల్స్ తదితరులు పాల్గొన్నారు.

### సుస్థిర అభివృద్ధిలో సచివాలయ

## సిబ్బంది పాత్ర కీలకం

### - కలెక్టర్ హిమాన్షు శుక్లా

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఆ లక్ష్యాలను అందుకోవాలంటే క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన డేటా అవసరమన్నారు. డేటా అందుబాటులో ఉంటేనే ప్రభుత్వాలు దానికి తగ్గ పాలసీలు చేయగలవని తద్వారా లక్ష్యాలను త్వరితగతిన అందుకోగలమన్నారు. జిల్లాను ఆరోగ్యవంతంగా మార్చేందుకు విద్యా, ఆరోగ్యం, సంక్షేమం, ఐసిడిఎస్ శాఖలు సమిష్టి గా పనిచేయాలన్నారు. 0-5 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఆధార్ నమోదు చేసుకునేలా వారి తల్లిదండ్రులను ప్రోత్సహించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. గ్రామ వార్డు సచివాలయంలోని వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లు, వాలంటీర్ల సహాయంతో ఖచ్చితమైన డేటా సేకరించడం ద్వారా సుస్థిరాభివృద్ధి సాధించ వచ్చునని కలెక్టర్ శుక్లా అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయ నోడల్ అధికారి భీమేశ్వర్, ముమ్మిడివరం ఎంపీడీవో ఏఎన్ శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ జి లోవరాజు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించాలి

ప్రజలు ఎక్కువమంది ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించడం ద్వారా కాలుష్య రహిత నగరంగా కాకినాడను తీర్చిదిద్దేందుకు అవకాశం ఉందన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ ఉద్యోగులకు సులభ వాయిదాల పద్ధతిలో ఎలక్ట్రిక్ వాహనాలు తీసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేటి నుంచి జూన్ నెల 05 వరకు జిల్లాలో చాలా ప్రాంతాల్లో ఇటువంటి ఎలక్ట్రిక్ వాహనాల ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రాముఖ్యంగా పర్యావరణను కాపాడుకునే విధంగా జిల్లాలో అన్ని శాఖలను భాగస్వామ్యం చేస్తూ ముఖ్య అంశాలైన పర్యావరణం, విద్యుత్, నీరు, బీచ్ క్లీనింగ్ వంటి అంశాలపై ప్రతిరోజూ నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రజలు అందరు భాగస్వామ్యం కావాలని కలెక్టరు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇంచార్జ్ డీఆర్వో కె.శ్రీరమణి, జిల్లా నెడ్ క్యాప్ డీఎం. జీ. సత్యనారాయణ, ఈఈ పీ. పాండురంగారావు, డెవలప్మెంట్ అధికారులు ఉదయ్, శివ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో మాయాజాలం

మీకు ఆధారం అంటూ తనిఖీ అధికారులను నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే మస్తర్లలో కూలీల సంతకాలు లేకుండానే వారికి నగదు పంపిణీ చేసినట్లు తనిఖీ బృందం సభ్యులు గుర్తించారు. 2022 ఏప్రిల్1 నుండి 2023 మార్చి 3వ తేదీ వరకు అమలాపురం రూరల్ మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులను తనిఖీ చేసేందుకు తనిఖీ బృందం సభ్యులు ఈనెల 10వ తేదీన అమలాపురం వచ్చారు. అయితే ఆ పనులకు సంబంధించిన రికార్డులను తనిఖీ బృందం అధికారులకు అమలాపురం ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు అందించలేదు. దాంతో తనిఖీ బృందం అధికారులు వారం రోజులపాటు వేచి చూడాల్సి వచ్చింది. ఇంతలో తమకు అనుకూలంగా రికార్డులు తయారు చేసుకున్నారో ఏమోగాని 16వ తేదీన పనులకు సంబంధించిన రికార్డులను తనిఖీ బృందం సభ్యులకు అందజేశారు. దాంతో వారు 16వ తేదీ నుండి గ్రామాల్లో పర్యటించి ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులపై గ్రామస్థాయి తనిఖీలు చేపట్టారు. ఇందుపల్లి గ్రామంలో 38 పనులు చేయగా అందులో సుమారు 20 పనులు కనిపించలేదు. కానీ ఆ పనులు చేసినట్లుగా ఫోటోలను తనిఖీ బృందం సభ్యులకు అందజేశారు. రూ 11లక్షల రూపాయల పనులు కనిపించకపోవడంపై తనిఖీ బృందం సభ్యులు ఆలోచనలో పడ్డారు. అలాగే అదే గ్రామంలో డిజిటల్ లైబ్రరీ కోసం 349 సిమెంట్ బస్తాలు ఖర్చు చేసినట్లు రికార్డుల్లో చూపించారు. కానీ అక్కడ ఒక బస్తా పని కూడా చేయలేదు. దాంతో కంగుతిన్న అధికారులు ఆరా తీస్తే పేరూరు గ్రామ సచివాలయానికి తీసుకువెళ్లామంటూ తప్పించుకునే ప్రయత్నం చేశారు. తీగలాగితే డొంక కదిలిందన్న చందాన ఇలా ప్రతీ గ్రామంలోనూ మాయజాలం సృష్టించినట్లు తనిఖీ బృందం సభ్యులు గుర్తిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఏఒక్కరికి వంద రోజులు పని దినాలు కల్పించినట్లు కనిపించలేదు. దానికి తోడు పనికి తగ్గ వేతనం కూడా ఇవ్వలేనట్లు తెలుస్తుంది. అయితే ఈ విషయాలు బయటకు రాకుండా కూలీల నోటికి తాళాలు వేస్తున్నట్లు తనిఖీ అధికారులు గుర్తించారు. ఉపాధి హామీ పథకం పనుల్లో జరిగిన భాగోతాలు బయటికి పొక్కకుండ ఉపాధి హామీ పథకం అధికారులు కూడా అందుకు తగ్గట్టుగా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం.

# ఆపరేషన్ గంజాయి

వ్యాపారాన్ని వృద్ధి చేస్తున్నారు. ఫలితంగా గంజాయి మూలంగా అభం శుభం తెలియని అమాయకుల జీవితాలు రోడ్డున పడుతున్నాయి. మహారాష్ట్ర, ఆంధ్ర, కర్ణాటక నుంచి ఇబ్బడిముబ్బడిగా గ్రామీణ ప్రాంతాలకు గంజాయి సరఫరా జరుగుతోంది. గుట్టుచప్పుడు కాకుండా అంబేద్కర్ కోనసీమ జిల్లాలోకి అక్రమ వ్యాపారం చొచ్చుకెళ్తుండగా గంజాయి సాగు సైతం వెలుగు చూస్తున్నది. జిల్లాలో అబ్కారీ, పోలీసుల సమన్వయం లేమితో ప్రణాళిక పక్కాగా అమలు కావడం లేదు. జిల్లాలో కొంతకాలంగా విచ్చలవిడిగా గంజా యి రవాణా జరుగుతున్నది.

ఇందుకు అప్పుడప్పుడు నమోదైన కేసులే నిదర్శనంగా నిలుస్తున్నాయి. కిలోల గంజాయి పట్టుబడినట్లుగా పోలీసుల లెక్కలు వెల్లడిస్తున్నాయి. తాజాగా గంజాయిపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు రెగ్యులర్ విధులతో పాటు గంజాయి సాగుపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు పోలీసులు సన్నద్ధం కావాల్సి ఉంది. జిల్లాలో పి.గన్నవరం , అమలాపురం, ముమ్మిడివరం, కొత్తపేట నియోజకవర్గాల్లోనే అత్యధికంగా గంజాయి స్థావరాలు నెలకొన్నాయి. అప్పుడప్పుడు అబ్కారీ, సివిల్ పోలీసుల దాడుల్లో ఈ విషయం వెలుగు చూస్తోంది. గంజాయి అక్రమ రవాణా, సాగుపై పోలీసులు తూతూ మంత్రంగానే చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ క్షేత్ర స్థాయిలో దాడులకు ప్రణాళికలు సిద్ధం చేయకపోవడం విస్తుగొల్పుతున్నది.జిల్లాలో పలు ప్రాంతాల్లో గుట్కా నిల్వలను పట్టుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు తనిఖీలు చేపట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

ఎక్సైజ్, పోలీసు శాఖల మధ్య సమన్వయ లోపంతో ప్రభుత్వం నిర్దేశించుకున్న భారీ లక్ష్యం నీరుగారుతున్నట్లుగా కనిపిస్తోంది. ఓ వైపు ఎక్సైజ్, మరోవైపు పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేపడుతున్నారు. వరుసగా దాడులు నిర్వహిస్తూ నిషేధిత పదార్థాలతో పాటు గంజాయి రవాణాపై పకడ్బందీ నిఘాను పెట్టారు.గంజాయి అక్రమ దందాపై పోలీసులు, అబ్కారీ శాఖలు సమన్వయంతో పని చేస్తే కట్టడి చేయడం సులువైన ప్రక్రియే. క్షేత్రస్థాయిలో సివిల్ పోలీసులు, ఎక్సైజ్ సిబ్బందికి మధ్య సమన్వయలేమితో స్మగ్లర్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. పేరు మోసిన దుండగులైతే ఒకడుగు ముందుకేసి ప్రత్యక్షంగా ఖాకీలతో సంబంధాలు సైతం పెట్టుకున్నట్లుగా ఉభయ జిల్లాల్లో పలువురిపై ఆరోపణలున్నాయి. చూసీచూడనట్లుగా సంబంధిత అధికారులు వ్యవహరించడంతో గంజాయి రవాణా మొదలైనట్లు తెలుస్తోంది. ప్రభుత్వం కఠిన ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో అబ్కారీ, పోలీసు శాఖలు నేరుగా క్షేత్ర స్థాయి లో విస్తృతంగా పర్యటిస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

### ధర్మవరం నంది రామాలయం వద్ద వేడుక
### భారీ కేకు కట్ చేసిన తెదేపా నేత ముదునూరి మురళి రాజు



**ప్రత్తిపాడు మే 20 ప్రభాతవార్త:** యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకను పురస్కరించుకొని ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలోని ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించారు.రాజమండ్రి రోడ్ లో నంది వీధి రామాలయం వద్ద ప్రముఖ సినీనటులు యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు అభిమానుల కోలాహలం తీన్మార్ డాన్స్ లు భారీ మందు గుండు మధ్య ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను ముఖ్యఅతిథిగా మాజీ డిసిసిబి డైరెక్టర్ ముదునూరి మురళీకృష్ణమరాజు భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. ధర్మవరం గ్రామ జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదునూరి మురళీ కృష్ణంరాజు పాల్గొని మాట్లాడారు. జూనియర్ ఎన్టీఆర్ గొప్ప నటుడు అని అటువంటి వ్యక్తి జన్మదిన వేడుకలు జరపడం చాలా ఆనందంగా ఉందని మురళి రాజు పేర్కొన్నారు. ముందుగా ఉదయం 8 గంటలకు థియేటర్స్ లో సింహాద్రి స్పెషల్ ప్రీమియర్ షో ప్రదర్శించారు. ఈ షో అధ్యంతం అభిమానుల కేరింతలు, డాన్సులు, పూల వర్షం కురిపిస్తూ సాగింది. అనంతరం ధర్మవరం గ్రామంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఈ వేడుకలు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుణ్యమంతుల కామరాజు, మాజీ ఎంపీటీసీ కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, కొప్పుల చిన్న తదితరులు అభిమానులకు స్వీట్లు,కేక్ లు , పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ తాతకు తగ్గ మనవడిగా ఒక సినీ హీరోగా తెలుగు ప్రజలను అలరిస్తున్న మా అభిమాన నటుడు జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లో కూడా వచ్చి తాత సీనియర్ ఎన్టీఆర్ పేరు నిలబెట్టాలని కోరుకుంటున్నాం అన్నారు. అధిక సంఖ్యలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మండపేటను పీడిస్తున్న ట్రాఫిక్ సమస్య..

### ప్రధాన రోడ్లలో ఇష్టానుసారం వాహనాలు
### బైపాస్ రోడ్డు, పట్టణంలో ఉన్న రహదారి నుండే లారీలు
### ఇబ్బంది పడుతున్న ప్రజలు ప్రయాణికులు
### పోలీసులు దృష్టి సారించాలని కోరుతున్న పట్టణ ప్రజలు..



**రాజమండ్రి రూరల్ మే 20, ప్రభాత వార్త :** మండపేట పట్టణం ట్రాఫిక్ వలయంలో చిక్కుకుని పట్టణ ప్రజలను పట్టి పీడిస్తోంది. గత కొంత కాలంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య వేధిస్తూ ప్రయాణికులకు వాహన దారులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. కేపీ రోడ్డు, మెయిన్ రోడ్డు, వల్లూరి వారి వీధి, నాళంవారి వీధి తదితర ప్రాంతాలు నిత్యం ట్రాఫిక్ ఊబిలో పడి కొట్టి మిట్టాడుతున్నాయి. ఇక బైపాస్ రోడ్డు, ఏడిద రోడ్డు ప్రాంతాల్లో అయితే మరీ జటిలంగా మారింది. అదే విధంగా రాజారత్న జంక్షన్ చుట్టు పక్కల ప్రాంతాల్లో కూడా ఇదే సమస్య. ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్డు దాటాలంటే నిమిషాల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. షాపు యజమానులు, హోల్ సేల్ వ్యాపార సంస్థలు, ఆటోలు, చిల్లర వ్యాపారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా ప్రజలు చెబుతున్నారు. ఏడిద రోడ్డు, కేపి రోడ్డులో వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద, అలాగే బస్టాండ్ సమీపంలోని భక్తాంజనేయ స్వీట్ స్టాల్ వద్ద ప్రయాణికుల కోసం ఆటోలను ఎక్కువ సేపు నిలిపివేయడంతో ఆయా ప్రదేశాలలో నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. మండపేటలో బైపాస్ రోడ్డులో కొన్ని రవాణా వాహనాలు, లారీలు ఇతర పార్సిల్ వాహనాలు, ఇసుక లారీలు పట్టణంలో ఉన్న మెయిన్ రోడ్డు మీదగా వెళ్లడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తరచుగా తలెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే టౌన్ హాల్ బైపాస్ రోడ్డు మొత్తం వ్యాపారుల అడ్డాగా మారింది. ఏడిద రామచంద్రుడు కాలువ దగ్గర నుండి టౌన్ హాల్ మీదుగా పార్సిల్ ఆఫీస్ మలుపు, వాణీమహల్ జంక్షన్ వరకూ వ్యాపారులు ఆ రోడ్డును తమ ఇష్టానికి వాడుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లారీలు, రవాణా వాహనాలను రోడ్డుకు అడ్డంగా పెట్టి ఎగుమతి దిగుమతులు జరుపుకుంటూ దర్జాగా వ్యాపారం సాగిస్తున్నారని అంటున్నారు. ప్రజలు ప్రయాణికులు వాహన దారులు ఏమై పోతే మాకేంటి అన్న చందాన ఎంత మాత్రం పట్టించు కోకుండా ఇంచెక్క కార్యకలాపాలు సాగిస్తున్నారని పలువురు మండి పడుతున్నారు. దానికి తోడు ఇళ్ళ నిర్మాణాల సమయంలో కంకర ఇసుక ఇటుక తదితర సామగ్రి రోడ్డుకు అడ్డంగా పోసి పట్టించు కోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఆఫీస్ రోడ్డు కూడా పై వాటికి ఏమీ తీసి పోకుండా వుందని అంటున్నారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ముందు పార్క్ చేసిన వాహనాలు, మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అడ్డంగా పార్క్ చేస్తున్న ఆటోల వల్ల సైకిల్ మోటారు సైకిళ్ల కూడా తప్పించుకుని వెళ్లాల్సిన దుస్థితి దాపురించిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టౌన్ హాల్ ఎదురుగా ఉన్న సిమెంట్ కొట్టు వద్ద మరీ దారుణంగా ఉంటుందని జనం గగ్గోలు పెడుతున్నారు. పెద్ద పెద్ద సిమెంట్ లారీలు, షాపుకు సంబంధించిన వాహనాలు సమయం సందర్భం చూడకుండా పగలంతా అడ్డంగా పెట్టి తమ వ్యాపారాలు చేసుకుంటున్నారని చెబుతున్నారు. కపిలేశ్వరపురం రోడ్డు పేరుకు పెద్దదైనా ఎప్పుడు చూసినా ఇరుకు సందుల్లో ప్రయాణం చేసిన అనుభూతిని కలిగిస్తోందంటున్నారు. వేగుళ్ళ వీర్రాజు విగ్రహం ఎదురుగా అరటి పండ్లు వ్యాపారులు రోడ్డుకు అడ్డంగా తోపుడు బండ్లు పెట్టి బస్సులు, లారీలు ఇతర చిన్నా చితకా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారని పేర్కొంటున్నారు. వల్లూరి వారి వీధిలో సాయంత్రం అయ్యే సరికి మనిషి తప్పు కోవడానికి కూడా ఖాళీ ఉండడం లేదు. ఓ పక్క ఆటోలు మరో పక్క పాస్ట్ ఫుడ్ తినడానికి వచ్చే ద్విచక్ర వాహనాలు రోడ్డంతా ఆక్రమించి పార్క్ చేయడంతో ట్రాఫిక్ నిలిచి పోతోందని, అలాగే సాయి జిరాక్స్ వద్ద కూడా చాలా ఇబ్బందికరంగా ఉంటుందని రావులపేట వాసులు చెబుతున్నారు. ఏడిద రోడ్డులో వుండే పరిశ్రమల యాజమాన్యం తమ తమ కార్లలో గతంలో కమ్మ సంఘం దగ్గర నుండి ఏడిద రోడ్డు వెంట నిశ్చింతగా ప్రయాణం చేసేవారు. కానీ ఇప్పుడు ట్రాఫిక్ సమస్య జటిలంగా మారడంతో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, మాధవిబాబు, కుమార్ బాబు వంటి బడా బాబులు సైతం ఆ దారికి గుడ్ బై చెప్పి టౌన్ హాల్ రోడ్డు గుండా ప్రయాణం చేస్తున్నారు. ఇది కూడా ఇంచు మించు అలాగే మారడంతో ఏం చేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడింది. గతంలో మున్సిపల్ , పోలీసు శాఖల సమన్వయంతో ట్రాఫిక్ నిబంధనలు అమలు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసేవారు. కానీ, నేడు అలాంటి చర్యలు ఎక్కడా కానరావడం లేదని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ , పోలీసు అధికారులు స్పందించి ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన సమీక్షలు జరిపి పట్టణాన్ని ట్రాఫిక్ సమస్య నుండి విముక్తి కలిగించాలని ప్రజలు కోరుతున్నారు.

# చంద్రబాబు దిగజారుడు వ్యాఖ్యలు మానుకోవాలి

### జగన్ పాలన చూసి ఓర్వలేక పోతున్నారు.. ప్రతిపక్ష నేత బాబుపై ఎమ్మెల్సీ తోట మండిపాటు



**రాజమండ్రి రూరల్ మే 20, ప్రభాత వార్త :** ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు దిగజారుడు వ్యాఖ్యలు మానుకోవాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఘాటుగా స్పందించారు. ప్రజల కోసం పనిచేస్తున్న తమ నాయకుడు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన చూసి చంద్రబాబు ఓర్వలేక పోతున్నారని మండి పడ్డారు. మోసపూరిత వాగ్దానాలతో రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టి గద్దె నెక్కాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రజలన్నీ గమనిస్తున్నారని బాబు ఎన్ని ఎత్తులు వేసినా ఆ పప్పులు ఉడకవన్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేటలో 13వ వార్డులో రెండవ రోజు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. మద్యం విషయంలో మహిళల్ని ఆకట్టు కోవాలనే ఉద్దేశంతో దిగజారి మాట్లాడారని బాబుపై ధ్వజమెత్తారు. తన హయాంలో మద్యం బాటిల్ రూ 60 నుండి 70 లు ఉండేదని జగన్ వచ్చాక ఒక్కో బాటిల్ పై రూ 250 లు పెంచి వసూలు చేస్తున్నారని అన్నారన్నారు. 14 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన బాబు మద్యాన్ని ప్రోత్సహించే విధంగా మాట్లాడడం తగదన్నారు. 7 పదుల వయసు పైబడినా బాబుకి ఇంకా పదవీ కాంక్ష పోలేదని ఎద్దేవా చేశారు. మద్యం రేట్లు తగ్గించేస్తానని చెబుతున్న బాబు తాగుబోతులను వీర తాగుబోతులుగా తయారు చేసి రోడ్ల మీదకు వదలడానికా అని నిలదీశారు. తాగేసి మహిళలను వేధించడానికా అని దుయ్యబట్టారు. తాగిన మైకంలో రోడ్ల మీదకు వచ్చి నేరాలు చేయమని ప్రోత్సహించడానికా బాబు మద్యం రేట్లు తగ్గిస్తామని చెబుతున్నదని ఆక్షేపించారు. ఇటువంటి తప్పుడు విధానాలతో బాబు ముందుకెళ్లడం పద్దతి కాదని ఖండించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ల కాలంలో భారత దేశంలో ఎవరూ ఊహించని విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో జగన్ పాలనా విధానాన్ని చూసిన మహిళలు నాలుగు దశాబ్దాల పరిపాలన కోరుకుంటున్నారని, గడప గడపకూ కార్యక్రమంలో ప్రజల ద్వారా ఈ విషయాలు బయట పడుతున్నాయని పేర్కొన్నారు. ఆయనను సీఎం చేయడానికి తమ వంతు సహకారంగా మండపేట నియోజక వర్గ ప్రజలు వైఎస్సార్సీపీకి ఓట్లు వేసి గెలిపించుకుంటామని హామీ ఇస్తున్నారన్నారు. అనంతరం వార్డులో పర్యటించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పిల్లి గనేశ్వరరావు, కౌన్సిలర్లు నీలం దుర్గమ్మ, శెట్టి కళ్యాణి, కొవ్వాడ బేబి, అమలదాసు లక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొప్పిరెడ్డి పద్మావతి, శెట్టిబలిజ సంఘం పట్టణ అధ్యక్షుడు పంపన శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు కుక్కల రామారావు, టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, జే సీఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్న బాబు, వైసీపీ నాయకులు పెంకే గంగాధర్, శీలం సత్యనారాయణ, వైసీపీ నాయకులు కార్యకర్తలు తోట అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబు వ్యాఖ్యలపై నిరసన ర్యాలీ



**మామిడికుదురు.మే20 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ళు లేనటువంటి పేద వారికి దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున ఇళ్ళ పట్టాలు ఇవ్వడంతో పాటు ఇళ్ళు నిర్మించే కార్యక్రమంలో భాగంగా అమరావతిలో50వేల మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వడానికి నిర్ణయించడంపై పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలను కించపరిచేలా మీకు ఇచ్చే సెంటు భూమి శవం పూడ్చడానికి సరిపోదంటూ టీడీపీ నేత చంద్రబాబు నాయుడు చేసిన అహంకార పూరిత వ్యాఖ్యలను ఖండిస్తూ రెండవరోజు పి.గన్నవరం నియోజకవర్గం మామిడికుదురు మండలం నగరం గ్రామంలో నిరసన ర్యాలీ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ముల రాము,ఉప సర్పంచ్ అన్వర్ తాహెర్ హుస్సేన్,యూవివి సత్యనారాయణ,ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి దుర్గాప్రసాద్,గెడ్డం వెంకటేశ్వరరావు కడలి శ్రీనివాస్,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పనపల్లి లో వాలంటీర్లకు సన్మానం



**మామిడికుదురు.మే20 ప్రభాతవార్త :** మామిడికుదురు మండలం అప్పనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వందనం కార్యక్రమంలో భాగంగా సచివాలయాలు 1,2 లో పనిచేస్తున్న వాలంటీర్లకు పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ప్రోత్సాహకాలు అందించి, సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాల్లో వాలంటీర్లు కష్టపడి పనిచేస్తున్నారని వారి కష్టాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వందనం కార్యక్రమం ద్వారా వారికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తున్నారన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ కె.వెంకటేశ్వరరావు,గెడ్డం కృష్ణమూర్తి,కుసుమ శ్రీధర్,గెడ్డం వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచ్ పిచ్చుక చిన్న, కడలి శ్రీనివాస్,వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ బాల బాలాజీ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**మామిడికుదురు.మే20 ప్రభాతవార్త :** అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామివారిని శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. దేవస్థానం నందు టిక్కెట్ల విక్రయం,లడ్డు ప్రసాద విక్రయం ద్వారా రూ.1,65,680లు,నిత్య అన్నదాన ట్రస్ట్ నకు రూ.80,638లు వెరసి మొత్తం ఆదాయం రూ.2,46,318లు వచ్చినట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు.స్వామివారిని 3,269 మంది దర్శించుకోగా వారిలో2,518 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారన్నారు.ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## జగ్గంపేటలో చలివేంద్రం ప్రారంభం



**జగ్గంపేట మే 20 ప్రభాతవార్త** స్థానిక కాకినాడ రోడ్ లోని బాలాజీ జ్యువెలర్స్ ఎదురుగా జగ్గంపేట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రంలో జగ్గంపేట గ్రామానికి చెందిన బోండా రామారావు జ్ఞాపకార్థం వారి కుమారులు బండా రాజేష్ శ్రీనివాసులు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట వాసవి క్లబ్ అధ్యక్షులు బొండాడ రాజేష్, జగ్గంపేట ఆర్యవైశ్య సంఘం నాయకులు బోండా వీరసత్య, బోండా రాజేష్, మానేపల్లి రామానుజ, కొత్త నాగ పండు తదితరులు పాల్గొన్నారు.

## పడిపోయి గాయపడిన బాలికమృతి

**అమలాపురం, మే19,ప్రభాతవార్త :** స్టానిక గాంధీ నగర్ లో శుక్రవారం పడిపోయి గాయపడిన మహిపాల వీధికి చెందిన జంగా లక్ష్మి జాహ్నవి (11) చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందింది.అమలాపురం లో 11 ఏళ్ల బాలిక మధ్యాహ్నం స్పృహ తప్పి పడిపోయింది. ఆమె ను స్థానిక కౌన్సిలర్ కొల్లాటి దుర్గా భాయి, జనసేన నాయకులు ఆకుల బుజ్జి లు గుర్తించి వెంటనే స్థానిక ఆసుపత్రి లో చేర్పించారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఆ బాలికను మెరుగైన చికిత్సకు కిమ్స్ హాస్పిటల్ తరలించారు. అయితే బాలిక కు రక్తస్రావం అధికం కావడంతో వున్నత వైద్యం కి తరలిస్తుండగా పరిస్థితి విషమించింది. ఈమేరకు పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మహిపాల వీధికి చెందిన ఈ బాలిక సైకిల్ మీద వెళుతూ చున్నీ చుట్టుకు పోవడంతో కింద పడిపోయి స్పృహ కోల్పోయింది.

## శ్రీ గోగులమ్మ అమ్మవారిని దర్శించుకున్న హోం మంత్రి

**చాగల్లు,మే20,ప్రభాత వార్త :** చాగల్లు మండలం ఊనగట్లలో కొలువైన గ్రామ దేవత శ్రీ గోగులమ్మ అమ్మవారిని రాష్ట్ర హోం,విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత శనివారం దర్శించుకున్నారు. గ్రామ సర్పంచ్ మట్టా వెంకట్రావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో హోంమంత్రికి ఘన స్వాగతం పలికారు.అనంతరం గోగులమ్మ తల్లికి హోంమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి చల్లని చూపు ప్రజలందరి పై ఉండాలని మంత్రి ఆకాక్షించారు.గ్రామ పెద్దలు, నాయకులు హోం మంత్రిని శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు,గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## అధికారులు భాధ్యతాయుతంగా పనిచేయాలి ఎంపీపీ పోసిరాజు



**తాళ్ళపూడి మే 20 (ప్రభాతవార్త):** ప్రభుత్వ అధికారులు నాయకులు భాధ్యతాయుతం గా పనిచేయాలని లేకుంటే దానివల్ల కలిగే మచ్చ ప్రత్యక్షం గా జగనన్న పరిపాలన పై, ప్రభుత్వం పై పడుతుందని ఇది సరైన పద్ధతి కాదని తాళ్ళపూడి ఎంపీపీ పోసిరాజు సిబ్బందికి హెచ్చరించారు. తాళ్ళపూడి మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు అధ్యక్షతన జరిగింది. సమావేశం లో నెలకొన్న పలు విషయాలు పై ఆయన స్పందించారు. శనివారం జరిగిన సమావేశం లో ఎంపీడీఓ రాజశేకర్ మాట్లాడుతూ 24న జరిగే ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు ప్రజా ప్రతినిధులు, నాయకులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తోన్న స్వంత ఇంటి కల, గృహనిర్మాణం విషయం చర్చకు రాగా రావురూపాడు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు పెద్దేవం శివారు గా ఉన్న స్థలాని కేటాయించటం పట్ల ఎంపిటిసి హరి బాబు అబ్యఅంతరం తెలిపారు. అనువుగా ఉన్న స్థలాన్ని కొనుగోలు చేయాలని, కొత్తగా గుర్తించిన స్థలం కోట్ల రూపాయల ఖర్చు పెట్టటం ఎందుకని ప్రశ్నించారు. పశుసంవర్ధక శాఖ అద్వర్యం లో దాణా ఇతర అవసరాలు సమకూరుస్తున్నామని అధికారి బాలాజీ శ్రీనివాస్ అన్నారు. స్థానిక పి.ఎచ్.సి వైద్యులు డా. రమణ నాయక్ మాట్లాడుతు ఫామిలీ పిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని వినియోగించు కోవాలని, దీర్ఘ కాలికంగా అనారోగ్యం గా ఉన్న వారికి కార్యక్రమం బాగా ఉపయోగ పడుతుందన్నారు. ఎంఇఓ వివేకానంద మాట్లాడుతూ జీవికె కిట్స్ అందాయని, పుస్తకాలు సహా పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకే పిల్లలు వచ్చేలా నాయకులు కృషి చేయాలని ఎంఇఓ వివేకానంద కోరారు. వ్యవసాయ శాఖ అధికారిని రుచిత మాట్లాడుతుండగా ధాన్యం అమ్మకం లో రైతును మిల్లర్లు దోచుకుంటున్నారని, ధాన్యం నిబంధనలు కు సరిపడా ఉన్నప్పటికీ మిల్లర్ నూకలు పేరుతో దోచుకుంటున్నారని తాడిపూడి సర్పంచ్ నామా గోపాలం, రావురూపాడు ఎంపీటీసీ హరి ఇరువురు తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రస్తుత సమాజంలో ఉన్న వాతావరణ సమతుల్యం కోసం మొక్కలు నాటాలని దీనికోసం ప్రత్యేక యాప్ ఒకటి వున్నదని కార్యదర్శి హరీష్ తెలిపారు. మిషన్ వాత్స్య ద్వారా తల్లి తండ్రులు లేని పిల్లకు ఆర్థిక ప్రోత్సాహం కల్పిస్తున్నామని ఐ.సి.డీ.ఎస్ సూపరువైజర్ భాగ్యకుమారి తెలిపారు. వై.ఎస్సార్ ఆసరా క్రింద పంపిణీ అయిన చెక్ లు నగదు అవ్వటం లేదన్న ఆరోపణలపై, ఐ.కె.పి సిబ్బంది కల్పవల్లి మాట్లాడుతూ, ఆసరా పథకం లో అందించే నగదు ఆయా కార్పొరేషన్ ద్వారా అమౌంట్ కేటాయించ బడుతోందని, అన్ని కార్పొరేషన్ ల నుండి అమౌంట్ కేటాయించైనా తరువాత పేమెంట్ అవుతుందన్నారు. సచివాలయాలు, రైతు భరోసా వంటి ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు బిల్స్ త్వరలో వస్తాయని, పని చెయ్యని గుత్తే దారులు ఉంటే మార్పులు చేస్తామని ఎంపీడీఓ రాజశేఖర్ తెలిపారు. రావురూపాడు లో పెండింగ్ లో ఉన్న బిల్డింగ్ విషయం లో ఎంపీటీసీ హరి ఆరోపించి వివరణ కోరారు. తహశీల్దార్ రాధిక మాట్లాడుతూ రి సర్వే జరుగుతోందని దీని విషయం లో సమస్యలుంటే చెప్పవచ్చు అన్నారు. లెట్రసి ప్రోగ్రాం క్రింద 15 నుండి 60 మధ్య వయసున్న వారి ని సర్వే చేసే కార్యక్రమానికి సహకరం అందించాలని అధికారి సత్యనారాయణ కోరారు. సంక్షేమం, అభివృద్ధి, తో ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్న ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా పని చేయాలని జెడ్పి వైస్ చైర్మన్ పోసిన శ్రీ లేఖ అన్నారు. గజ్జరం ఎంపిటిసి గుంటి చిన్నబాయ్ మాట్లాడుతూ సారా అమ్మకాలు పై చర్యలు తీసుకోవాలని, ఎక్సైజ్ అధికారులు హాజరు కాకపోవటం పై ప్రశ్నించారు. ఈ కార్యక్రమ లో సర్పంచులు, ఎంపీటీసీ లు పలు గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

### ఆదాయం 14 లక్షల 69 వేల 195 రూపాయలు



**ఆత్రేయపురం, మే 20, ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. స్వామికి ఆదాయం 14 లక్షల 69 వేల 195 రూపాయలు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. మండుటెండలు, గాలి వానలు లెక్కచేయకుండా భక్తులు స్వామిని దర్శించి మొక్కలు తీర్చుకుంటున్నట్లు ఆయన తెలిపారు. తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ మార్గాల ద్వారా కాలినడకన వాడపల్లి గ్రామానికి చేరుకుని గౌతమి గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి క్యూ లైన్ లో నిలబడి స్వామిని దర్శించి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ ఆవరణలో అధికారుల పర్యవేక్షణలో ఎండ తీవ్రత దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, నడవడానికి మ్యాట్లు, చలివేంద్రాలు వంటి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆత్రేయపురం ఎస్ఐ సిహెచ్ సుధాకర్, పోలీసు సిబ్బంది ట్రాఫిక్కును క్రమబద్ధీకరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వైద్యులు సుస్మిత, సౌమ్య, సిబ్బంది ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో ప్రత్యేక వైద్య శిబిరం, తక్షణ వైద్య సేవలు, మందులు ఉచితంగా అందజేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, సిబ్బంది నారాయణ రామానుజన్, కమిటీ సభ్యులు పేర్చర్ల సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం సూర్యకుమారి భాను, రొట్టె రాజేశ్వరి రాజబాబు, కే శారదాంబ, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్యసాయి, ఆలయ అర్చకులు సిబ్బంది భక్తులకు ఉచిత అన్న ప్రసాదాల పంపిణీ ప్రత్యేక ఏర్పాట్లకు సహాయ సహకారాలు అందించారు.

## చేయూత సంస్థ సేవలు అభినందనీయం

### • పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి నాగమణి




**కాకినాడ సిటీ, మే 20,(ప్రభాతవార్త) :** చేయూత స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న సామజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమనీ పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ డి.నాగమణి పేర్కొన్నారు. స్థానిక పి.ఆర్.ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రక్త దాన శిబిరాన్ని ఆమె ఎంఎల్సీ కర్రి పద్మశ్రీ,డిఈఓ కె.అన్నపూర్ణ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మండు వేసవిలో రక్త కొరతను అధిగమించడానికి చేయూత సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం, అందులో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయులు ఓకేషనల్ ట్రైనింగ్ విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమన్నారు. సమాజంలో నిరుపేదలకు చేయూత సంస్థ ద్వారా జరుగుతున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంస్థ అధ్యక్షుడు ఎం. రవికుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో దాదాపు 100 మందికి పైగా రక్తదానం చేస్తే అందులో 80 మంది మహిళలే ఉండడం విశేషమని ఇదేవిధంగా మహిళలు కూడా రక్త దానం పై అపోహలు తొలగించుకొని ముందుకు వస్తే రక్త నిల్వలను పెంచవచ్చని పిలుపునిచ్చారు. ఈ వేసవిలో రక్తకొరతతో అనేక మంది ఇబ్బందులు గురికావడం జరుగుతుందనీ,యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. అదే విధంగా తమ సంస్థ ద్వారా ఇప్పటివరకూ దాదాపు 11000 కు పైగా యూనిట్ల రక్తాన్ని అప్పన్నులకు అందించామని, ఒక్క రక్తదాన శిబిరాలు మాత్రమే కాకుండా తమ సంస్థ ద్వారా ప్రతి రోజు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగుల సహాయకులకు గత 743 రోజులుగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్మీ రాజ్యం దంపతుల సహకరంతో నిత్యాన్నదానం జరుగుతుందని, చేయూత భవన్ లో 40 మంది నిరుపేద చిన్నారులు ఆశ్రయం పొందుతున్నారని,వైద్యం,చదువు కోసం సహాయం,ఒంటరి మహిళలకు, వికలాంగులకు ఉపాధి కల్పన చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం ఎ ఆలీమ్ ఆర్థిక కార్యదర్శి చింతా నారాయణ మూర్తి, రోటరీ గోల్డెన్ జూబ్లీ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ ప్రకాష్,అదిత్యలు రోటరీ బ్లడ్ బ్యాంక్ అధ్యక్ష కార్యదర్శులు టి వి బాలకృష్ణ,వర్మ, ప్రసాద్, ఇండస్ ఇండ్ బ్యాంక్ మేనేజర్ ఓలేటి మారుతి,ఆదిత్య వాలంటరీ బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షులు జ్యోతుల వెంకటేశ్వర రావు,ఎగ్జామ్ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్, రోటరీ క్లబ్ అధ్యక్షులు, చేయూత మహిళా సభ్యురాలు సురభి శారద, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు రోటరీ క్లబ్ సభ్యులు, చేయూత సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదిత్య పాలిటెక్నిక్ బ్రిడ్జి కోర్సు ఆన్‌లైన్ శిక్షణ



**గండేపల్లి మే 20 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం పాలీసెట్-2023 లో ర్యాంక్ సాధించి పాలిటెక్నిక్ లో వివిధ కోర్సుల్లో ప్రవేశం కోరు విద్యార్థుల కోసం ఆన్‌లైన్ మాధ్యమంలో పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం బ్రిడ్జి కోర్సు శిక్షణా తరగతులు ఈ నెల 22వ తేదీ నుండి ప్రారంభం అవుతాయని ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా. ఎన్.సతీష్ రెడ్డి తెలియజేసారు. పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం లో చేరబోవు విద్యార్థులకు ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయి అని ముఖ్యంగా 10వ తరగతి తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ఆంగ్లంపై పట్టు సాధించడానికి అలాగే గణితం, సైన్స్ వంటి సబ్జెక్ట్ పై వుండే సందేహాల నివృత్తికి ఆన్‌లైన్ బ్రిడ్జి కోర్సు తరగతులు ఉపయోగపడతాయి అని తెలియజేసారు. ఈ సందర్భంగా ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్.టి.వి.ఎస్. కుమార్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యావిధానానికి, పాలిటెక్నిక్ విద్యకు మధ్య వున్న వ్యత్యాసాన్ని తగ్గించి పాలిటెక్నిక్ కోర్సుల విద్యార్థులకు సులభంగా అర్థం అయ్యేలా చెయ్యడం ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం అని, పాలిటెక్నిక్ ఏ బ్రాంచ్ లో నైనా చేరగోరు విద్యార్థులు శిక్షణలో పాల్గొనవచ్చు అని తెలియజేసారు

## ముక్కామలలో శైవాగమ పాఠశాల ఏర్పాటు..



**అంబాజీపేట, మే 20, ప్రభాతవార్త :** కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ అనుజ్ఞమేరకు మండలంలోని ముక్కామలలో శైవాగమ పాఠశాలను స్థానిక శ్రీ బాలా త్రిపుర సుందరీ సమేత రాఘవేశ్వర స్వామి ఆలయ అర్చకులు వెలవలపల్లి సుబ్రహ్మణ్య శాస్త్రి స్వగృహంలో శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాసుదేవానంద భారతీ స్వామీజీ, సుబ్రహ్మణ్యశాస్త్రీలు మాట్లాడుతూ శైవాగమ పాఠశాల ఏర్పాటు వలన శైవాగమ సంప్రదాయా పరిరక్షణతో పాటు, అభివృద్ధికి దోహదపడుతుందని, పాఠశాల అధ్యాపకునిగా మందపల్లికి చెందిన ఆయలూరి రామలింగ శాస్త్రిని స్వామీజీ ఆదేశాల మేరకు నియమించామన్నారు. పాఠశాల అభివృద్ధికి నూతన కమిటీని కూడా నియమించామన్నారు. గౌరవాధ్యక్షులుగా వెలవలపల్లి సుబ్రహ్మణ్య శాస్త్రి, గౌరవ సలహాదారుగా పుల్లేటికుర్తి సత్యనారాయణ శాస్త్రి, అధ్యక్షుడుగా వెలవలపల్లి చంద్ర శేఖర శర్మ సభ్యులుగా కొత్తపల్లి విజయభాస్కర శర్మ, యలమంచలి సుబ్రహ్మణ్య శాస్త్రి, పూజ్యం శ్రీనివాసరావులతో పాటు మరో ఐదుగురునియమితులయ్యారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలి

### సర్పంచి బాలరాజు



**అంబాజీపేట, మే 20, ప్రభాతవార్త :** గ్రామాల్లో చలి వేంద్రాలు ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని పుల్లేటికుర్రు గ్రామ సర్పంచి జల్లి బాలరాజు కోరారు. మండలంలోని పుల్లేటికుర్రులో బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి బెహరా వీర హనుమంతరావు, వెంకట సత్య సూర్యకుమారి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక యూనియన్ బ్యాంక్ ఎదురుగా బస్ షెల్టర్లో చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. సర్పంచి బాలరాజు మాట్లాడుతూ వేసకాలం దృశ్యా బాటసారులు, స్థానికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఎంతో ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది గోళ్ల రత్తాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈదురు గాలుల భీభత్సం రోడ్లు జలమయం

### రావులపాలెంలో నేలకూలిన చెట్లు



**రావులపాలెం, మే 20, (ప్రభాతవార్త) :** ఆకస్మికంగా ఉరుములు, మెరుపులతో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి, శనివారం సాయంత్రం కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో ఉదయం నుంచి వేసవి తాపం అధికంగా ఉన్నా సాయంత్రానికి వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నాయి. ఆకాశం మేఘావృతమై ఉరుములు మెరుపులతో కూడిన వర్షం మొదలైంది. ఈదురు గాలులకు పలు చోట్ల చెట్లు కూలిపోయాయి. పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. రావులపాలెం - అమలాపురం ప్రధాన రహదారిపై చెట్లు రోడ్డుపై కూలడంతో జానకమ్మ రావి నుంచి మందపల్లి వరకు కొద్దిసేపు ట్రాఫిక్ స్తంభించిపోయింది. అలాగే ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎండల నుంచి రక్షణ కోసం, అన్న ప్రసాద వితరణ కోసం వేసిన షామియానాలు ఈదురుగాలులకు నేలకూలాయి. వర్షపు నీటితో ఆలయ ప్రాంగణం జలమయమైంది. ఇదిలా ఉంటే అధిక ఉష్ణోగ్రతలు, మండే ఎండలు, ఉక్కబోతలతో అల్లాడిన సామాన్య ప్రజలకు వరుణుడు సేద తీర్చాడు. భారీ వర్షంతో సామాన్య ప్రజలకు వేసవి తాపం నుంచి ఉపశమనం లభించింది.

## లబ్ధిదారుల చెంతకే ప్రభుత్వ పథకాలు



**కోనసీమ బ్యూరో, మే 20, (ప్రభాతవార్త):** పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారుల చెంతకే ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం ఉప్పలగుప్తం మండలం సరిపెల్ల గ్రామంలో చేపట్టిన గడపగడపకు కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులు పొందిన సాయంపై ఆరా తీశారు. పథకాల ద్వారా పొందిన సాయం గురించి శ్రీకాంత్ చదివి మరి లబ్ధిదారులకు వివరించారు. అంతేకాకుండా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలం దృష్ట్యా మంచినీటి సమస్య ఎక్కువగా ఉందని, ఆ సమస్యకు పరిష్కారం చూపాలంటూ స్థానికులు డాక్టర్ శ్రీకాంత్ ను కోరారు. దాంతో ఆయన స్పందించారు. ట్యాంకర్ ద్వారా త్రాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అలాగే గృహాలు నిర్మించుకునేందుకు ఇంటి రుణాలు మంజూరు చేయాలని కొందరు, ఇంటి స్థలాలు ఇప్పించాలని మరికొందరు శ్రీకాంత్ కు విన్నవించుకున్నారు. వాటిపై కూడా శ్రీకాంత్ స్పందించడమే కాకుండా ఆ సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ సంబంధిత అధికారులకు సూచించారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా శ్రీకాంత్ గడపగడకు వెళుతున్నారు. ప్రజా సమస్యలకు తగ్గట్టుగా ఆయన స్పందిస్తున్న తీరు శ్రీకాంత్ పై ప్రజలకు మరింత నమ్మకం కలిగిస్తోంది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గెడ్డం సంపదరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అష్ట ద్రవ్య అభిషేకాలు



**అమలాపురం రూరల్, మే 20, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామంలో వేంచేసియున్న శ్రీ భువనేశ్వరి సమేత త్రయంబకేశ్వర స్వామి ఆలయంలో కొలువు తీరిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి శనివారం అష్ట ద్రవ్య అభిషేకాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. స్వామివారి కృత్తిక నక్షత్రం సందర్భంగా ఆలయ పురోహితులు వేదమంత్రాల నడుమ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి విశేష పూజలు చేశారు. శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి కుటుంబ సభ్యులు స్వామివారికి పూజలు చేశారు.

## ఆర్ బి ఐ నిర్ణయంపై హర్షం



**సఖినేటిపల్లి, మే 20,ప్రభాత వార్త:** రెండు వేల నోట్లు ఉపసంహరించుకోవడం ఆర్బిఐ సాహసపేతమైన నిర్ణయం తీసుకుందని ప్రజలు దీనిని స్వాగతిస్తున్నారు అని రాష్ట్ర బిజెపి కో-ఆపరేటివ్ సెల్ డైరెక్టర్ మాలే శ్రీనివాస్ నగేష్ అన్నారు.అప్పన రాముని లంకలో మండల బిజెపి వైస్ ప్రెసిడెంట్ తిరుమల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దీనిని జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని,కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. నల్ల కుబేరుల జాతకాలు బయటపడతాయని, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బందులేదని ఆయన అన్నారు. 2016లో వెయ్యి నోట్లు, 500 నోట్లు రద్దు చేయడంతో పాకిస్తాన్లో దొంగ నోట్లు కంటైనర్లు బయటపడ్డాయని ఆయన గుర్తు చేశారు. వాటిని దగ్ధం చేసుకునే పరిస్థితులు వారికి ఏర్పడ్డాయని అన్నారు. నాటి నోట్ల రద్దు ఉగ్రవాద కార్యకలాపాలను సైతం అడ్డుకున్నాయని అన్నారు. నియోజకవర్గ కో కన్వీనర్ చంపాటి శివరామకృష్ణంరాజు పాల్గొన్నారు.

## కౌలు రైతులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు పొందాలి



**రౌతులపూడి, మే 20 ( ప్రభాతవార్త ):** కౌలు భూమి సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా కౌలు గుర్తింపు కార్డులు పొందాలని వ్యవసాయ అధికారి రెడ్డి ఈశ్వరరావు అన్నారు. మండలంలోని ఎస్ పైడిపాలలో శనివారం కౌలు రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు లబ్ధి చేకూరాలంటే కౌలు గుర్తింపు కార్డు పొందాల్సిందేనని ఆయన అన్నారు. కౌలుకు భూమి ఇచ్చిన అసలు రైతులకు ఏ నష్టం వాటిల్లదని ఏఈఓ గోపి తెలిపారు. కౌలు దరఖాస్తులను వీఆర్వోకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ హార్టికల్చర్ అసిస్టెంట్ సుమంత్, విఆర్ఓ బాబ్జి, రైతులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ ఫలితాల్లో శ్రీ మతి



**సీతానగరం మే 20 ప్రభాతవార్త :** కాటవరం శ్రీ మతి విద్యార్థులు ఏపీ పాలిటెక్నిక్ 2023 ఫలితాల్లో అత్యున్నత స్థాయి లో ర్యాంకులు సాధించారు. స్కూల్ ఐఐటి అకాడమిక్ డైరెక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ తమ విద్యార్థులు పాతూరి వెంకటేష్ 184వ ర్యాంకు, నందన్ షైను 474వ ర్యాంకు, కోమలి వోజంత రాజ్ 779 వ ర్యాంకు సాధించారని తెలిపారు. వీరితో పాటు 500 లోపు ఇద్దరు, 1000 లోపు నలుగురు, 5000 లోపు 6 మంది, 10000 లోపు 13 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారని పరీక్షలు రాసిన విద్యార్థులు మొత్తం నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని కరస్పాండెంట్ తెలిపారు. విద్యార్థులను అభినందించారు.

## యానాం లో ఉచిత మెగా వైద్య శిబిరం

**యానాం మే 20,ప్రభాత వార్త:** యానాం లయన్స్ క్లబ్ పిల్లారాయ యానాం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు పులవర్తి శ్రీను ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు.స్థానిక మహాత్మాగాంధీ ప్రభుత్వ బాలుర హైస్కూల్ ప్రాంగణంలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే వైద్యశిబిరంలో బీపీ, సుగర్, ఎముకలు, ప్రసూతి, చెవి, ముక్కు, గొంతు, గుండె సంబంధిత వ్యాధులకు వైద్యం అందిస్తారన్నారు.ఉచితంగా మందులు అందిస్తారన్నారు.

## రూ.15 కోట్లు విలువైన ఉపాధిహామీ పనులు ప్రారంభం..ఏ. పి.ఓ సురేష్ కుమార్

**రాజవొమ్మంగి, మే 20, ప్రభాతవార్త :** 2023..24 సం. ఉపాధి హామీ పనులలో భాగంగా రూ.30 కోట్లు విలువైన పనులకు ప్రతిపాదనలు పంపించి మొదటి విడతగా రూ.15 కోట్లు విలువైన 2,900 పనులు చేయనున్నట్లు రాజవొమ్మంగి ఏపీఓ సురేష్ కుమార్ శనివారం తెలిపారు. భూమి అభివృద్ధి పనులు, రాతి కట్టడాలు, పంటకాలువలు, చెరువులు, మట్టిరోడ్లు, గృహ నిర్మాణ పనులు, మండలంలో 85 మంది గిరిజన రైతులకు చెందిన 99 ఎకరాల్లో జీడిమామిడి. తోటల పెంపకపనులు వంటివి చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మండలంలో 70 పనులు జరుగుతుండగా 5 వేల మంది వేతనదారులు పనులకు వస్తున్నారని ఏపీఓ సురేష్ కుమార్ వెల్లడించారు.



# ఆదిత్య లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**గండేపల్లి మే 20 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో గల వివిధకళాశాలలలో విద్యనభ్యసిస్తున్న వివిధ దేశాలకు చెందిన విద్యార్థుల కు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల లో ముఖ్య అతిథులుగా డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్, జింబాబ్వే స్కాలర్ షిప్ విభాగం అధ్యక్షులు మాన్యాంగ్ ఫినియాస్, డైరెక్టర్ ఆఫ్ స్కాలర్ షిప్స్ టిండై, సౌత్ సుడాన్ ఎంబసి సెక్రటరీజిబెని యూన్నెస్ అముమ్ ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి క్యాంపస్ డైరెక్టర్ డా. ఎం.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు.డా. ఎం.ఎస్.రెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆదిత్య ఇంటర్నేషనల్ ప్రమాణాలతో క్వాలిటీ విద్యను అందిస్తూ దేశ విదేశాల విద్యార్థులు వారి తల్లిదండ్రుల మన్ననలు పొందుతున్నారు. వారి ఆచార వ్యవహారాలు సంప్రదాయాలు, ఆహార అలవాట్లకు అనుగుణంగా ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రత్యేక హాస్టల్,కాంటీన్ వసతులు ఇక్కడ ఏర్పాట్లు చేయడం,వారి స్టడీ లో సందేహాలను నివృత్తి చేయుటకు ప్రత్యేక ఉపాధ్యాయ సిబ్బంది పర్యవేక్షణ స్టడీ అవర్స్ నిర్వహణ తో వారికి పరిపూర్ణమైన నాణ్యమైన విద్యను అందిస్తూ ఆదిత్య ఎప్పటికప్పుడు తన ప్రత్యేకతను చాటుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ వివిధ దేశాల్లో గల సుదూర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు ప్రశాంత వాతావరణం, క్రమశిక్షణకు మారుపేరు అయిన ఆదిత్య విద్యాసంస్థలలో




చదివి ఉత్తమ ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందని, యూనివర్సిటీ స్థాయి మెరుగైన ల్యాబ్,లైబ్రరీ,హాస్టల్ కాంటీన్ వసతులుగల ఆదిత్య లో మరింత మంది విద్యార్థులు చేరేలా ఉత్తమ ఫలితాలు సాధించేలా తమవంతు సహకారం అందిస్తామని అన్నారు.. అనంతరం విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ లో గల వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ డా. ఆదిరెడ్డి రమేష్,డా. డోలా. సంజయ్ ఎస్., డా. కె. రవిశంకర్,ఇంటర్నేషనల్ రిలేషన్స్ డైరెక్టర్ పరంజీత్ సింగ్ పాల్గొన్నారు. ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ చే నిర్వహించబడిన పాటల పోటీలు,డాన్స్ పోటీలు,ఫ్యాషన్ షో,తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమం ఎంతో హుషారుగా ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బంగ్లాదేశ్,కాంగో ,లెసోతో,మజాంబిక్యూ, నేపాల్,యుగాండా,సౌత్ సుడాన్,సుడాన్,జాంబియా,జింబాబ్వే దేశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ళపై అనుచిత వ్యాఖ్యలు తగదు

**చంద్రబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై కొత్తపేటలో నిరసన ర్యాలీ నిర్వహించిన ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి**

**కొత్తపేట మే 20 (ప్రభాత వార్త)** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్చుకోలేక ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడు వారికి ఇస్తున్న ఇండ్ల స్థలాలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కొత్తపేటలో ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో వై.యస్.ఆర్.సి.పి.శ్రేణులు నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా చిర్ల మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ళు లేనటువంటి పేద వారికి, దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున సుమారు 30 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు, ఇళ్ళు నిర్మించే కార్యక్రమంలో భాగంగా...అమరావతిలో 50వేల మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వడానికి నిర్ణయించడంపై, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను కించపరిచేలా... "మీకు ఇచ్చే సెంటు భూమి శవం పూడ్చడానికి సరిపోతుందంటూ" టీడీపీ నేత చంద్రబాబు నాయుడు చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను ప్రజలతో పాటూ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ప్రజా సంక్షేమాన్ని వ్యతిరేకిస్తే ప్రజాక్షేత్రంలో మనుగడ ప్రశ్నర్ధకం అవుతుంది అని, ఇప్పటికైనా చంద్రబాబు బుద్ధి తెచ్చుకుని అప్రజాస్వామిక, అహంకారపూరిత వ్యాఖ్యలు మానుకుని పేద ప్రజలకు



క్షమాపణలు చెప్పాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజ్, ఎంపీపీ మార్గాన గంగాధర్, జడ్పీటీసీ గూడపాటి రమాదేవి ప్రవీణ్ కుమార్, మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, కొత్తపేట పిఎసిఎస్ అధ్యక్షులు ముసునూరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ విళ్ళ రాజు, కొత్తపేట టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సలాది బ్రహ్మాజీ, వై.యస్.ఆర్.సి.పి.నాయకులు దంగేటి సుబ్రహ్మణ్యం, కుడుపూడి వెంకటేశ్వరరావు, గొల్లపల్లి స్వరూప్, బెజవాడ నారాయణ, రాయుడు శేఖర్, పితాని రాంబాబు, తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సేవలు ఎనలేనివి

### ⏭ ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

**కొత్తపేట మే 20 (ప్రభాత వార్త) :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమాభివృద్ధి పాలనను ప్రజల గుమ్మలలోకి తీసుకువెళ్లడంలో వాలంటీర్ల పాత్ర ఎనలేనిదని ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కొత్తపేట గ్రామంలో జరిగిన ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు సన్మానం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఎటువంటి సిఫార్సులు అవసరం లేకుండా ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను ప్రజల గుమ్మాలలోకి తీసుకువెళ్ళి అందిస్తున్న వాలంటీర్లను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అర్హత ఉన్న అందరికీ కుల, మత, ప్రాంత, వర్గ, రాజకీయ పార్టీల అసమానతలు చూడకుండా సంక్షేమ పథకాలు గ్రామవాలంటీర్లు అందిస్తున్నారని, వారికి మాప్ చేసిన 50 కుటుంబాలను వారి సొంత కుటుంబసభ్యులుగా భావిస్తూ ప్రభుత్వ ప్రతినిధులుగా సేవలు అందిస్తున్నారని, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్తుంటే వాలంటీర్ల సేవలు బాగా చేస్తున్నారని ప్రజలు కొనియాడుతున్నారని అన్నారు. కొత్తపేట మండలంలో 385 మంది వాలంటీర్లకు సేవామిత్ర, 5 గురు



వాలంటీర్లకు సేవారత్న అవార్డులు అందచేశారు. గత ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ జెండా పట్టుకున్న వాళ్ళకే పెంక్షన్లు ఇవ్వడం, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇండ్లకు వెళ్లే వారికి అర్హత ఉన్నప్పటికీ జన్మభూమి కమిటీల వారి ప్రసన్నత లేదనే సాకుతో పెన్షన్లు, పథకాలు ఆపడం ప్రజలు అందరూ చూశారని, దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఇప్పుడు వచ్చి అమాయక కబుర్లు చెప్తే ప్రజలు నమ్మరని గుర్తెరగాలని అన్నారు. పేద ప్రజలకు ఇస్తున్న ఇండ్ల స్థలాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అధినాయకుడిని వెనకేసుకుని వస్తే ప్రజలు క్షమించరని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 23నుంచి శ్రీ సురభి గోరక్ష దీక్షా యాగం

**అమలాపురం,మే20,ప్రభాతవార్త :** ఈనెల 23వ తేదీ నుండి 29వ తేదీ వరకు అమలాపురం ఎర్ర వంతెన వద్ద గల వేద మాత గాయత్రి దివ్య భవ్య సాధన మందిరం ట్రస్ట్ నందు శ్రీ మహి వరాహ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కోటి గో కరీష (ఆవు పిడకలతో) మహా యజ్ఞం జరుగుతుందని యాగ కర్త కుందుర్తి మహి కిరణ్ శర్మ తెలిపారు.స్థానిక ఎర్ర వంతెన వద్ద గల గీతా ఆశ్రమంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇప్పటి వరకు 14 గో రక్ష దీక్ష యాగములు నిర్వహించామని ఇది 15వ యాగం అని ఆయన తెలిపారు. గోవులు సంచరించే ఈ ప్రాంతంలో ఈ దీక్ష చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కోటి గో రక్ష దీక్ష లు చేపట్టాలని భావిస్తున్నట్లు శర్మ తెలిపారు. మంగళవారం నుంచి ఈ యజ్ఞం ప్రారంభం అయ్యి సోమవారం తో ముగుస్తుందన్నారు. పాత్రికేయుల సమావేశంలో గీతా ఆశ్రమ నిర్వాహకులు ఆకుల బాబీ, శ్రీదేవి, కోకా రాంబాబు, నాగ లక్ష్మీ పాల్గొన్నారు. కరోనా సమయంలో గీతా ఆశ్రమం సభ్యులు చేసిన సేవలను ఆకుల శ్రీదేవి వివరించారు. కరోనా లో అన్నదానం నిర్వహించామని, దీనికి తోడు గోవులమధ్య గోశాల



నిర్వహణ నిరంతరం కొనసాగించామని తమకుటుంబాల్లో ఆ వైరస్ దరిచేరలేదని అన్నారు.అలాగే పూజ్య గురువులు రామానంద ఆదేశం మేరకు నియమాలతో నిత్యం అన్నదాన కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని నిర్వాహకులు ఆకుల బాబీ తెలిపారు. ఈ నెల 30 వ తేదీ శ్రీ వేద మాతా గాయత్రి మాతా జయంతి కార్యక్రమం లో బాగాంగా సహస్ర మామిడి పండ్ల పూజా జరుగుతుందని ఆశ్రమ నిర్వహకరాలు బాబి ,రాంబాబు తెలిపారు.

## రోడ్డు అడ్డంగా పడ్డ చెట్టును తొలగించిన పోలీసులు



**రాజవొమ్మంగి, మే 20, ప్రభాతవార్త :** శనివారం సాయంత్రం రాజవొమ్మంగి శివారున చికెన్ షాప్ ప్రాంతంలో ఉన్న చెట్టు 516 ఈ జాతీయ రహదారిపై పడింది. సమాచారం తెలిసిన వెంటనే రాజవొమ్మంగి ఎస్.ఐ. తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ ఆ ప్రాంతానికి చేరుకొని పోలీసులు, యువకులు చొరవతో ఆ చెట్టును నరికి తొలగించారు. రాకపోకలు తిరిగి ప్రారంభమైనాయి. ఈకార్యక్రమంలో ఎస్.ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, వైకాపా నాయకులు దాట్ల వెంకటేష్ రాజు, పోలీసులు, యువకులు పాల్గొన్నారు.

## మండలంలో వెయ్యి మంది ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు వితరణ



**కోరుకొండ మే 20 (ప్రభాతవార్త)** కోరుకొండ మండలం శ్రీరంగపట్నం, గాదరాడ,గ్రామాలవ్యవసాయ భూముల్లో పనిచేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు, రాజానగరం నియోజకవర్గం నాయకులు,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి చేతుల మీదుగాసుమారు 1000 మందికి మజ్జిగ ప్యాకెట్లను వితరణ చేశారు. నియోజకవర్గజనసేన పార్టీ నాయకులుబత్తుల బలరామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులు చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీరామహిళలు, ఉపాధి కూలీలుపాల్గొన్నారు.

## చలివేంద్రం ని ప్రారంభించిన సిఐ



**అమలాపురం,మే20,ప్రభాతవార్త :** స్థానిక గడియారం స్తంభం సెంటర్ వద్ద వాకర్స్ క్లబ్ ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని పట్టణ సిఐ దుర్గా శేఖర్ రెడ్డి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు యర్రమిల్లి సత్యనారాయణ మూర్తి,వాకర్ గవర్నర్ గోకరకొండ నాగేంద్ర, సెక్రటరి పుత్సా కామేశ్వరరావు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్యవరప్రసాద్,రంకిరెడ్డి కాశి, సప్ప నాగేశ్వరావు బ్యాడ్మింటన్ క్రీడాకారుడు రంకిరెడ్డి సాయి స్వాతిక్, పచ్చిగోళ్ళ రాజా, చింతలపూడి సత్తిబాబు,పట్నాల రమణ,పచ్చిగోళ్ళ నర్సిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు నాలుగు కొబ్బరి చెట్లు దగ్ధం



**అంబాజీపేట,మే 20, ప్రభాతవార్త :** మండలంలోని మాచవరం పంచాయతీ పరిధిలోని చప్పిడివారిపాలెంలో శనివారం సాయంత్రం పిడుగులు పడి నాలుగు కొబ్బరి చెట్లు దగ్ధమయ్యా యి. వాతావరణం లో వచ్చిన మార్పులు కారణంగా శనివారం సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతం అయ్యి, మెరుపులు,భయంకర శబ్దాలతో పిడుగులు పడ్డాయి. చప్పిడివారిపాలెంలో గుబ్బల వెంకటేశ్వరరావుకు చెందిన నాలుగు కొబ్బరి చెట్లపై పిడుగులు పడి నిప్పంటుకున్నాయి.కొబ్బరి చెట్లపై నుండి నిప్పురవ్వలు ఇళ్లపై పడతాయోనని స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు.అమలాపురం అగ్నిమాపక అధికారి కేవీఎం.కొండబాబు తన సిబ్బందితో కలిసి మంటలను అదుపు

## రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కార్యదర్శిగా మండ రాజారెడ్డి



**పెదపూడి, మే 20, ప్రభాతవార్త :** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కార్యదర్శిగా లయన్ మండ రాజారెడ్డి నియమితుల య్యారు. తమ నియమా కానికి సహకరించిన అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డిని రాజారెడ్డి కలిశారు. కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడారు. తనను రాష్ట్రస్థాయి పదవికి, సబ్బెళ్ల మోహన్ రెడ్డిని అనపర్తి నియోజకవర్గం పంచాయతీ విభాగ అధ్యక్షునిగా, కడి శ్రీను ని వాణిజ్య విభాగ కార్యదర్శిగా, జానపాటి ప్రసాదును ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా నియమాకానికి కృషిచేసిన సీఎం జగన్కు, అనపర్తి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. రాజమహేంద్రవరం పార్లమెంటరీ బీసీ సెల్ నాయకులు కేత శ్రీనివాసరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ద్వారంపూడి పద్మ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో నిందితుడు అరెస్టు

**ముమ్మిడివరం మే 20 ప్రభాతవార్త :** గంజాయి అక్రమ రవాణా కేసులో మరో ముద్దాయిని శుక్రవారం రాత్రి అరెస్ట్ చేసినట్లు ముమ్మిడివరం ఎస్సై కే సురేష్ బాబు తెలిపారు. కొంతమంది యువకులు ఏజెన్సీ ప్రాంతం నుండి గంజాయిని అక్రమంగా రవాణా చేస్తుండగా ముమ్మిడివరం మండలం అన్నం పల్లి అక్విడెడ్ సమీపంలో ఫిబ్రవరి 5వ తేదీన పోలీసుల ఆకస్మికంగా దాడి చేసి ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుండి 24 కేజీలకు గంజాయి ని స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఆ కేసులో ఒక నిందితుడు పరారు అయ్యాడు. రౌతులపూడి కి చెందిన ఎద్దు ప్రతిం కుమార్ (ఏలియాస్) పండు బ్రో ను శుక్రవారం రాత్రి ముమ్మిడివరం మండలం నడిమిలంక వద్ద అదుపులోకి తీసుకుని శనివారం అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు .

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# ప్రాథమిక స్థాయి నుంచే పోటీ ..

పిల్లలకు ప్రాథమిక స్థాయి నుంచే పోటీ ప్రపంచంలో అడుగుపెట్టే చిన్నారులకు అందులో నైపుణ్యాలను నేర్పాల్సిన బాధ్యత అమ్మానాన్నలదే అంటున్నారు నిపుణులు. లేకపోతే వారు చదువు, కెరియర్‌లో పోటీలనెలా ఎదుర్కోనగలరు.

తోటి విద్యార్థులు లేదా స్నేహితులతో పోటీ పిల్లలకు కొత్త నైపుణ్యాలను నేర్పుతుంది. భవిష్యత్తులో ఇది ఎంతో ఉపయోగ పడుతుంది. పోటీ మంచిది కాదని పెద్దవాళ్లు భావించకూడదు. ఎందుకంటే గెలుపోటముల మాట అటుంచి, ఓడిపోయినప్పుడు పిల్లలు నిరుత్సాహ పడకుండా మరోసారి ప్రయత్నించేలా చేయాలి. దానికి అమ్మానాన్నల ప్రోత్సాహం ఉంటే చాలు. పోటీనెప్పుడూ ఆరోగ్యంగా భావించేలా చిన్నారులకు అలవాటు చేయాలి. అప్పుడే దీనివల్ల ప్రయోజనాలుంటాయి. అలా అని పోటీ పేరుతో అన్నింటిలోనూ ఇతర పిల్లలతో పోల్చకూడదు. ఇది తీవ్ర ఒత్తిడిగా మారి వారి భవిష్యత్తునే చీకటి చేస్తుంది. తానూ సాధించాలనే పోటీ తత్వాన్ని నేర్పగలిగితే చాలు. ఏ సమస్యనైనా ఇట్టే పరిష్కరించుకోగలిగేలా వారు తయారవుతారు.

**పట్టుదల ..** పోటీలోకి దిగినప్పుడు ఎదుటి వారి సామర్థ్యాన్ని పిల్లలు అంచనా వేయలేకపోతే ఎటువంటి నష్టం కలుగుతుందో తెలియడంతోపాటు, ముందుకు ఎలా సాగాలో ఆ అనుభవమే నేర్పుతుంది. తోటివారితో ఎలా మెలగాలి. ఎంత కష్టపడితే అనుకున్నది సాధించగలం అన్నవి పోటీయే అర్థమయ్యేలా చేస్తుంది. ఇవన్నీ పిల్లల్లో పట్టుదలను పెంచుతాయి. అనుకున్నది సాధిస్తే దక్కే ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, స్వీయ సమర్థత వంటివి అవగాహనకు వస్తాయి. ఇవన్నీ వారి స్వీయ అనుభవం నుంచే నేర్చుకోగలగాలి. అందుకే అందుకే ఆరోగ్యకరమైన పోటీ తప్పనిసరి.

**బృందంతో..** ఒంటరిగా పోటీ పడటమే కాదు, బృందంతో కలిసి గెలుపును సాధించడం కూడా పిల్లల్లో నైపుణ్యాలను పెంచుతుంది. జట్టుతో కలిసి ప్రత్యర్థి తో పోరాడటం నేర్చుకుంటారు. తోటివారికి సమస్య ఎదురైతే పరిష్కారం ఆలోచిస్తారు. అందరి గెలుపూ తన గెలుపు అనుకొని కృషి చేస్తారు. ఇవి పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంచుతాయి. వారి ఆలోచన ల్లో పరిపక్వత వస్తుంది. ఓడినా, గెలిచినా స్థిరంగా నిలబడేలా పోటీ వారిని తీర్చిదిద్దుతుంది. ❑

# లక్షల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యం..

**అమ్మ చేతి వంటని మరిపించడం మరో అమ్మవల్లే సాధ్యం అవుతుందేమో! ఫార్మ్‌దీదీ వెబ్‌సైట్‌కి వెళ్తే తల్లులు ఇంటిపట్టున చేసిన కమ్మని వంటకాలు, పచ్చళ్లు స్వాగతం పలుకుతాయి. సుమారు ఐదులక్షలమంది ఆడవాళ్లకి ఉపాధిబాట చూపించిన ఫార్మ్‌దీదీ రూపకర్త మంజరీశర్మకి ఈ ఆలోచన రావడానికి కారణం ఆడవాళ్లపై చూపించిన వివక్షేనంటారు..**

ఆడపిల్లలని తెలిస్తే పురిట్లోనే హతమార్చే హరియాణాలో పట్టాన్నేను. మాది బహదూర్‌గఢ్ గ్రామం స్కూల్ తర్వాత నా చదువు మొత్తం ఢిల్లీలోనే సాగింది. చిన్నప్పట్నుంచీ ఆటపాటలూ, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా ఉండేదాన్ని నాకంటే చిన్నపిల్లలకు లెక్కలు, సైన్స్ పాఠాలు చెప్పేదాన్ని మా తాతగారికి సేవాగుణం ఎక్కువ. మా అమ్మానాన్నలు కూడా ఎవరికి ఏ కష్టమొచ్చినా మేమున్నామనే ధైర్యం చెప్పేవాడు. అందుకే నలుగురికి ఉపయోగపడే పని అంటే వెనక్కి తగ్గేదాన్ని కాదు. ఐఐఎమ్ కోల్‌కతాలో ఎంబిఎ చేశా. యూనివర్సిటీ స్థాయిలో ఎన్నో ఆటల పోటీల్లోనూ పాల్గొన్నా. ఐఐఎమ్ కోల్‌కతా స్పోర్ట్స్ కౌన్సిల్లో సభ్యురాలిగా ఉండేదాన్ని. ఎంత చదివినా, ఏం చేసినా మా ప్రాంతాన్ని మార్చలేక పోతున్నానే అన్న దిగులు ఉండేది. ఆడపిల్లలపై అడుగడుగునా వివక్షే ఇక్కడ. నేనూ సామాజికంగా ఇలాంటి ఇబ్బందులెన్నో ఎదుర్కొన్నా. కానీ మా కుటుంబం నాకు అండగా నిలబడటంతో వాటిని జయించా. చదువయ్యాక ఇన్ఫోసిస్, విప్రో, ఏటి కెర్నీ వంటి ప్రముఖ సంస్థలలో పని చేసినప్పుడు మహారాష్ట్రలోని కొన్ని గ్రామాలకు వెళ్లాను. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న చాలా మంది మహిళలతో మాట్లాడా. వారందరూ కలిసికట్టుగా సమస్యలు పరిష్కరించుకోవటంచూసి నాకు సంతోషంగా అనిపించింది. మగవాళ్లు పని కోసం పట్టణాలకు వెళ్తే అక్కడి మహిళలే వ్యవసాయం చేసి పంటను మార్కెట్టులో విక్రయించేవారు. కానీ అమ్మకాలు, కొనుగోళ్లపై అవగాహన లేకపోవడంతో పండించిన దానికంటే తక్కువకే అమ్మేవారు. ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అండగా నిలవాలనుకున్నా అలా 2021లో పుట్టిందే 'ఫార్మ్‌దీదీ'.



**సేంద్రియ పదార్థాలతో...** ఫార్మ్‌దీదీ అధ్వర్యంలో రైతుల నుంచి సేంద్రియ ఉత్పత్తులను సేకరించే దాన్ని. వాటితో ఊళ్లోని ఆడవాళ్లతో వివిధ రకాల వంటకాలు చేయించి విక్రయిద్దాం. అనుకున్నా మొదట గదానా ప్రాంతంతో ఈ ప్రయత్నాన్ని మొదలుపెట్టా. కానీ అక్కడి మహిళలు ఆసక్తి చూపించలేదు. ఇంతకు ముందు ఎక్కువ ధరకు పంటను కొంటాము అని చెప్పిన ఎంతో మంది వచ్చారు. వాళ్లంతా మమ్మల్ని మోసం చేశారంటూ చెప్పుకొచ్చారు. నిజమే కదా పొరుగూరు నుంచి వచ్చి మీతో వ్యాపారం చేయాలనుకుంటున్నా అని చెప్పగానే ఎలా నమ్మేస్తారు? అందుకే వీరిని ఒప్పించేందుకు మొదట్లో చాలా కష్టపడ్డాను. ఒక్కొక్కరికీ విషయం వివరించి చెప్పి ఎట్టకేలకు ఒప్పించా. అలా ఆ ఊరి వాళ్లంతా మా సంస్థలో సభ్యులయ్యారు. మేం అందించే ముడిసరకుతో వాళ్లు చక్కని వంటకాలు చేసిస్తారు. అంతా సేంద్రియమే కావడం విశేషం. వంట చేసేందుకు ఊళ్లో ప్రత్యేక కమ్యూనిటీ వంటశాలను ఏర్పాటు చేశాం. అన్ని జాగ్రత్తలూ తీసుకొని ఉత్పత్తులను తయారు చేస్తాం. కారప్పొడులు, పచ్చళ్లు, వడియాలు, అప్పడాలు వంటి చాలా రకాల ఉత్పత్తులను అందిస్తున్నాం. ఇందుకోసం ఓ యాప్‌ను కూడా తయారు చేశా.



బిగ్‌బాస్కెట్, అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి ప్రముఖ ఆన్‌లైన్ వెబ్‌సైట్ల ద్వారానూ అమ్ముతున్నాం. నాతో కలసి పని చేయటం మొదలుపెట్టిన తర్వాత ఇక్కడి స్త్రీలల్లో చాలా మార్పు వచ్చింది. వారి ఆర్థిక పరిస్థితి ఇంతకు ముందు కంటే చాలా మెరుగుపడింది. నేనెప్పుడైనా వారిని కలిసేందుకు వెళ్తే 'మనం ఎదిగేందుకు ఇంకా ఏ విధంగా కృషి చేస్తే బాగుంటుందని ఉత్సాహంగా అడుగుతూ ఉంటారు. ఆ మహిళల్ని చూసినప్పుడల్లా ఆర్థికంగా స్థిరపడుతున్నందుకు నాకు చాలా తృప్తిగా ఉంటుంది. బ్యాంకుల ద్వారా రుణం తీసుకొని వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నాను. వచ్చే అయిదేళ్లలో మరో అయిదు లక్షల మందికి ఉపాధి కల్పించడమే నా లక్ష్యం. ❑

# కాటన్‌లో మెరిసేలా..



వేసవి నుంచి కాపాడుకునేందుకు కాటన్ వస్త్రాలను ఎంచుకొంటాం. ఇవి చెమటను పీల్చి, శరీరానికి చల్లదనాన్నిస్తాయి. కానీ కాటన్ దుస్తులు ధరిస్తే ట్రెండీగా ఉండవని పక్కన పెట్టేస్తారు కొందరు. కానీ వీటితోనూ వారెవ్వా అనిపించొచ్చు. అదెలాగో చూద్దామా.

- కాటన్ దుస్తుల్లోనూ చాలారకాలు ప్రింట్‌లూ, మోడళ్లు వస్తున్నాయి. మీకు నప్పే లేత రంగులవి ఎందుకంటే మేలు మనసుకు హాయినిస్తాయి.
- కుర్తీలకు ప్లాజో, యాంకెల్ లెంత్ జత చేస్తే ట్రెండీగా కనిపించొచ్చు. లేత రంగు కుర్తాకి ప్లాజో, ఫ్యాన్సీ దుపట్టా జత అయితే హుందాగా కనిపించొచ్చు. ఆఫీసుకు వెళ్లడానికి ఇది చక్కని ఎంపిక.
- స్లీవ్‌లెస్‌వీ అందంగా ఉంటాయి. అవి మీకు అసౌకర్యంగా అనిపిస్తే వదులు చేతులున్నవి తెచ్చేసుకోండి.
- దుస్తులతో పాటు యాక్సెసరీలూ ముఖ్యమే మరీ హంగులూ ఆర్భాటాలూ లేని బ్యాగులు, జ్యువెలరీ ఎంచుకోండి. సన్న చెయిన్, చిన్న స్టడ్స్, భుజాలకు తాకని జుంకీలు చూడటానికి బాగుంటాయి. చిరాకునీ కలిగించవు.
- అటు ట్రెండీగా ఇటు సంప్రదాయంగా కనిపించాలంటే చీరలూ ఉత్తమ ఎంపికే హడావుడి లేని, తక్కువ బరువున్న, ప్రింట్‌లూ, డిజైన్‌లూ ఎక్కువగా లేనివైతే కట్టుకోవడమూ సులువు. మోడర్న్‌గానూ కనిపిస్తారు. తక్కువ ఎత్తు శాండిల్స్ వేసుకుంటే సరి. ప్రయత్నించి చూడండి. ❑

**చెలీ చిట్కా**


చీడ, పురుగులు పట్టి మొక్కల పాదుల దగ్గర ఇంగువ కలిపిన నీళ్లను పోస్తే అవి నశించి మొక్కలు చక్కగా పెరుగుతాయి. ❑



# ప్రభువు చెంతకు చేరుదాం

**అంతర్వాణి**

'ఆయన ఈ మాటలు చెప్పినప్పుడు దగ్గర నిలిచియున్న బంట్రౌతులలో ఒకడు- ప్రధానయాజకునికి ఈలాగు ఉత్తరమిచ్చుచున్నావా అని చెప్పి యేసును అరచేతులతో కొట్టెను' (యోహాను 18:22), 'అందుకు యూదులు నీవు మనుష్యుడవై యుండి దేవుడనని చెప్పుకొనుచున్నావు గనుక దేవదూషణ చేసినందుకే నిన్నురాళ్లతో కొట్టుదుము గాని మంచి క్రియ చేసినందుకు కాదని ఆయనతో చెప్పిరి' (యోహాను 10:33). ఈవిధంగా యేసుప్రభువును ఎన్నో విధాలుగా యూదులు హింసించారు. చివరికి ప్రభువును తాను దేవుడని చెప్పుకున్నందుకు సిలువ వేసి హతమార్చారు. యేసుప్రభువు నిజంగా దేవుడు కాబట్టే తాను దేవుడనని చెప్పుకున్నాడు. ఆయన అబద్ధం చెప్పేందుకు నరుడు కాదు కదా! యేసుప్రభువు చెప్పిన మాటలన్నియు సత్యమైనవి. కానీ ఆయనను విశ్వసించిన వారు కొందరే. ఆయన అద్భుతాలను కళ్లారా చూసి కూడా నమ్మలేక పోయారు. చనిపోయిన ఒక చిన్నమ్మాయిని ప్రభువు బ్రతికించినప్పుడు అక్కడ అనేకులు కూడి ఉన్నారు. అయితే కొందరే ఆయన దేవుడని నమ్మారు. అలాగే మరణించిన లాజరును ప్రభువు బ్రతికించినందుకు చాలామంది యూదులైతే నమ్మారు. కానీ వీరిలో కొందరు యాజకులు, పరసయ్యులకు భయపడి, బహిరంగంగా ఆయన దేవుడని చెప్పుకోలేక పోయారు. అయితే ప్రభువుకు స్తోత్రం, ఆయన మరణించి, తిరిగి మూడవరోజున లేచి, అనేకమంది శిష్యులకు, ప్రజలకు కనిపించినప్పుడు ఆయన దేవుడని నమ్మారు. సంఘాలు ఏర్పడి, విస్తరించబడ్డాయి. క్రైస్తవుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చాయి. ఏదిఏమైనా ప్రభువు మనకోసం ఎన్నో హింసల్ని, బాధల్ని అనుభవించాడు. 'ఆయన తనయెదుట ఉంచబడిన ఆనందముకొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనముయొక్క కుడిపార్శ్వమున ఆసీనుడైయున్నాడు' (హెబ్రీ 12:2). కాబట్టి మనమెంతగా దారితప్పిపోయినా తిరిగి ప్రభువు చెంతకు చేరితే, ఆయన నమ్మదగిన దేవుడు, నీతిమంతుడు కాబట్టి మనల్ని క్షమించి, తన బిడ్డలుగా చేసుకుంటాడు. పాపమనే చీకటిలో మగ్గిపోతున్నవారు ఎవరైనా సరే, నేడు ఆయన చెంతకు చేరి, పాపాలను క్షమించమని వేడుకుంటే అదే గొప్ప ధన్యకరమైనది.



-పి.వాణిపుష్ప

# పరిపక్వతతో మెలిగితేనే..

కారణాలు ఏమైనా గతంలో తాము ప్రేమించిన వ్యక్తులే జీవిత భాస్వాములు కాకపోవచ్చు. అటువంటప్పుడు గతాన్ని తవ్వుకుంటూ కూర్చుంటే ప్రస్తుత జీవితం బాధాకరమవుతుందే తప్ప ప్రయోజనం ఉండదు. కానీ మానసిక పరిపక్వత ఉన్న భార్యాభర్తలు ఇలా ఆలోచిస్తారట.



**మనసువిప్పి మాట్లాడుకోవటం..** నిజాయితీగా మనసువిప్పి మాట్లాడుకుంటేనే ఒకరిపై మరొకరికి నమ్మకం ఏర్పడు తుంది. అందుకే ఇలాంటి జంటలు ఎటువంటి అరమరికలు, దాపరి కాలు లేకుండా మనసులోని భావాలను వ్యక్తపరచడమే కాదు ఎదుటివారు చెప్పేదీ వింటారు. భాగస్వామి బాధపడుతున్నప్పుడు అండగా ఉంటారు. భావోద్వేగాలను అర్థం చేసుకుంటారు. గతం తాలూకు సమస్యలు ప్రస్తుత బంధంలోకి రానివ్వరు.

**క్షమించడం..** పరిపక్వత ఉన్న జంట ఒకరినొకరు క్షమిచుకుంటారు. కక్షలు పెంచుకోవటం, గతాన్ని తవ్వుకోవటం వంటివి చేయరు. ప్రస్తుత బంధానికి విలువిచ్చి సంతోషంగా ముందుకు సాగాలని ప్రయత్నిస్తారు.

**హద్దుల్లో ఉంటూనే..** వారి అవసరాలు, అంచనాల గురించి నిజాయతీగా ఒకరికొకరు చెప్పుకొంటారు. పరస్పర అంగీకారంతో హద్దులు ఏర్పరచుకుని ఎదుటివారు అవి నిర్మొహమాటంగానూ తెలియజేస్తారు. ❑

# విభిన్న మామిడి రుచులు

ఈ కాలం వస్తే రోళ్లూ, రోకళ్లకి తీరికే ఉండదు.. కారాలు దంచాలి.. ఆవపిండి కొట్టాలి.. ఆవకాయ కలపాలి.. అబ్బో అదో యజ్ఞమే కొన్నిళ్లలో? అలాగని అవకాయలన్నీ ఒక రుచిలో ఉండవంటోయ్. ఒక్కో చోట ఒక్కో పద్ధతి. ఓ సారి వీటిని కూడా ప్రయత్నించండి.

## ఉప్పావ..

**కావాల్సినవి :** మామిడికాయ ముక్కలు-4 కప్పులు, వేయించి పొడిచేసిన నువ్వులు-ఒకటిన్నర కప్పు, ఉప్పు, కప్పు, నూనె-కప్పు, ఆవపొడి-అర కప్పు, పసుపు, ఇంగువ-తగినంత, మెంతిపొడి-చెంచా.

**తయారీ :** పైన చెప్పిన అన్నింటినీ చక్కగా కలిపి పెట్టుకోవాలి. ఆపై కాసిని మెంతులు, ఆవాలు, ఇంగువతో పోపు వేసుకుని ఆ నూనె చల్లారాక.. పచ్చడిలో కలపాలి. మూత పెట్టి ఉంచి, మూడో రోజు తిరిగి కలపాలి. ఇందులో కారం వేయరు. నువ్వుల పొడి మాత్రమే వేస్తారు. చిన్న పిల్లలు కూడా చాలా ఇష్టంగా తింటారు. వేడి అన్నంలో ఉప్పావ, నెయ్యి వేసుకొని తింటే మళ్లీమళ్లీ తినాలనిపిస్తుంది.



## బెల్లం మెంతి....

దీనిని బెల్లంతో కానీ చక్కెరతో కానీ పెడతారు. రుచిలో రెండూ బ్రహ్మాండంగా ఉంటాయి. రంగులో కొద్దిగా తేడా ఉంటుంది. ఆరోగ్యరీత్యా బెల్లంతో పెట్టేది మంచిది.

**కావాల్సినవి :** మామిడికాయ ముక్కలు-4 కప్పులు, బెల్లం-2 కప్పులు, లేదా చక్కెర-కప్పు, నువ్వుల పొడి-కప్పు, ఉప్పు-కప్పు, కారం-పావుకప్పు, అవపొడి, పావుకప్పు, నూనె-కప్పు, పసుపు, ఇంగువ తగినంత, మెంతిపొడి చెంచా.

**తయారీ :** ఈ మధ్యకాలంలో ఇసుక, చెత్త లేని స్వచ్ఛమైన బెల్లం దొరకుతోంది. అలాంటి బెల్లాన్ని పొడికొట్టి నేరుగా వేసుకోవచ్చు. మామిడికాయ ముక్కల్లో బెల్లం లేదా చక్కెర కలిపిపైన చెప్పిన పదార్థాలన్నింటినీ వేసి కలపాలి. మెంతులు, ఆవాలు, ఇంగువతో పై తాలింపు వేసుకుంటే సరిపోతుంది.బెల్లంలో ఇసుక ఉందని అనుమానం ఉంటే కరిగించుకుని వడ కట్టుకుని వేసుకోవడమే.



## ఉడికించిన తొక్కు...

**కావాల్సినవి :** మామిడికాయ ముక్కలు - 4 కప్పులు, కారం-కప్పు, ఉప్పు-కప్పు, పసుపు-తగినంత, నూనె-కప్పు, మెంతి పొడి-చెంచా, నువ్వుల పొడి, చెంచా, ఇంగువ తగినంత.

**తయారీ:** మామిడికాయల్ని పప్పులోకి తరిగినట్టుగా పెద్దసైజు ముక్కలుగా తరిగిపెట్టుకోవాలి. మూకుడులో నూనె వేసి వేడెక్కాక మామిడికాయ ముక్కలు వేసి మగ్గించుకోవాలి. ముక్క ఉడికాక చల్లారనిచ్చి తగినంత ఉప్పు, కారం, మెంతిపొడి, పసుపు, నువ్వుల పొడి వేసి కలపాలి. పైనుంచి మెంతులు, ఆవాలు, ఇంగువతో పోపు వేసుకుని దానిని చల్లారాక ఉడికిన తొక్కులో కలపాలి. ఇష్టాన్ని బట్టి బెల్లం కూడా వేసుకోవచ్చు. అయితే ఇది ఎక్కువ రోజులు నిల్వ ఉండదు.





## నువ్వావ

**కావాల్సినవి :** మామిడికాయ ముక్కలు-4 కప్పులు, వేయించి పొడికొట్టిన నువ్వులు-2 కప్పులు, నూనె-కప్పు, కారం-కప్పు, ఉప్పు-కప్పు, పసుపు, ఇంగువ, మెంతులపొడి చెంచా.

**తయారీ :** మామిడిముక్కలకి పైన చెప్పిన అన్ని పదార్థాలు కలపాలి. మెంతులు, ఆవాలు, ఇంగువ వేసి పోపువేసుకోవాలి. ఆ నూనెను చల్లారాక పచ్చడిలో వేసుకోవాలి. మూత పెట్టి మూడో రోజు తిరిగి కలపాలి. ఇది ఏడాదిపాటు నిల్వ ఉంటుంది.



## నీళ్ల ఆవకాయ..

నీళ్ల ఆవ అవగానే పాడైపోతుందేమో అనుకుంటారు కానీ ఏడాది నిల్వ ఉంటుంది. ఉప్పు ఒక్కటీ సరిగా ఉంటే చాలు. తెలంగాణలో పూర్వం నుంచీ ఈ ఆవకాయ పెట్టడం ఆనవాయితీనే.

**కావల్సినవి :** మామిడికా ముక్కలు-4 కప్పులు, ఆవపొడి-కప్పు, కారం-కప్పు, ఉప్పు-కప్పు, సున్నం-రెండు చెంచాలు, ఉప్పుబావి నీరు లేదంటే మినరల్ వాటర్-కప్పు, పసుపు ఇంగువ-తగినంత, మెంతిపొడి-చెంచా

**తయారీ :** మామూలు, ఆవకాయకు కలిపినట్టే ఉప్పు, కారం, ఆవపొడి, మెంతిపొడి, ఇంగువేసి కలపాలి. అయితే ఇక్కడ నూనెకు బదులుగా పారాణినీళ్లు వాడాలి.అ ంటే సున్నంలో కాసింత పసుపు వేసి మినరల్ వాటర్ కలిపితే అవే పారాణి నీళ్లు. ఈ నీళ్లని ఈ పచ్చడిలో కలపాలి. ఇందులో నూనె ఉండదు. చెంచా నూనె వేసి మెంతులు, ఆవాలు, ఇంగువ వేసి పోపుపెట్టి చల్లారాక పచ్చడిలో వేసి కలపాలి. మూడో రోజు కలిపినప్పుడు గట్టిగా అనిపిస్తే మళ్లీ కొద్దిగా పారాణి నీళ్లు పోసి కలపొచ్చు ఉప్పు చూసుకొని అవసరం అనుకుంటే కొద్దిగా కలిపితే సంవత్సరం అయినా పాడుకాదు.



- పచ్చడి ఎక్కువ కాలం నిల్వ ఉండాలంటే మూడో రోజు పచ్చడిని కలిపేటప్పుడు ఉప్పు సరిగా ఉందో లేదో చూడండి. ఉప్పు తగినంత ఉంటే ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది.
- సున్నంలో పసుపు కలిపిన పారాణి నీళ్లని కొద్దిగా పచ్చళ్లలో వేస్తే అవి ఏడాది పొడవునా నిల్వ ఉంటాయి.
- పచ్చళ్లలో నువ్వుల పొడి కలిపేటప్పుడు వేయించి పొడికొట్టుకోవలి.
- జాడీలు, గరిటెలు తడి లేకుండి పొడిగా ఉండాలి. ఆవాలు, మెంతులు వంటివాటిని ఎండలో పెట్టి ఆ తర్వాత వాడాలి.మామిడికాయ ముక్కలు కడిగాక తడిలేకుండా పూర్తిగా తుడవాలి.
- టెంకలోని జీళ్లని కూడా ఎండబెట్టి నూనెలో వేయించి పచ్చళ్లలో కలుపుకోవచ్చు. రుచిగా ఉంటాయి. ❑

# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఎంతో కృషి

- కేంద్ర కార్యక్రమాలను ప్రజలకు తెలియకుండా దాస్తున్న రాష్ట్ర సర్కార్
- శంషాబాద్-బెంగళూరు రోడ్డు రూ.900 కోట్లతో అభివృద్ధి
- రాష్ట్ర రవాణా వ్యవస్థకు రూ.6,500 కోట్ల కేంద్ర నిధులు ఖర్చు
- తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ తథ్యం
- కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి మహేంద్రనాథ్ పాండే


షాద్‌నగర్‌లో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి మహేంద్రనాథ్ పాండే

**షాద్‌నగర్, మే 20, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, దానిని ప్రజలకు తెలియకుండా ఇక్కడి బీఆర్ఎస్ ప్రభుత్వం దాచిపెట్టి ప్రజలకు కేంద్రంపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే తెలంగాణ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో శుక్రవారం రాత్రి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే హాజరై స్థానిక నాయకులతో, మేధావులతో, ప్రజలతో ఇక్కడి విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికే అరుణ, బీజేపీ పార్టీ జాతీయ సభ్యులు, మాజీ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి, స్థానిక నియోజకవర్గ నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, విజయ్‌కుమార్, అందెబాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి తదితరులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. మొదటగా కొత్తూరు మండలంలోని ఎస్బిపల్లిలో కేంద్ర నిధులతో మంజూరైన రోడ్లను కేంద్ర మంత్రి స్వయంగా పరిశీలించారు. అనంతరం రాత్రి 8.30 గంటలకు షాద్‌నగర్ పట్టణంలోని కన్యాకాపరమేశ్వరి దేవాలయం ఫంక్షన్ హాల్‌లో మేధావులు, పట్టణ ప్రముఖులు, తదితరులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలోని షాద్‌నగర్ నియోజకవర్గం, ఆమనగల్లు పరిధిలోని ఎస్బిపల్లి, కేశంపేట, జహంగీర్ పీర్ దర్గా తదితర రహదారులకు కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిందని ఆయన వివరించారు. గడిచిన మూడు సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన రహదారుల కోసం రూ.6500 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా శంషాబాద్ - బెంగుళూరు జాతీయ రహదారి విస్తరణ పనుల కోసం రూ.900కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం ఒక పార్లమెంటు పరిధిలో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనుల కోసం ఇంకెన్ని వేల కోట్లు ఖర్చు పెట్టిందో రాష్ట్ర ప్రజలు గ్రహించాలని ఆయన కోరారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం వ్యాక్సినేషన్, ఆయుష్మాన్ కార్డు, కిసాన్ సమ్మాన్ నిధి ఇంకా ఎన్నో కేంద్ర పథకాలు తీసుకొస్తుందని ఆయన అన్నారు. పార్టీ శ్రేణులన్నీ ప్రాంతాలకి బద్దమైన విధానాల ద్వారా ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి, గడప గడపకు చేరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన సంస్కరణల గురించి ప్రచారం చేపట్టాలన్నారు. ఇదే క్రమంలో రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలు ప్రచారం, బూటకపు వాగ్దానాలు, అమలుకు నోచుకొని హామీలపై ప్రజలను ఎలా మభ్యపెడుతున్నారో ఎండగట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో వేల కోట్లు విడుదల చేస్తున్నప్పటికీ వాటిని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందించడంలేదని రాష్ట్ర ప్రభుత్వం తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత సర్పంచులు ఉన్న గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని అడ్డుకుంటుందని, తెలంగాణలో రెండు విధానాలు అమలు చేయడం సబబు కాదని, బీజేపీ పాలిత సర్పంచులు గెలిచిన చోట కూడా తెలంగాణ ప్రాంత ప్రజలే ఉన్నారని, వారికి కూడా సరియైన పాలన అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలంటే తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని, నరేంద్రమోదీ పాలన వస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం కర్ణాటక రాజకీయాలపై మాట్లాడుతూ... అసెంబ్లీ వ్యవహారం వేరని పార్లమెంటు విషయానికి వస్తే 28 పార్లమెంటు సీట్లు బీజేపీ ఖచ్చితంగా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో జరిగినట్లు తెలంగాణలో జరగబోదని ఆయన అన్నారు. ఇప్పటి వరకు తాను ఆరు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రంలో పర్యటించానని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లెలో మోదీ నాయకత్వం వర్థిల్లాలని కోరుకుంటున్నారని ఆయన తెలుగులో చెప్పడం విశేషం. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పగటి కలలు కనడం మానేయాలని ఆయన హితవు పలికారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఖచ్చితంగా బీజేపీ మెజార్టీ సీట్లు గెలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అదేవిధంగా స్థానిక విషయాలు గురించి తెలుసుకున్న కేంద్ర మంత్రి పార్టీ అభివృద్ధి కోసం, ప్రజల కోసం కష్టపడే నాయకుడికి పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని, సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. కార్యకర్త అయినా, నాయకుడైనా పని చేసేవారికే ప్రాధాన్యత ఉంటుందన్న విషయాన్ని గ్రహించి అందరు కలిసి కట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కోకాపేటలో బిఆర్ఎస్ పార్టీకి 11 ఎకరాల భూ కేటాయింపులను రద్దు చేయాలి

### టిపిసిసి కార్యదర్శి బండి సుధాకర్‌గౌడ్

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** కోకాటపేలో బిఆర్ఎస్ పార్టీకి అత్యంత రహస్యంగా 11 ఎకరాల విలువైన భూమి కేటాయింపులను తక్షణమే రద్దు చేయాలని టిపిసిసి కార్యదర్శి బండి సుధాకర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. దాదాపు రూ.500కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూ.40కోట్లకే దరఖాస్తు చేసుకున్న ఐదు రోజులకే ప్రభుత్వ యంత్రాంగం ఆగమేఘాల మీద కేటాయించడం అధికార దుర్వినియోగం కాదా అంటూ ప్రశ్నించారు. పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపు విధానం ఉన్న కోకాపేటలో విలువైన బూమిని కట్టబెట్టిన విధానం సరిగా లేదన్నారు. బంజారాహిల్స్‌లో ఆనాటి టిఆర్ఎస్ నేటి బిఆర్ఎస్ పార్టీకి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం భూమిని కేటాయిస్తే అందులో కమర్షియల్ వ్యాపారం చేసుకుంటున్నది వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. తక్షణమే కోకాపేటలో బిఆర్ఎస్ పార్టీకి కేటాయించిన భూమిని బహిరంగ వేలం ద్వారా ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అన్ని జిల్లాల్లో టిఆర్ఎస్ పార్టీ కోసం విలువైన భూములను కాజేసి పార్టీ ఆఫీసులను నిర్మించుకున్నప్పటికీ ఇంకా భూ దాహం చల్లారలేదన్నారు. ప్రభుత్వ భూములు, ప్రజల ఆస్తులను కాపాడాల్సిన వారే దొడ్డి దారిన కొట్టేయడం వారి ధన భూదాహానికి నిదర్శనం అన్నారు.

## దివంగత డా. ప్రీతి చెల్లి పూజకు హెచ్ఎండిఎలో కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగం

### ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్ మే 20, ప్రభాతవార్త:** వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ వేధింపులు భరించలేక ఆత్మహత్యకు ప్పాలడిన వైద్య విద్యార్థిని ప్రీతి చెల్లి పూజకు ప్రభుత్వం ఉద్యోగం లభించింది. ప్రీతి ఆత్మహత్యకు పాల్పడిన సమయంలో కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సిఎం ఆదేశాల మేరకు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామని హామి ఇచ్చారు. ఈ మేరకు హెచ్ఎండిఎలో ఉద్యోగం ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. డా.ప్రీతి కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ తెలిపారు. ఆమె కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పిన విధంగా ఆమె సోదరి పూజాకు హెచ్ఎండిఏ ఐటిసెల్‌లో కాంట్రాక్టు బేసిస్‌లో సపోర్టు అసోసియేట్‌గా నియమిస్తూ శనివారం సాయంత్రం హెచ్ఎండిఏ సంబంధిత ఉత్వర్వులు జారీ చేసింది. కాగా వరంగల్ కాకతీయ వైద్య కళాశాలలో పీజీ అనస్థీషియా మొదటి సంవత్సరం చదువుతున్న ప్రీతి ఫిబ్రవరి 22న హానికరమైన ఇంజెక్షన్ తీసుకుని బలవన్మరణానికి యత్నించింది. అపస్మారక స్థితిలోకి చేరుకున్న ఆమెను మొదట ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స అందించారు. ఆ తరువాత హైదరాబాద్‌లో నిమ్స్‌లో చికిత్స అందించారు. ఐదు రోజులపాటు మృత్యువుతో పోరాడి ప్రీతి మరణించిన సంగతి తెలిసిందే.

## తెలుగు రాష్ట్రాల సిఎంల పాలన అవినీతిమయం

### మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్‌రావు

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల పాలన అవినీతిమయంగా మారిందని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్‌రావు ఆరోపించారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణ తెస్తానని కెసిఆర్ తన కుటుంబాన్ని బంగారం చేసుకున్నారన్నారు. నేనెన్నాను ..నేను విన్నాను అన్న జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక నేను దోచుకుంటాను -నేను దాచుకుంటానూ అనే విధంగా పాలన సాగిస్తున్నారన్నారు.

కెసిఆర్ ,జగన్‌ల అవినీతి గురించి తెలుగు రాష్ట్రాల్లో చంటిపిల్లాడిని అడిగినా చెబుతారన్నారు. యూపిలో ఆరాష్ట్రసిఎం ఉత్తమ పాలన అందిస్తున్నారని అవినీతి అక్రమాలు, గుండాయిజంపై కఠిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఉత్తరప్రదేశ్‌కు ఒక బృందాన్ని పంపి అవినీతి నివారణకు తీసుకుంటున్న చర్యలపై అధ్యయనం చేయించాలన్నారు. ఢిల్లీలోని ఏపీ,తెలంగాణ భవన్‌లలో సౌకర్యాలు అధ్వానంగా ఉన్నాయని అక్కడ కనీస వసతులు కూడా లేవన్నారు. మరుగుదొడ్లు మొదలుకొని గదులల్లో మెయింటనెన్స్ సరిగ్గా లేదన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈసమ్యలపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 119 చోట్ల రైతులకు టిక్కెట్లు ఇవ్వాలి

### దళిత రైతులను సిఎం, మంత్రులను చేయాలి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతు సమాధులపై దాష్టిక పాలనను సిఎం కెసిఆర్ నడుపుతున్నారని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. తెలంగాణ అయిపోగా ఇప్పుడు మహారాష్ట్ర రైతులను ముంచే పనిలో పడ్డారన్నారు. తెలంగాణలో బుడ్డ దొరలకు, జమీందార్లకు, ఉద్యమద్రోహులకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారన్నారు. మహారాష్ట్రంలో మాత్రం రైతులు అసెంబ్లీకి పోవాలంటూ పెద్ద దొర గప్పాలు కొడుతున్నారన్నారు. మీరు చెప్పే తెలంగాణ మోడల్ అంటే తొమ్మిది సంవత్సరాలలో తొమ్మిది వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడమేనా అంటూ ప్రశ్నించారు. పంట భీమా ఇవ్వకపోవడమేనా అన్నారు. పంట నష్టం జరిగితే మాట ఇచ్చి పరిహారం ఎగ్గొటడమా అంటూ ప్రశ్నించారు. రాయితీ ఎరువులు, విత్తనాలు ఎత్తేయడమా? బడాబాలుకు రూ.వేల కోట్లు రైతుబంధు దోచిపెట్టడమా అన్నారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకోవడమా అన్నారు. కనీసం కనికరం లేకుండా రైతుల భూములు లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడమా అన్నారు. అసైన్డ్ భూములను సైతం లాక్కుని రైతులను రోడ్డుపడేయడమా అన్నారు. కౌలు రైతు, రైతే కాదని చెప్పడమా అన్నారు. వరి వేస్తే ఉరేనని రైతులను బెదిరించడమా అన్నారు. కెసిఆర్‌కు రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే నిజం నిరూపించుకోవాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 చోట్ల రైతులకు టికెట్లు ఇవ్వాలన్నారు. దళిత రైతును ముఖ్యమంత్రి చేసి ఇతర రైతులను మంత్రులను చేయాలన్నారు. మాట ఇస్తే తలనరుక్కునే ముఖ్యమంత్రికి ఈ దమ్ముందా అంటూ ప్రశ్నించారు.

## 111 జిఓ రద్దుతో లాభపడేది నేతలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులే

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** ప్రభుత్వం రద్దు చేసిన 111జిఓతో లాభపడేది రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమవేశంలో మాట్లాడారు. కెసిఆర్ రెండవ సారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత జరిగిన 111 జిఓ పరిధిలో భూ బదిలీలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 111 జిఓ రద్దు విషయంపై ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. రాష్ట్రాన్ని ఏవిధంగా అమ్మకానికి పెట్టాలో అని సోమేశ్ కుమార్ ఆలోచిస్తున్నాడన్నారు. 111 జిఓ పరిధిలో 84 గ్రామాల్లోని భూముల అమ్మకాలు ఇప్పటికే యాభై శాతం పూర్తయ్యాయని, అవి బడాబాబులు దక్కించు కున్నారనన్నారు. హైదరాబాద్ పైసా ఖర్చు లేకుండా వచ్చే నీళ్లను పక్కన పెట్టి కాళేశ్వరం నుంచి నీళ్లు తెస్తా అనడం ఏమిటో అన్నారు. ఆదాయం పొందాలనే తపన తప్ప ప్రజల జీవితాల గురించి పట్టించుకోవడం లేదన్నారు. జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లను నిర్వీర్యం చేయడం క్షమించరాని నేరం అన్నారు. 111 జిఓ పరిధిలో ఫాంహౌజ్ కట్టుకుంటేనే పెద్ద లీడర్ అనేలాగా నేటి పరిస్తితి తయారైందన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఫాంహౌజ్‌లు కట్టుకోవడానికి తెలంగాణ వచ్చినట్లు ఉందన్నారు. సోమేష్‌కుమార్ రావడంతోనే 111 జిఓ రద్దు అయిందన్నారు. ప్రభుత్వ ఆస్తులను అమ్మి ఆదాయం తెచ్చే సలహాలు ఇచ్చేందుకు సోమేష్‌కుమార్ వచ్చినట్లు ఉన్నారన్నారు. 111 జిఓ పరిధిలో 30వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఆరు నెలల్లో తెలంగాణాను వీలైనంత మేరకు తెగనమ్ముకోవడానికి కెసిఆర్ లక్ష్యంగా ఉందన్నారు. కాళేశ్వరం నీరు శాశ్వత పరిష్కారం కాదన్నారు.

నేను రూ.2000నోటు చూడక రెండు మూడు నెలలు అవుతుందన్నారు. నేను ఎప్పుడు ఏటిఎంకి వెళ్లి డబ్బులు డ్రా చేసినా రూ.500నోట్లే వస్తున్నాయన్నారు. 2000 ఎక్కడికి చేరాలో అక్కడికి చేరిందన్నారు. కెసిఆర్‌కి మెమోరిలాస్ స్టార్ అయిందన్నారు. కెసిఆర్ జ్ఞాపక శక్తి కోల్పోయాడన్నారు. కెసిఆర్ ఏం మాట్లాడాడో గుర్తుకు రావాలంటే పాత వీడియో రికార్డులు చూడాలన్నారు. దళితులు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన భూములను కెసిఆర్ లాక్కుని అమ్మకానికి పెడుతున్నాడన్నారు.

## దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన చేయాల్సిందే

### ఓబిసి జన్‌మోర్చా సమావేశంలో వివిధ పక్షాల నేతల డిమాండ్


సమావేశంలో అభివాదం చేస్తున్న దాసుసురేష్, ఇందిరా శోభన్, తాడూరి శ్రీనివాస్, విజయ్‌చంద్ర, విహెచ్, నాగేందర్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన చేయాల్సిందేనని ..బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించి చట్టసభల్లో ప్రాతినిథ్యం కల్పించాలని వివిధ పక్షాల నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఓబిసి జన్‌మోర్చా ప్రెసిడెంట్ విజయ్‌చంద్ర ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. దీనికి కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు, టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంబిసి చైర్మన్ తాడూరి శ్రీనివాస్, నాగేందర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే శ్రీరాములు, ఆప్ రాష్ట్ర కన్వీనర్ ఇందిరా శోభన్, వైఎస్సాఆర్‌టిపి గట్టు రాంచంద్రారావు, బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్, పాశం యాదగిరి తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా విహెచ్ మాట్లాడుతూ దేశంలో బిసిల జనాభాకు చట్టసభల్లో బిసినాయకుల ప్రాతినిధ్యానికి చాలా తేడా ఉందన్నారు. బిసిల కష్టాలు బిసి నాయకులకు మాత్రమే తెలుస్తుందన్నారు. కర్ణాటకలో బిసి వ్యక్తి సిద్దిరామయ్య ముఖ్యమంత్రి కావడం శుభ సూచికం అన్నారు. కర్ణాటక ఎన్నికల తర్వాత అన్ని పార్టీలు బిసిల రాగం ఎత్తుకున్నాయని ఇది మంచిదేన్నారు. అయితే బిసినాయకులు,సంఘాలు ఐక్యంగా ఉంటే డిమాండ్లు సైతం త్వరగా పరిష్కారమవుతాయని అన్నారు. మాజీ ఎమ్మెల్యే శ్రీరాములు మాట్లాడుతూ ఏరాజకీయ ఆపార్టీలో ఉన్నా అక్కడ సమిష్టిగా మాట్లాడగలిగితే ఆవర్గాలకు ఫలితం వస్తుందన్నారు. ఎంబిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం జనగణనలో కులగణన చేయాలని తీర్మాణం చేసి అసెంబ్లీకి పంపిందన్నారు. బిసిలు ఐక్యంగా ఉన్నారని చెప్పగలిగితే అన్ని రాజకీయ పార్టీలు సీట్లు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## నోట్ల రద్దుతో ఏం సాధించారు?

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** నోట్ల రద్దుతో ఏం సాధించారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2016ఓ పెదన నోట్ల రద్దు తీసుకుని వచ్చిన ప్రధాని మోడి కొన్ని వేల మంది చావుకు కారణం అయ్యారన్నారు. పెద్ద నోట్ల రద్దు చేసి అంతకంటే పెద్ద నోటు రూ.2000 నోటు తెచ్చారన్నారు. అప్పుడు ఆ నోట్ల రద్దు ఎవరి కోసం, ఈ రోజు రూ.2000 నోటు రద్దు చేసింది ఎవరి కోసం అన్నారు. మీకు కావలసిన పారిశ్రామిక వేత్తలు సౌకర్యం కోసం తీసుకుని వచ్చారా అంటూ ప్రశ్నింరు. ఆరు సంవత్సరాలు లాభ పడి ఇప్పుడు రద్దు చేయడంలో ఆంతర్యం ఏమిటనిన ప్రశ్నించారు. నోట్ల రద్దుతో ఏం సాధించారన్నారు. సామాన్యుడు లాభపడ్డాడా? దీనివల్ల ఎవరికి లబ్ది చేకూరిందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ దిగజార్చినందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

**22న టిపిసిసి విస్తృతస్థాయి సమావేశం**

ఈనెల 22న తేదిన టిపిసిసి విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. 22వ తేదిన మధ్యాహ్నాం 3గంటలకు గాంధీ భవన్ ప్రకాశం హాల్‌లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రేలు పాల్గొన్నారు. తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చ జరపనున్నట్లు తెలిపారు.

## నైరుతి రుతుపవనాల పురోగమనానికి అనువైన వాతావరణం


**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** నైరుతి రుతుపవనాలు పురోగమించేందుకు అనువైన వాతావరణం నెలకొంది. నైరుతి గాలులు నిలకడగా ఉండటం, ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవులు, అండమాన్ సముద్రంలో వర్షాలు కురియడం వల్ల రుతుపవనాల పురోగమనానికి అవకాశం ఏర్పడినట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది.

ఈ నేపథ్యంలో నైరుతి రుతుపవనాలు వచ్చే మూడు లేక నాలుగు రోజుల్లో దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ నికోబార్ దీవుల్లోని మరికొన్ని ప్రాంతాల్లో మరింత ముందుకు వెళ్లేందుకు పరిస్థితులు అనుకూలంగా పరిణమిచాయని తెలిపింది. వచ్చే 24 గంటల్లో రుతుపవనాలు ఈ ప్రాంతాల్లోనే కొంత వరకూ విస్తరించే వీలుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో నైరుతి రుతుపవనాలు జూన్ మొదటి వారంలో కేరళ రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది.

## ఆవేశంతో భార్యను గొంతుకోసి చంపాడు ఆపై పురుగుల మందుతాగి బలవన్మరణం

### అనాథలైన ఇద్దరు కుమారులు

**హైదరాబాద్ (నార్సింగి), మే 20 ప్రభాతవార్త :** కుటుంబ కలహాలు భార్యా భర్తలిద్దరి చావుకు కారణ మయ్యాయి. భర్త కత్తితో భార్య గొంతుకోసి హత్య చేశాడు. ఆ తర్వాత పురు గుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు.


తల్లిదండ్రులిద్దరూ మృతి చెందడంతో అనాథలైన అన్నదమ్ములు (ఫైల్)

అయితే తృటిలో ఇద్దరు పిల్లలు ఈ దుర్ఘటన నుంచి ప్రాణాలతో బయటపడ్డారు. ఈ విషాద ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేటకు చెందిన నాగరాజు రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడకు వచ్చి నివాసముంటున్నాడు. ఇతడికి భార్య సుధ, ఇద్దరు కుమారులున్నారు. స్థానికంగా ఆర్ఎంపి వైద్యుడిగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ కలహాల కారణంగా ఆవేశంలో నాగరాజు విచక్షణ కోల్పోయి కత్తితో భార్య సుధ గొంతుకోసి హతమార్చాడు. అయితే తల్లిపై దాడిచేస్తున్న తండ్రిని అడ్డుకునేందుకు కుమారుడు ప్రయత్నించగా అతడిపై కూడా దాడికి యత్నిం చగా, తప్పించుకొని సోదరుడితో కలిసి ఇంట్లో నుంచి బయటకు పరుగుపెట్టాడు. ఇదిలా ఉండగా భార్య మరణించిందని నిర్ధారించుకున్నాక తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తల్లిదండ్రులు చనిపోవడంతో ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. విగతజీవులైన తల్లిదండ్రులను చూసి ఏడుస్తున్న చిన్నారులను చూసి స్థానికులు కంటతడి పెట్టారు.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ఘరానా కేటుగాడు

- రూ.కోట్లల్లో రుణాలు ఇప్పిస్తానంటూ బడా సంస్థలు, బడా బాబులకు లక్షల్లో టోకరా

**హైదరాబాద్, మె 20, ప్రభాతవార్త:** బ్యాంకులు, ప్రైవేటు ఆర్థిక సంస్థల నుంచి కోట్లాది రూపాయల రుణం కోసం ఎదురుచూసే బడా సంస్థలు, బడా బాబులను తెలి విగా బురిడి కొట్టించి లక్ష లాది రూపాయలను దండుకుని పదుల సంఖ్యలో అమాయకులను నిండా ముంచిన ఘరానా కేటుగాడిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చే శారు. ఈ సందర్భంగా లక్ష రూపాయల నగదు, ఎనిమిది లాప్‌లాప్‌లు, రెండు సెల్‌ఫోన్లు సహా ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం మీడియాకు వెల్లడించారు. వరంగల్ వెయ్యి స్తంభాల గుడికి దగ్గరగా వుండే బస్తీకి చెందిన మీర్జా ఖాదర్ బేగ్ అలియాస్ సమర్ (35) ఓ మోసగాడు. కొంతకాలంగా బంజారాహిల్స్‌లో ఇతను ఇన్నోవేషన్ గ్రీన్ వ్యాలీ పేరిట ఓ కార్యాలయాన్ని స్థాపించి అమాయకులను నిండా ముంచే గో ల్‌మాల్ కార్యకలాపాలను నిర్వహించసాగాడు. గూగుల్ సహా ఇంకొన్ని వెబ్‌సైట్ల నుంచి తెలివిగా కొన్ని నిర్మాణ కంపెనీలు, నిత్యావసర సరుకుల వ్యాపారం చేసే సం స్థలు, బులియన్ వ్యాపారం చేసే బడా బాబులను ఎంపిక చేసుకుంటాడు. అనంతరం వారికి బంజారాహిల్స్‌లోని తన కార్యాలయంలో పనిచేసే కాల్‌సెంటర్‌లోని మహిళా ఉద్యోగులచేత ఫోన్‌లు చేయించి మీ వ్యాపార అభివృద్ధి కోసం కోటి రూపాయల నుంచి ఐదు కోట్ల రూపాయలు అంతకు ఎక్కువ మొత్తంలో తక్కువ వడ్డీకి రు ణాలు ఇప్పిస్తానని నమ్మిస్తాడు.


టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన మోసగాడు సమర్

అనంతరం వారి నుంచి సర్వీస్, డాక్యుమెంట్ ఛార్జిలు, లీగల్ ఛార్జీల పేరిట రుణంలో 3.5 శాతం కింద కొంతమేర డబ్బులు వసూలు చేస్తాడు. ఇది నిజమని నమ్మే అనేక మంది సమర్‌కు లక్షలాది రూపాయలను చెల్లించేవారు. ఒకసారి డబ్బులు తీసుకున్న తరువాత మీకు 90 నుంచి 120 రోజుల్లో రుణాలు అందుతాయని నమ్మబలికి వారం పది రోజుల తరువాత సెల్‌పోన్లను స్విచాప్ చేసేస్తాడు. ఇదే సమయంలో తన కార్యాలయాన్ని ఎత్తేస్తాడు. ఇప్పటివరకు ఇ తను అనేకచోట్ల గోల్‌మాల్ కార్యాలయాలను ఏర్పాటుచేసి కొన్నాళ్ల తరువాత వాటిని ఎత్తేసి కొత్తగా మరోచోట మరో సంస్థ పేరిట కొత్తగా ఇంకో కార్యాలయాన్ని తెరిచి మళ్లీ మోసాలు చేసేవాడు. పంజాగుట్ట పరిధిలో ఓ వ్యక్తికి వ్యాపార అవసరాలకోసం ఐదు కోట్ల రూపాయల రుణం ఇప్పిస్తానని నమ్మించిన ఇతను ఆరు లక్షల 75 వేల రూపాయలు తీసుకున్నాడు. ఆ తరువాత పత్తా లేకుండా పోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు ఆధారంగా సమర్‌పై కేసు నమోదు కాగా ఈ కేసుపై విచారణకు రంగంలో దిగిన సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలోని పోలీసు బృందం శనివారం నాడు నిందితుడిని బంజారాహి ల్స్‌లో అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి ఎనిమిది లాప్‌టాప్‌లు, రెండు సెల్‌పోన్లు, లక్ష రూపాయల నగదు, ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. కాగా ఇతగాడిపై 11 నాన్ బెయిలబుల్ వారంట్లు వుండగా ఇందులో తొమ్మిది జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లోనే వుండడం గమనార్హం. ఇదే సమయంలో ఇతనిపై భద్రాద్రి కొ త్తగూడెం, సైబరాబాద్‌లోనూ చీటింగ్ కేసులున్నాయి. పట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం పంజాగుట్ట పోలీసులకు అప్పగించారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, నీల వెంకటేష్ తదితరులు

## లక్ష రూపాయల రుణం అన్ని బిసి కులాలకు ఇవ్వాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన ఒకలక్షల రూపాయల రుణం ప్రతి బిసి కులానికి ,ప్రతి కుటుంబానికి మంజూరు చేయాలని 16బిసి సంఘాల డిమాండ్ చేశాయి. ఈమేరకు శనివారం బిసిభవన్‌లో ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన వివిధ బిసి సంఘాల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల రుణం నాలుగు కులాలకే కాకుండా బిసిజాబితాలో ఉన్న 129 కులాలకు మంజూరు చేయాలన్నారు. అలాగే గత ఎన్నికలకు ముందు తీసుకున్న 5లక్షల 77వేల దరఖాస్తులకు రుణాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా బిసి కార్పొరేషన్ ఈడి పోస్టులు ఎందుకు రద్దు చేశారని ఇప్పుడు రుణాలు ఎవరి ద్వారా ఇస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈడీపోస్టులు, బిసి కార్పొరేషన్ ఎండీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కనీసం ఎన్నికల ముందైనా బిసిలను గుర్తించినందుకు హర్షిస్తున్నామని కావున బిసిబంధు పెట్టి ప్రతి కుటుంబానికి 10లక్షల రూపాయలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యువజన సంఘం అధ్యక్షులు నీల వెంకటేష్, బిసిఐక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య, సి.రాజేందర్, వేముల రామకృష్ణ, గొరిగె మల్లేష్, పగిడాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆట

# ప్లేఆఫ్స్ పదిలంచేసుకున్న చెన్నై సూపర్‌కింగ్స్

## 77 పరుగుల తేడాతో ఢిల్లీ కేపిటల్స్ ఓటమి



**ఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో రెండో ప్లేఆఫ్స్ బెర్త్‌ని చెన్నై సూపర్‌కింగ్స్ శనివారం కైవసంచేసుకుంది. ఢిల్లీకేపిటల్స్‌తో అరుణ్‌జైట్లీ స్టేడియంలోజరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన చెన్నై టీమ్ 223 పరుగులుచేయగా ఛేదనలో ఢిల్లీకేపిటల్స్ టీమ్ తొమ్మిది వికెట్ల నష్టానికి 146 పరుగులకేపరిమితం అయింది. ఢిల్లీని గెలిపించేందుకు కెపన్టెన్ డేవిడ్ వార్నర్ 58 బంతుల్లో 86 పరుగులుచేసి ఒంటరిపోరాటంచేసినా లాభంలేకపోయింది. సీజన్ లీగ్‌దశలో రెండు జట్లకి ఇదే చివరిమ్యాచ్. దాంతో ఎనిమిదవ విజయంతో చెన్నై సూపర్ కింగ్స్ పాయింట్ల పట్టికలో రెండోస్థానంలో నిలిచి ప్లేఆఫ్స్‌బెర్త్‌ని ఖాయంచేసుకుంది. మరోవైపు ఢిల్లీకేపిటల్స్ తొమ్మిదవ ఓటమితో పట్టికలో తొమ్మిదోస్థానంలోనిలిచి టోర్నీనుంచి నిష్క్రమించింది. 77 పరుగుల తేడాతో గెలిచిన చెన్నై నెట్‌రన్‌రేట్‌ని కూడా మెరుగుపరచుకుంది. 224 పరుగుల ఛేదనలో ఢిల్లీ టీమ్ ఆరంభంలోనే వరుసగా వికెట్లు నష్టపోయింది. ఓపెనర్ పృథ్వీషా ఐదు, మూడోస్థానంలో వచ్చిన ఫిలిప్ సాల్ట్ మూడు, రిలీరౌసో పరుగులేలేకుండా వెనక్కుపోయారు. యశ్‌ధుల్, 13, అక్షర్‌పటేల్ 15పరుగులతో వరుసగా పెవిలియన్‌కు చేరారు. కానీ ఒక ఎండ్‌లో వికెట్లుపడుతున్నా కెప్టెన్ డేవిడ్ వార్నర్ పట్టుదలతో క్రీజులో నిలిచాడు. చెన్నై స్పిన్నర్ రవీంద్రజడేజాని టార్గెట్‌గాచేసుకున్న డేవిడ్ వార్నర్ ఒకే ఓవర్‌లో మూడు సిక్సర్లు ఒకఫోర్ బాదేశాడు. దెబ్బకు జడేజా నాలుగు ఓవర్లలోనే 50 పరుగులు ఇచ్చాడు. కానీ ఆతనికి టీమ్‌లో సపోర్టు కరువయింది. టీమ్‌స్కోరు 144వద్ద వార్నర్ ఔట్ అయిపోగా ఆమన్ హకీమ్‌ఖాన్ ఏడు, లలిత్‌యాదవ్ ఆరు, అన్రిచ్‌నోకియా, కుల్దీప్‌యాదవ్‌లు వరుసగా వికెట్లునష్టపోయారు. చెన్నై బౌలర్లలో దీపక్‌చాహార్ మూడు వికెట్లుతీస్తే దీక్షణ పతిరన చెరోరెండు తుషార్‌దేశ్‌పాండే, రవీంద్రజడేజాలు తలో వికెట్‌తీసారు. మ్యాచ్‌లో అంతకుముందుఓపెనర్లు డేవాన్ కాన్వే 87 పరుగులుచేసాడు. రుతురాజ్ గైక్వాడ్ 79 పరుగులుచేసి అర్ధసెంచరీలుసాధించారు. టాస్‌గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన చెన్నై మూడు వికెట్లనష్టానికి 223 పరుగులుచేసింది. ఢిల్లీ టీమ్ బౌలర్లలో నోకియా, చేతన్‌సకారియా, ఖలీల్ తలో వికెట్‌తీసారు. కానీ ఢిల్లీటీమ్‌లోని బౌలర్లందరూ ఓవర్‌కి కనీసం తొమ్మిదిపరుగులుపైనే సమర్పించారు.



### శామ్‌కరణ్‌పై హెట్మెయర్

## బ్యాట్‌తో దాడి!

**న్యూఢిల్లీ:** పంజాబ్‌కింగ్స్, రాజస్థాన్‌రాయల్స్ మధ్య జరిగిన ఉత్కంఠపోరులో సంజూశాంసన్‌టీమ్ విజయం సాధించినసంగతి తెలిసిందే. ఆరార్‌జట్టు ప్లేఆఫ్స్ ఛాన్స్‌లు సజీవంగా ఉంచుకోగలిగింది. అయితే మ్యాచ్‌లో ఆసక్తికర సంఘటన ఇపుడు వైరల్ అవుతోంది. పంజాబ్ స్టార్‌ప్లేయర్ సామ్‌కరణ్, రాజస్థాన్ హిట్టర్ సిమ్రాన్ హెట్మెయిర్‌మధ్య చిన్నపాటి యుద్ధమే నడిచింది. రాజస్థాన్ విజయానికి 24 బంతుల్లో 39 పరుగులు అవసరం,17వ ఓవర్‌వేసేందుకు సామ్‌కరణ్ సిద్ధమయ్యాడు. సిమ్రాన్ హెట్మేయర్ క్రీజులోఉన్నాడు. తొలతిబంతికి ఫోర్‌కొట్టి కరణ్‌కు గట్టి సంకేతం పలికాడు. తర్వాత 3 బంతులు కట్టుదిట్టంగా వేయడంతో రెండుపరుగులు మాత్రమే వచ్చాయి. అప్పుడే అసలు ట్విస్టు మొదలైంది. ఐదోబంతిని షార్ట్‌పిచ్‌వేయగా హెట్‌మేయర్ షాట్‌కు ప్రయత్నించాడు. కానీ మిస్ అవడంతో బంతివెళ్లి కీపర్‌చేతిలోపడింది. కరణ్‌సహా పంజాబ్ ఫీల్డర్లంతా అప్పీల్‌చేయగా అంపైర్ ఔట్ అనిప్రకటించాడు. అంపైర్ నిర్ణయంపై హెట్‌మేయర్ రివ్యూవకి వెళ్లగా బంతి బ్యాటుకు తగలలేదని రీప్లేలో తేలింది. దీనితో అంపైర్ తన నిర్ణయం విత్‌డ్రా అయ్యాడు. ఈసమయంలో కరణ్, హెట్మేయర్ పరస్పరం ఎదురుపడి ఏవో మాటలు అనుకున్నారు. సామ్‌కరణ్ సంబరాన్ని మనసులో పెట్టుకున్న హెట్మేయర్ సరైన సమయంకోసం వేచిచూసాడు. 19 ఓవర్‌లో కరణ్ మళ్లీ బౌలింగ్‌కురావడంతో ఇరువురుమరోసారి ఎదురుపడ్డారు. ఆ ఓవర్‌లో తొలిబంతిని కవర్‌దిశగా బౌండరీ పంపించిన మేయర్ షాట్‌కొట్టిన ఫోజులోనే బ్యాటుపట్టుకుని కరణ్‌చుట్టూ తిరిగాడు.షాట్‌కొట్టిక్రీజునుంచి అలాగేవచ్చి కరణ్‌ను చుట్టేసివెళ్లాడు. ఈ దృశ్యాలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. చివరికి అదే ఓవర్‌లో ఐదో బంతికి హెట్మేయర్ క్యాచ్‌ఔట్‌గా వెనుదిరిగాడు. మ్యాచ్ తర్వాత కరన్‌తో ఏంజరిగింది అని కామెంటేటర్ ప్రశ్నిస్తే దాన్ని నేను బయటపెట్టను అంటూ హెట్మేయర్ నవ్వులు పూయించాడు.



## జడేజా బెదరింపులు.. వార్నర్ విన్యాసాలు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో చెన్నై సూపర్‌కింగ్స్, ఢిల్లీకేపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇంట్రెస్టింగ్ సీన్ వైరల్ అయింది. సిఎస్‌కే ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా, ఢిల్లీకెప్టెనన డేవిడ్ వార్నర్‌లమధ్య చోటుచేసుకున్న ఈ సంఘటన నవ్వులు పూయిస్తోంది. జడేజా రనౌట్‌కోసం త్రోవేస్తూ బెదిరించగా క్రీజులో బ్యాట్‌పెట్టని వార్నర్ ఆతని ట్రేడ్‌మార్క్ సెలబ్రేషన్స్‌ను ఇమిటేట్‌చేసాడు. కత్తిని తిప్పినట్లు బ్యాట్‌ను తిప్పాడు. దీనితో మైదానంలోని ఆటగాళ్లతోపాటు అంపైర్లుకూడా నవ్వుకున్నారు. ఢిల్లీ కేపిటల్స్ ఇన్నింగ్స్ సందర్భంగా దీపక్‌చాహార్‌వేసిన ఐదో ఓవర్‌లో ఈసీన్ కనిపించింది. ఈ ఓవర్‌మూడో బంతిని వార్నర్ కవర్‌దిశగా ఆడి రిస్కీ సింగిల్‌తీసే ప్రయత్నంచేసాడు. బంతిని అందుకున్న మొయిన్ ఆలీ రనౌట్‌చేయడంలో విఫలం అయ్యాడు. బంతి వికెట్లను తాకితే వార్నర్ ఔట్ అయ్యేవాడు. బ్యాకప్‌గా వచ్చిన అజింక్యా రహానె వార్నర్‌క్రీజు దాటడంతో మరోసారి రనౌట్‌కు ప్రయత్నించగా జడేజా అందుకున్నాడు. ఇక రనౌట్‌చేస్తా అంటూ జడేజా బంతితో బెదిరించగా చేయి అన్నట్లు చిందులేసిన వార్నర్ బ్యాట్‌ను కత్తిలా తిప్పాడు. దాంతో అందర్లోను నవ్వులు వెల్లివిరిసాయి.

## చెత్తబ్యాటింగ్‌వల్లనే ఓడిపోయాం

### ఢిల్లీకెప్టెన్ డేవిడ్ వార్నర్

**న్యూఢిల్లీ:** చెత్త బ్యాటింగే మరోసారి తమ కొంపముంచిందని ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ అన్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌తో జరిగిన తమ ఆఖరి లీగ్‌మ్యాచ్‌లో సమిష్టిగా విఫలం అయిన ఢిల్లీ 77 పరుగుల తేడాతో చిత్తయ్యింది.మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన వార్నర్ సిఎస్కే అసాధారణబ్యాటింగ్‌తో తమ ఓటమిని శాసించిందన్నాడు. ఈ విజయం క్రెడిట్ చెన్నై సూపర్‌కింగ్స్‌దే. అసాధారణ బ్యాటింగ్‌తో అదరేసింది. బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్. మేం కూడా ఆరంభంలోనే బౌండరీలు రాబట్టి ఉంటే చెన్నై బౌలర్లు ఒత్తిడికి గురయ్యేవారు. అయితే ఈమ్యాచ్ ఓడినా కొన్ని సానుకూలాంశాలు ఉన్నాయి. బంతితో మరీ అంత చెత్తప్రదర్శన చేయలేదు. కానీ బ్యాటింగ్‌లోమాత్రం కీలకమైన భాగస్వామ్యాలు



నమోదుచేయలేకపోయామని వార్నర్ చెప్పాడు. వరుస వికెట్లు నష్టపోయి మ్యాచ్‌ను చేజార్చుకున్నామన్నాడు. ఈసీజన్‌లోమేం కొన్ని మ్యాచ్‌ల్లో దారుణంగా ఓటమి పాలయ్యాయి. ఆ పరాజయాలు మమ్మల్ని దెబ్బతీసాయన్నాడు. ఈ తప్పిదాలు సరిచేసుకుని తదుపరి సీజన్‌లో బలంగా బరిలోకి దిగుతాం. పిచ్‌లను మేం నిందించడం లేదు. పరిస్థితులు ఎలా ఉన్నా వాటికి అనుగుణంగా ఆడాలి. గేమ్‌ప్లాన్‌కు తగ్గట్లు ఆడుతూ బౌండరీలు బాదాలి. స్వేచ్ఛగా స్పిన్‌ను ఎదుర్కోవాలని వార్నర్ అన్నాడు. టాపార్డర్‌లో నిలకడగారాణించాలనుకున్నానని, కానీ బ్యాటింగ్ పవర్‌ప్లేలోనే వరుసగా వికెట్లు నష్టపోయామని అది నా స్ట్రైక్‌రేట్‌పై ప్రభావంచూపించిందన్నాడు. వీటిపై మేం మరింత ఫోకస్‌పెట్టాల్సి ఉందని ఢిల్లీకెప్టెన్ అన్నాడు.

## వయసుపైబడటంతోనే పూటకోమాట!

### పాక్ పిసిబి చీఫ్‌పై ఆదేశ మాజీ క్రికెటర్ ఆఫ్రిది ఆగ్రహం

**కరాచి:** పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు చీఫ్ నజీమ్‌సేథిపై ఆదేశ మాజీ క్రికెటర్ షాహిద్‌ఆఫ్రిది ఆగ్రహం వ్యక్తంచేసాడు. ఆసియాకప్ 2023 నిర్వహణపరంగా సేథీ పూటకో మాట మాట్లాడటాన్ని ఆఫ్రిది తప్పుపట్టాడు. వయసు పైబడటంతోనే సేథీ ఇలా మాట్లాడుతున్నాడని ఛలోక్తులువేసాడు. ఆసియాకప్ ఆతిథ్య హక్కులు పాకిస్థాన్‌కు ఉండగా అక్కడికి వెళ్లేందుకు టీమిండియా ససేమిరా అంటోంది. భద్రతా కారనాలుచూపిస్తూ వేదికను మార్చాలని పట్టుబడుతోంది. దాంతో బిసిసిఐపైకి పిసిబి బెదిరింపులకు దిగుతోంది. టీమిండియా పాక్‌కురాకుంటే తాము భారత్ వేదికగా జరిగే ప్రపంచకప్‌ను బహిష్కరిస్తామని హెచ్చరించింది. అయినా వెనక్కి తగ్గకపోవడంతో టీమిండియాకోసం హైబ్రిడ్‌మోడల్ తీసుకువచ్చింది. యుఎఇలో భారత్‌తోమ్యాచ్‌లునిర్వహిస్తామని, ఇతర మ్యాచ్‌లు పాక్‌లో జరుపుతామని కోరింది. ఇందుకు ఇతర దేశాలు అంగీకరించకపోవడంతో ఇంగ్లండ్ వేదికగా ఆసియాకప్ నిర్వహిస్తామని తాజాగా సేథీ తెలిపాడు. ఈ వ్యాఖ్యలు ఆదేశ అభిమానులతోపాటు మాజీ క్రికెటర్లకు ఆగ్రహంకలిగించాయి. వీటిపై స్పందించిన ఆఫ్రిది నజామ్‌సేథీ తీరును తప్పుపట్టాడు. పిసిబిఛైర్మన్‌పదవి ఎంతో గొప్పబాధ్యత ఉన్నదన్న అంశాన్ని సేథీ గ్రహించాలని, ఇది తెలియకనే



పూటకోమాట మాట్లాడుతున్నాడని, పాక్‌లో అంటాడు. మరోసారి యుఎఇ, ఇంగ్లండ్ అంటున్నాడు. అసలు ఇతడు ఇంటర్వ్యూలు ఇవ్వాల్సిన అవసరమే లేదు. వయసు పైబడటంతో సేథీ ఇలా చెపుతున్నాడని ఛలోక్తులువేసాడు.

## పెట్రోల్, డీజిల్ యధాతథం

**ముంబై, మే 20:** అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధర ప్రస్తుతానికి భారీగా తగ్గింది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 75.59 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర ఇంకా తక్కువగా నమోదయి 71.67 డాలర్ల వద్ద ట్రేడింగ్ రికార్డయింది. శుక్రవారంతో పోలిస్తే శనివారం రెండు చోట్ల క్రూడాయిల్ ఫ్లాట్‌గా ట్రేడయ్యాయి. క్రూడాయిల్ బ్యారెల్ ధర 70-75 డాలర్ల మధ్య కొనసాగుతున్నప్పటికీ, వాహనదారులపై మాత్రం పెట్రోల్, డీజిల్ మోత తప్పట్లేదు. ఉపశమనం కలిగించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు. శనివారం పెట్రోల్ ధర ఢిల్లీలో రూ.96.72, డీజిల్ ధర రూ.89.62గా ఉంది. ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.106.35, డీజిల్ ధర రూ.94.28, కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24గా నమోదైంది. బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89గా ఉంది. లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76గా, విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38గా ఉండగా, అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63గా, డీజిల్ ధర రూ.92.38గా రికార్డయింది. హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర



రూ.94.04గా నమోదయ్యాయి. తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ.107.87, డీజిల్ ధర రూ.96.67, నోయిడాలో పెట్రోల్ ధర రూ.96.79, డీజిల్ ధర రూ.89.96, గురుగావ్‌లో పెట్రోల్ ధర రూ.97.18, డీజిల్ ధర రూ.90.05, చండీగఢ్‌లో పెట్రోల్ ధర రూ.96.50, డీజిల్ ధర 84.26 రూపాయలుగా నమోదయ్యాయి.

## ఆదాయం పెంచుకునేందుకు ఎయిర్‌టెల్ కసరత్తు

**న్యూఢిల్లీ, మే 20:** టెలికం కంపెనీలకు ఆదాయం రాబట్టుకునేందుకు అవి ఎన్నో రకాల ఆలోచనలు చేస్తున్నాయి. ఒక్కోటి అమల్లో పెడుతున్నాయి. టారిఫ్‌లను వెంట వెంట పెంచడానికి వెసులుబాటు ఉండదు. అలా చేస్తే వినియగం తగ్గొచ్చు లేదా కస్టమర్లను కోల్పోవచ్చు. నియంత్రణ సంస్థ నుంచి ఇబ్బందులు కూడా ఎదురు కావచ్చు. అందుకని టెలికం కంపెనీలు యేడాదికోసారి టారిఫ్‌లు పెంచుతూ వెళుతున్నాయి. మధ్యే మార్గంలో ఇతర చర్యలను కూడా అమలు చేస్తున్నాయి. రెండేళ్ల క్రితం రూ.29, రూ.35 రీచార్జ్‌తో కూడా నెల మొత్తం ఒక సిమ్ కార్డ్‌పై సేవలు పొందే అవకాశం ఉండేది. ఇప్పుడు బిఎస్ఎన్ఎల్ మినహాయిస్తే మిగిలిన మూడు ప్రైవేట్ టెలికం కంపెనీల్లో రూ.150లోపు నెలవారీ ప్లాన్ లేదు. అంటే నెలవారీ కనీస రీచార్జ్ ప్లాన్ ధరను తెలివిగా పెంచుతున్నాయి. ఇప్పుడు రీచార్జ్ గడువు ముగిసిన వెంటనే అదే రోజు అవుట్ గోయింగ్, ఇన్ కమింగ్ కాల్స్ సేవలు నిలిపివేస్తున్నాయి. దీంతో యూజర్లు మరో మార్గం లేక వెంటనే రీచార్జ్ చేసుకుంటారని వాటి వ్యూహం. అంతేకాకుండా వాయిస్ వ్యాలిడిటీ ముగిసిన వెంటనే, డేటా టాపప్‌ల్లోనూ పరిమితులు పెడుతున్నాయి. వాయిస్ ప్లాన్ రీచార్జ్ గడువు ముగిసిన తర్వాత డేటా



టాపప్ రీచార్జ్‌లను మూడుసార్లకు మించి అనుమతించడం లేదు. ఇలింటి చర్యలతో ఆదాయం కొద్ది మేర పెరగొచ్చు కానీ, టారిఫ్‌లను పెంచడం ద్వారానే వాటికి ఒక్కో యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం గణనీయంగా పెరగడానికి వీలుంటుంది అని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే టారిఫ్‌ల పెంపు వచ్చే సాధారణ ఎన్నికల్లోపు ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నారు. చివరిగా 2021 నవంబర్‌లో టెలికం కంపెనీలు టారిఫ్‌లను పెద్ద ఎత్తున పెంచాయి. ప్రస్తుతం అంటే మార్చి చివరికి ఎయిర్‌టెల్‌కు ఒక్కో యూజర్ నుంచి సగటున రూ.193 వస్తోంది. జియోకి రూ.178.80 వస్తోంది. మధ్యకాలానికి రూ.300కు చేరితేనే కంపెనీలు మనుగడ సాగించగలవని ఎయిర్‌టెల్ ఎప్పటి నుంచో చెబుతూ వస్తోంది. కనుక టెలికం యూజర్లు భవిష్యత్తులో మరింత ఖర్చు చేసేందుకు సిద్ధం కాక తప్పేలే లేదు.

## వాణిజ్యం

## దివీస్ లేబొరేటరీస్ లాభాలు పతనం

**ముంబై, మే 20:** ఫార్మాస్యూటికల్ కంపెనీ దివీస్ లేబొరేటరీస్ శనివారం తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ నికర లాభం మార్చి 2023తో ముగిసిన త్రైమాసికంలో 63.89 శాతం తగ్గి రూ.318.79 కోట్లకు చేరుకుంది. ఆదాయం కూడా ఏడాదికి 23.52 శాతం పడిపోయి రూ.1,908.17 కోట్లకు చేరుకుంది. అయితే ఇది అంతకుముందు త్రైమాసికంలో రూ.1,689.83 కోట్ల నుంచి 12.92శాతం పెరిగింది. ముఖ్యంగా కంపెనీ టాప్‌లైన్ అమ్మకాల తగ్గుదల కారణంగా లాభాలు తగ్గాయి. కొవిడ్-19 ట్రీట్‌మెంట్ డ్రగ్ మోల్నుపిరవిర్ అమ్మకాలు దాదాపు సున్నాకు చేరడంతో మార్చి త్రైమాసికంలో ఆదాయం తగ్గినట్లు కంపెనీ తెలిపింది. మోల్నుపిరవిర్ అమ్మకం ద్వారా గత యేడాది కంపెనీ 95 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఈ త్రైమాసికంలో మొత్తం ఖర్చులు యేడాది క్రితం 1,495 కోట్ల రూపాయలతో పోలిస్తే 1,550 కోట్ల రూపాయలుగా ఉన్నాయి.



## రూ.2వేల నోటు ఉపసంహారణ ప్రయోజనకరమే: మాజీ సిఇఎ

**ముంబై, మే 20:** ఆర్థిక వ్యవస్థ నుంచి రూ.2వేల నోట్లను ఉపసంహరిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చేసిన ఆకస్మిక ప్రకటన, విపక్షాల విమర్శలకు దారితీసింది. ఈ నిర్ణయంతో సామాన్యులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని నిపుణులు చెబుతున్నా, ప్రతిపక్షాలు మాత్రం కేంద్రంగా భగ్గుమంటున్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై స్పందించిన ఆర్థిక శాఖ మాజీ ప్రధాని సలహాదారు కృష్ణమూర్తి సుబ్రమణియన్ ఈ నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకరమేనన్నారు. అందుకు కొన్ని అంశాలతో ఆయన వివరణ ఇచ్చారు. రూ.2వేల నోటు ఉపసంహారణతో నగదు నిల్వ ఉంచుకోవడం తగ్గుతుంది. రూ.3.6లక్షల కోట్ల విలువైన రూ.2వేల నోట్లు చలామణిలో ఉన్నాయి. ఇందులో కొంతభాగం ఎక్కడుందో కూడా తెలియదు. అవన్నీ ఇప్పుడు బయటకు వస్తాయి. ఎందుకంటే ఈ మధ్య తరచూ దర్యాప్తు సంస్థల దాడుల్లో నోట్ల గుట్టలు బయటపడుతుండగా, అందులో రూ.2వేల నోట్లే అధికం. దేశంలో 80 శాతం మంది ప్రజలు తమ వద్ద ఉన్న రూ.2వేల నోట్లను చట్టబద్ధంగా భద్రపర్చుకున్నారు. కానీ ఆ నోట్ల విలువ మొత్తం చలామణీలో ఉన్న రూ.2వేల నోట్ల గుట్టల విలువ 80శాతంగా ఉంది. ఇప్పుడు అదంతా వెలికి తీసేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. ప్రస్తుతం రూ.2వేల నోటును చెల్లింపుల కోసం ఎక్కువగా వనియోగించట్లేదు. చలామణీలో ఉన్న మొత్తం కరెన్సీ నోట్లలో ఈ నోట్ల విలువ కేవలం 10.8శాతమే. ఇప్పుడు అత్యధిక లావాదేవీలు డిజిటల్ చెల్లింపుల రూపంలోనే జరుగుతున్నాయి. అందువల్ల కరెన్సీ నోట్లు ముఖ్యంగా రూ.2వేల నోటు వినియోగం క్రమక్రమంగా మరింత తగ్గి పోతుంది. రూ.2వేల నోటుకు ప్రత్యామ్నాయంగా వినియోగించుకునేందుకు మరో పెద్దనోటు రూ.500 నోటు ఉంది. నగదు మార్పిడి కోసం ఈ నోట్లను వాడుకోవచ్చు. 2026 నాటికి డిజిటల్ లావాదేవీలు మూడు రెట్లు పెరుగుతాయని నివేదికలు చెబుతున్నాయి. అందువల్ల రాబోయే కాలంలో రూ.2వేల నోటు వినియోగం అవసరం ఉండకపోవచ్చు. ఇక అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే, రూ.2వేల నోటు చెల్లుబాటు కొనసాగుతుందని ఆర్‌బిఐ చెప్పింది. సెప్టెంబరు 30 తర్వాత కూడా ఇది చెల్లుబాటు అవుతుందా లేదా అనే దానిపై ఆర్‌బిఐ మళ్లీ స్పష్టత నిస్తుంది. అప్పటి వరకు చట్టపరంగా భద్రపర్చుకున్న వారు తమ రూ.2వేల నోట్లను మార్చుకునేందుకు ఏ సమస్యా ఉండదు. ఎలా చూసినా ఈ నిర్ణయం సరైందే అని తన ట్విట్టర్ ఖాతాలో వివరించారు.




## బులియన్ మార్కెట్ కళకళ



**ముంబై, మే 20:** మూడు రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు శనివారం మళ్లీ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలను భయపడేలా చేస్తున్నాయి. ఇక తాజాగా దేశీయంగా శనివారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.500, 10గ్రాముల 24 క్యారెట్లు రూ.550 మేర పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,300లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,420గా ఉంది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్‌లలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,300, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,420గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,570గా ఉంది. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అనంతపురం, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,300, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,420గా ట్రేడవుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,300, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,420గా నమోదైంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,800, 24 క్యారెట్లు రూ.61,960గా ఉంది.

## రూ.2వేల నోట్ల డిపాజిట్‌కు జనం క్యూ

**న్యూఢిల్లీ, మే 20:** ఆర్‌బిఐ రూ.2 వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించడంతో ప్రజలు ఈ నోట్లతో బ్యాంకులకు క్యూ కడుతున్నారు. సెప్టెంబరు 30 వరకు ఈ నోట్లను మార్చుకునేందుకు ఆర్‌బిఐ అవకాశం కల్పించింది. అప్పటి వరకు చలామణి కూడా చేసుకోవచ్చు. లేదంటే బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేసుకోవచ్చు. డిపాజిట్ చేసుకోకుండా బ్యాంకులో మార్చుకోవడం అయితే రోజులో రూ.20 వేల పరిమితి విధించారు. ఈ విషయం తెలిసిన ప్రజలు తమ వద్దనున్న రూ.2వేల నోట్లను ఎటిఎం కేంద్రాల్లోని నగదు డిపాజిట్ యంత్రాల్లో జమ చేస్తున్నారు. బ్యాంకు ఖాతాల్లోనూ జమ చేసు కునేందుకు వస్తున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే శనివారం బ్యాంకుల వద్ద, ఎటిఎం కేంద్రాల వద్ద రద్దీ కనిపించింది. నిజానికి రూ.2వేల నోట్లను చాలా నెలలుగా బ్యాంకులు ఎటిఎం యంత్రాల్లో ఉంచడం లేదు. దీంతో ఈ నోట్లు చాలా తక్కువ మంది వద్దే ఉన్నాయి. ఆర్‌బిఐ తాజా నిర్ణయంతో మిగిలినవీ బ్యాంకులకు చేరనున్నాయి. ఈ పెద్ద నోటును ఉపసం హారించుకునే యోచన ముందు నుంచే ఉందనడానికి నిదర్శనంగా దీని ముద్రణను 2018లోనే నిలిపివేశారు. డిజిటల్ చెల్లింపులు గణనీయంగా పెరగడం, కరెన్సీ వినియోగం తగ్గడంతో పెద్ద నోట్లను తొలగించాలనే నిర్ణయాన్ని అమల్లోకి తీసు కొచ్చినట్లు తెలుస్తోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.